SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

హనుమంతరావు, అబ్బరాజు.

సుగ్రీవ పట్టాభిషేకము

గుంటూరు, 1912.

Record no. 49

Hanumantarāvu, Abbarāju.

Sugrīva paṭṭābhiṣēkamu

Guṇṭūru, 1912.

Record no. 49

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

హనుమంతరావు, అబ్బరాజు.
సుగ్రీవ పట్టాభిషేకము / అష్టావధాని అబ్బరాజు హనుమంతరావుచే రచియిపబడినది. - గుంటూరు : చంద్రికాముద్రాక్షరశాల, 1912.
XIV, XVII, 178, 12 p. :port. ;19 cm.
Record no. 49

Hanumantarāvu, Abbarāju.
Sugrīva paṭṭābhiṣēkamu / Aṣṭāvadhāni Abbarāju Hanumantarāvucē raciyipabaḍinadi. - Guṇṭūru : Candrikāmudrākṣaraśāla, 1912.
XIV, XVII, 178, 12 p. :port. ;19 cm.
Record no. 49

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB
Date filming began: 16 September, 2005

శ్రీరామాయనమః.

20

శ్రీమత్

సుగ్రీవపట్టాభిషేకము

ఇది

అచ్చాంధ్రనిరోష్ఠ్యనిర్దన్త్యనృగచరిత్రకృతికర్తయు

ప్రస్తుతము రేపల్లెతాలూకా ఇలవరము బోర్డెలిమెంటరీస్కూలునందలి

ప్రధానోపాధ్యాయుఁడునగు

అష్టావధాని

అబ్బరాజు హనుమంతరావుచే

రచియింపంబడి

కృతిభర్తయైన పల్లిగడ్డ పకీరయాభిధానుని ద్రవ్యసాహాయ్యమున

గుంటూరు

చంద్రికాముద్రాక్షరశాలయందు

ముద్రింపంబడి ప్రకటింపఁబడినది.

కాపిరైటు 1912 వెల రు 1

Roja Muthiah Research Library
3rd Cross Road, C P T Campus,
Taramani, Chennai - 600 113, India.

బో. హిం. ఎ. స్కూల్
హెడ్మాష్టరు,
అయిలవరము.

అష్టావధాని
అబ్బరాజు హనుమంతరావు,
కృతికర్త

శ్రీ

ప్రార్థనాదికము.

శ్రీరామస్తవము.

ఉ॥ శ్రీమునిరాజమాన్యగుణ • సీముని, సూర్యకులాబ్ధిపూర్ణిమా
సోముని, మానిహృత్కుముద • సోముని, సాగరమేఖలాత్మజా
కాముని, గామినీతరుణ • కాముని, రావణకుంభకర్ణహృ
ద్భీముని, రామునిం, గదన • భీముని, నామదినిల్పి కొల్చెదన్॥

వినాయకస్తవము.

ఉ॥ వేలుపుమూక, లల్లతొలి • వేలుపుమూకలుగూడిమున్ను న
వ్వేలుపుఁ బోనముం బడయ • వేమరు సంద్రముఁ ద్రచ్చునాఁడు, నే
వేలుపు మున్ను పూజఁగొను • వేలుప! రమ్మని, పూజసల్పి, రా
వేలుపుమూకునిచ్చుసువి • వేకముఁ వచ్చుమదంతరాయముల్

సరస్వతీస్తవము

ఉ॥ తెల్లనిపట్టుపుట్టముల • తెల్లని నెమ్మొయిఁ దళ్కులీనఁగాఁ
దెల్లనితమ్మిగద్దియవి • ధిప్రముఖామరు లెల్లఁగొల్వఁగా
మెల్లగఁ బైఁడివీణియను • మీటుచు, చీటుఁదలిర్పగుల్కు మా
తల్లి, కృపాబ్ధి, వర్ణమయి, • తానటియుంచుతనాదువాక్కునన్

ఇష్టదేవతాప్రార్థనలోని

ఆంజనేయ ప్రార్థనకుఁ బాఠాంతరము.

శా॥ రాముం డిచ్చిన యుంగరమ్ముఁ గొని సం • ద్రమ్ముల్లంఘించి, సీ
తాముద్రాంగనఁ గాంచి దానినిడి, దై • త్యస్వామిప్రోలన్మహో
ద్దాముండై చరియించి, భూతనయవా • ర్తన్ రామునితోఁ బల్కి, శ్రీ
రామున్మోద పయోధిఁ దేల్చు హనుమన్ • బ్రార్థింతు నశ్రాంతమున్.

పీఠిక

బుధజనులారా! చదువరులారా!!

క॥ శ్రీ క్షితిధర కాళేశ్వర ద్రాక్షారామంబులనఁగఁ • దనరారెడు నీ
త్రిక్షేత్రంబుల లింగము లీక్షితిన్ద్రిలింగ సంజ్ఞ • నెన్నిక కెక్కెన్

తే॥ తత్త్రిలింగనివాసమై • తనరు కతన
నాంధ్రదేశంబుఁ దాఁద్రిలిం • గాఖ్య మయ్యెఁ
దెలుఁగగుచుఁ దద్భవము దాని • వలనఁ బొడమె
వెనుకఁ గొందఱు దానినే • తెనుగు నంద్రు

ఇట్లు, పుణ్యక్షేత్రంబులు, మహాశైవక్షేత్రంబులు నైన శ్రీశైల, కాళేశ్వర (కాళహస్తి) ద్రాక్షారామము లనంబడు నీత్రిక్షేత్రంబులం గల లింగత్రయంబు, త్రిలింగ సంజ్ఞన్ వ్యవహరింపఁబడుననియుఁ, దత్త్రిలింగమధ్యస్థలంబు, త్రైలింగదేశంబనియు, నందు వసించువార లాంధ్రులనియు, వారిచేత వాడంబడు భాష యాంధ్రభాష లేక త్రైలింగభాష (వికృతి = తెలుఁగు) యనియు, మఱియు నీనగంబులమధ్య వాడంబడిన భాష గానఁ దెనుఁగనియు సర్వలక్షణవేదియైన కాకునూరి యప్పకవిపుంగవుండు దన యప్పకవీయమున, వ్రాసియున్నాఁడు. ఇదియే మన యాంధ్రభాషాయోషామణి పుట్టుటకుం గల కారణము. ఇట్లే యీత్రిక్షేత్రంబులకుఁ దక్షిణ, పశ్చిమంబులఁ గ్రాలుచుండు ద్రావిడ, కర్ణాట దేశంబుల వాడఁబడు భాషలకుఁ గూడ వ్యుత్పత్తిఁ జదువరు లూహింపనగును. సత్యమిట్లుండ రామరాజభూషణుఁడు దనవసుచరిత్రమం దాంధ్రకవిస్తవమొనర్చుచు

మ॥ మహిమున్ వాగనుశాసనుండు సృజియిం • పం, గుండలీంద్రుండు, ద
న్మహనీయస్థితిమూలమై నిలుప, శ్రీ • నాథుండు ప్రోవన్, మహా
మహులై సోముఁడు భాస్కరుండు వెలయిం • పన్ సొంపు వాటించు, నీ
బహుళాంధ్రోక్తిమయప్రపంచమునఁ ద • త్ప్రాగల్భ్య మూహించెదన్

అని వ్రాయఁగా, నందలి "వాగనుశాసనుండు సృజియింపన్" అను వాక్యముఁ బ్రధానముగాఁ గొని యాంధ్రభాష నన్నయభట్టు కాలమునాఁడు పుట్టెననియు, నిది వికృతిభాష కాన స్వతంత్రభాష కాదనియు, సాంస్కృతికపదములకు వికృతులం గల్పించి నన్నయ

భట్టీభాషం గావించెననియుఁ, గొందరియభిప్రాయమైయున్నది. కాని యాదియంతమాత్ర మునమ్మఁదగినదికాదు. ఈవాదము వాదించువారికింకొక్కఁ డిట్టియాధారమేకానిపిం చెడు. అదెద్దియన«ఆంధ్రశబ్ద చింతామణియందు» "సకలభాషా వాగనుశాసనుం"డని, నన్నయకొకబిరుదుండినట్లు గద్యమునఁగనఁబట్టుచున్నది. దానింబట్టివిచారించిన, నతఁడన్నిభాషలను త్పాదించియుండవలెను. కాననదియుసమంజసముకానేరదు. ఈవిషయమై బ్రహ్మశ్రీ రాయబహదూరు కం వీరేశలింగముపంతులుగారు తమయాంధ్రకవులచారిత్రమునఁ జాలవరకుఁ జర్చించియీనన్నయభట్టునకు నవ్యదేశీయపదభూయిష్ఠమయేదియేనియొకనియమములేకున్న యాంధ్రభాషకుఁ బ్రప్రథమమునవ్యాకరణసూత్రాదినియమములం గల్పించి సంస్కరణమును, సౌష్ఠవమును గావించిన, కతమ్మున "వాగనుశాసన" బిరుదమువచ్చినదేకానిమఱియొకఁ డేదియుఁగాదనిఖండించివ్రాశిరి. ఈమహానుభావుఁడే మొదటనాంధ్రగ్రంథరచనకు గడంగితరువాతివారికిఁదారిఁజూపినాఁడు. అయిననీతనికిం బూర్వమాంధ్రమునందుఁగ్రంథములులేవని పెద్దలయభిప్రాయముకాదు. క్రీ. శ. 940 సంవత్సరప్రాంతమున సూర్యవంశసంభూతుండగు "నన్నెచోళదేవుఁడు" అనురాజశిరోభూషణుఁడైనకవిరాజశిరోభూషణుఁడొకఁడుండెననియు, నాతఁడు "కుమారసంభవము" నానొప్పుకావ్యంబొనర్చినాఁడనియు, మ. రా. రా. మానవపల్లి రామకృష్ణయ్య. ఎం- ఏ గారొకచోటవ్రాశియున్నారు. కాన నిట్లేకొన్ని పుస్తకములానన్నయకుఁ బూర్వముండియున్నవి. కాని ప్రబలనిదర్శనములు దొరకువరకు నన్నయమహాకవియె మొదటి వాఁడుగ నెంచఁ బడఁదగినవాఁడయ్యెను. ఇంతయేల మనదురదృష్టవశమున నో? వారికిఁదెలియుమినో గోదావరినదికి నానకట్టఁగట్టించిన "కాటన్" దొరవారు, గోదావరీమండలాంతరస్థ బిక్కనవోలుగ్రామమున, మనయాంధ్రదేశభాషాచారిత్రమును వ్రాసినశిలాశాసనములుండఁగా, వానిందెప్పించిగోదావరి యానకట్ట కట్టుటకు నుపయోగించెను. కావుననే మనయాంధ్రదేశమునకిట్టిదురవస్థవాటిల్లినది. ఈకారణమునవాస్తవము తెలియకనన్నయభట్టారకునే మొదటివానిగాఁ జెప్పికొనవలసివచ్చినది.

ఏకార్యమేని రాజాదరణలేనిది సాగనేరదుకాన, రాజమహేంద్రవరము రాజధాని కాఁగలరాజరాజనరేంద్రుఁడీనన్నయాది, కవిపుంగవులం గూర్చియాంధ్రగ్రంథరచనకుందారి నేర్పరపించినాఁడు. కాన "వాగనుశాసన" బిరుదమీయన వహింపఁదగినదనినాయభిప్రాయము. ఈరాజశిఖామణి నాటించిన విత్తనమే, మహావృక్షమై శ్రీనాథాదిమహాకవులకునిలువనీడయైనది. ఇంకప్రాచీన జనమ్ములు పురాణపఠన, శ్రవణాదులవలన, నభిరుచికలవారగుటచేత, నన్నయభట్టారకాదులు, భారతాదిసంస్కృతగ్రంథ

ములఁదేనెలొల్కుమాటలతోఁ దెనిఁగింపఁబాటువడిరి. కానిస్వకల్పనాచాతురింజూప నెంచరైరి. ఈకొఱంత «నాంధ్రకవితాపితామహ» బిరుదువహించిన చతుర్విధకవితామతల్లికాల్లసాని పెద్దనామాత్య మణినాపినాఁడు; ఈమహాకవివర్యుఁడే, తానుప్రబంధరచనం గావ్యమల్లితసువాతికవులకుందారిచూపినవాఁడు.

ఇంక వేదములకు వ్యాఖ్యానప్రాయములైనసర్గాదిపంచలక్షణములఁ గలిగిన గ్రంథములు పురాణములు నాబడు పారంపర్యముగావచ్చు పూర్వచారిత్రములమూలమున జనులకు నీతిబోధించుపాత్తమ్ము లితిహాసములు నానొప్పు పురాణకథాభాగములఁగొంత వరకుఁగ్రహించి, యచ్చట స్వకపోలకల్పనాచాతురీధురీణత్వముంజూపుచు.

ఉ॥ కేవలకల్పనాకథలు • కృత్రిమరత్నము,లార్యసత్కథల్
వావిరిపుట్టురత్నము,ల • వారితసత్కవికల్పనావిభూ
షావహపూర్వవృత్తము,లు • సానలఁదీర్చినజాతిరత్నముల్
గావుననిట్టిమిశ్రకథ • గానొసరింపుము నేర్పు పెంపునన్

అనివసుచరిత్రమున రామరాజభూషణుఁడువ్రాసినట్టుగా నింపగు రీతినిరచియించినపుస్తకములే ప్రబంధములనంబడును. ఏతద్గ్రంథమునీనియమముతో వ్రాసినవాఁడ నైతి. ఇందలికథాకల్పనాచమత్కారాదులావల సంగ్రహమ్ముగవక్కాణించెద.

మహాకావ్యలక్షణములగు, పుర, నదీ, నగ, ఋతు, సూర్య, చంద్ర, సరోవర, వన, మధు, విరహ, వివాహ, సంభోగ, పుత్రోదయ, నీతి, యాత్రా, యుద్ధ, ద్యూత, రాజవర్ణనములచేఁ బ్రాలునది మహాకావ్యమునాబడు ఇఁదెవ్వియేని కొన్నిలోపించిన కావ్య ముపకావ్యము నానొప్పు. ఇకావ్యమున నీవర్ణనము లచ్చటచ్చటం బొందుపరుపంబడినవి వానినెల్ల సంక్షేపముగ నిటనెత్తిచూపెదఁగనుఁగొండు.

1 పురవర్ణనము.

మ॥ తిలకించెన్,మణిసప్రపంచుంబితమహా • దేవేంద్రధామమ్ము,ను
జ్జ్వలఖేయస్థసుగంధినీరవిచర • వ్యాళాంగనానర్మవా
క్యాలసద్వక్త్రశశాంకమండలము,ది • వ్యద్వైభవాడంబరా
ఖిలవిద్వత్కవివర్ణనీయమగుకి • ష్కింధాపురీరాజమున్ 176 ప్ర॥ఆ

2 నదీవర్ణనము.ద్వారిధి.

సీ॥ గొప్పగోత్రమ్మునఁ • గులవర్ధనియటంచు
సహజాతలెల్లమె • చ్చంగఁబుట్టి

తండ్రియైనస్వగోత్ర • తల్లజుముందఱ
మేలిజాడలమల్ల • మెల్లమెట్టి
ఘనతరులసుజేర • జననిస్రేళులనుండి
చెదరిగుణాబ్ధులఁ • జెట్టఁబట్టి
నటదూర్మికాకంక • నాదులక్రొమ్మెఱుం
గులుక్రాలఁగాఁజాలఁ • గొనబుఁదట్టి
తే॥ కాశపుష్పాఢ్యవేణికా • గరిమఁతోడఁ
బ్రబలతరతుంగభద్రాళి • పదవితోడ
నెమ్మినవ్యక్తమధురస్వ • నమ్ముతోడఁ
బొలుచుగృష్ణానదియుఁగృష్ణ • కులుకుతోడ 35 ప్ర॥ఆ

3 నగవర్ణనము. ద్వ్యర్థి

చ॥ మృగధరుఁడైనవాని,ముని • బృందముకొల్వఁగఁనొప్పువాని,మి
న్నిగఁగలవాని,జందురుని • నిందయొనర్చెడుకాంతివానిఁ,బె
ల్లగనధునీతరంగముల • నానెడుసొదలవాని, మేనకా
సుగుణయుతాత్మజాభిరతిఁ•జొక్కి-ముదంబుఁదేలువానిని 72ద్వి॥ఆ

4 ఋతువర్ణనము.

ఉ॥ మావులపంట,పూవిలుతు • మావులనోచిననోముపంట, నె
త్తావులఁజిల్కుకుంట,పలు • తావులఁజల్కెడుజాజితంట,క్రొం
బూవులవింటిదంటనెర • పూనికకుందగినట్టిజంటబల్
కోవులఁగుల్కుతేంట్లదగఁ • డించెడునామనిదంట,వచ్చెనో 46 ద్వి॥ఆ

5 సూర్యోదయవర్ణనము.

తే॥ ఓలిసతపేరిపచ్చగు • త్తాలజత్తెన
మచ్చినరథంబుఁదొడలేని • మల్లుఁడొకఁడు
దోడితేనెక్కిహరిదోచెఁ • దూర్పుకొండఁ
బ్రాగ్దిశాకాంతచేతిహా • న్నంతినాఁగ 205 ద్వి॥అ

6 అస్తమయవర్ణనము.

తే॥ వరుణదిక్కామినిమణి • వంటసేయ

వార్ధికూపమ్ములోనీటి • నర్థిఁదీయ
సాంధ్యరాగరజ్జువుఁగట్టి • జారవిడిన
పొన్నుబిందెనావార్ధిసూ • ర్యుండుఁగుంకె. 169 ద్వి॥ఆ

7 చంద్రోదయవర్ణనము.

తే॥ పూర్వదిగ్భామినీవక్త్ర • పుండరీక
మోయనంగసుధాకరుఁ • డుదయమయ్యె
నమ్మదితమృగమదతిల • కమ్మనంగ
లలితకాంతిఁజెలంగెఁగ • ళంకరేఖ 174 ద్వి॥ఆ

8 అస్తమయవర్ణనము.

తే॥ కలువపూబోఁడిఁగూడినీ • తొలఁగుఛావ
రాఁదలఁచెఁజుమ్మటంచుఁద • ద్రమణికెరుగఁ
బలికిస్నానమ్ముశ్రమదీరఁ • బశ్చిమాబ్ధిఁ
జల్పనేగినగతిఁగ్రుంకెఁ • జలధివిభుఁడు 204 ద్వి॥ఆ

9 సరోవరవర్ణన,

సీ॥ వెలిదమ్మిఁద్రిమ్మరు • విరిద్రిమ్మరులముద్దు
మొగముపైముంగురుల్ • మురువుఁజూపఁ
దరగయుయ్యేలలనెం • తయునూగుజక్కవల్
తఱులపైఁజందోయి • తెఱఁగుదోపఁ
గలువపూవులఁగుల్కు • గండుదుమ్మెదదిమ్మ
సొబగుఁగన్గవచూడ్కి • సొంపుఁజూపఁ
గప్పఁదేరెడునాచుఁ గప్పుచేపలగుంపు
సిగపైనిమల్లెపూల్ • చెలువుఁదోప
తే॥ నలువతేజీలునడకనె • న్నడలుగాఁగఁ
బవడఁపుఁదీవెజిగిమేని • పసలుగాఁగఁ
దొనరుకెందమ్మితూండ్లుకే • ల్దోయిగాఁగ
బరగుకొలఁకులచ్చెనిఁగాంచి • రరుదుగాఁగ 108 ద్వి॥ఆ

10 వనవర్ణనము. (ఉద్యానము.)

చ॥ వలపులకాటపట్లు,నళి ♦ వారముపాలిటివేల్పుఁజెట్లు,నా
వలపులరాజుఁవేట్లపడు ♦ వారలుత్రిమ్మరుమేలిచోట్లు,మేల్
వలపులరాజుదండ్లుకళ ♦ లంబరియించెడుపీడుపట్లు,బ
ల్వలపులతేనిసంగరఁపుఁ♦బట్లుఁపురింబువృదోటలెంతయున్ 179 ప్ర॥ఆ

11 అడవి.

ఉ॥ సాల,రసాలసాల,సుర ♦ సాల,వినీలతమాల, జాలహిం
తాల,పలాశ,బాలవట , తాలవిశాలపటీర,పాట,లై
ల్వాలవలీ,లవంగ,నవ ♦ లాంగల,లాంగలి,నారికేళపా
ళీ,లలితార్జు,నామ్రకద ♦ ళీతరుశోభితమావనీస్థలిన్ 126 ప్ర॥ఆ

12 మధువర్ణనము

ఉ॥ మూఁకలుజుట్టుఁగొల్వ,''నెల ♦ పూవులతేనియలాని,,జుట్టుపు
ల్లీకలఁగట్టుపీనసల ♦ నెంతయుపీవభటాళి,తీయనౌ
దాకలపండ్లుదించుఁబువు ♦ దండలఁదాల్చిముదబ్ధిఁదేలుచున్
మూఁకలతేఁడుఁబ్రొద్దురహిఁ♦బుచ్చునుసుండిరిశైలనందనా 94ద్వి॥ఆ

13 విరహవర్ణనము. ద్వి॥ఆ॥ 194

ఉ॥ పాయనుఁబల్కుకేగవెఱ ♦ పాయను,బాళినిఁగాంచకుండుటిం
పాయను,బల్కువింతమఱ ♦ పాయను, నన్గరుణాబ్ధిఁదేల్పుతె
ప్పాయను,మేరమీరుటౌఱ ♦ పాయను,నారతనాలమేలికు
ప్పాయను,మేలుఁగూర్పుమిఁక ♦ పాయను,పాయుటనేరుపాయనన్

14 వైవాహికవర్ణనము.

క॥ కమలాయతాక్షిసీతాం
బమహావైభవముతో"ని ♦ మాంకన్యాతు
భ్యమహంసంప్రదదే"యని
క్రమశందాధారవోసె ♦ రామునకెలమిన్ 69 చ॥ఆ

15 సంభోగవర్ణనము.

ఉ॥ చందురుకాంతాలమేడలఁబ ♦ సందగురుందవనంపువాడలం
గందఁపుఁజెట్లనీడలఁ,జి ♦ గాజిగతమ్మికొలంకుజాడలం
"గందుదురంపుటాటలఁ,,జో ♦ కాటఁపు,బాటల,వింతమాటలం
జందనగంధతారకపి ♦ చంద్రుఁడువాలిసెలంగిరెంతయున్ 29 ద్వి॥ఆ

16 పుత్రోదయవర్ణనము.

శా॥ ఈలీలంగ్రహపంచకమ్మురవితో ♦ నేకమ్ముగానట్టిదా
మేతౌలగ్నమునందుఁగాంచెఁగలహం ♦ సీయాన,రామామనో
జ్ఞాలంకారు,రమాకుమారసుమనో ♦ జ్ఞాకారదూరుం,గపీం
ద్రాలంకారుఁగుమారుఁడున్నచయసం ♦ వ్యాప్తప్రభావారునిన్

17 నీతివర్ణనము. (ద్వి॥ఆ॥36)

క॥ రాదుజర లేదుమృతియని
పాదుకొలిపినెమ్మనమునఁ ♦ బడిఁబడిరెంటిన్
మోదమునఁగొనుము ననుగొని
పోఁదొడఁగెనుమృత్యువంచుఁ ♦ బుచ్చుమొకండున్ 78 తృ॥ఆ

18 ఆఖేటఁ(యాత్రా)వర్ణనము.

శా॥ పైనంబైనఁబ్రధానులర్కజుపురో ♦ భాగంబునన్,దశ్వరా
ఢ్యానారోహణమాచరించితమిడా ♦ యంఁబోయలున్మ్రోవులన్
పైనంబేర్పడబోనులున్వలలుతే ♦ వందార్చిరాఁ,బెండ్లికిం
బైనంబైచనులాగువోయెవనికిన్♦వాద్యార్భటుల్ జెల్లఁగన్ 66ద్వి॥ఆ

19 యుద్ధవర్ణనము.

శా॥ వేలీలన్ జనివృక్షమూలమునఁ ♦ విన్ మీరఁగాఁబొంచిప్ర
త్యాలీఢుండయుగ్రాగనారసముకం♦డమ్ముల్ పొదిందూసిడా

కైలీలందగువింటగూర్చిగుణమూ • కర్ణాంతమ్ముగలాగిదృ
గ్థిలక్ష్యంబరిబోరనిల్పిచదిపెఁ • ధీశాలివాలిఁగలిఁ   పం॥ఆ

20 ద్యూతవర్ణనము.

సీ॥ ఇట్లుపాడుచుఁగొంద • ఱేణీదృశలతోడ
బంగారుపలకపైఁ • బరచిసారె
"లెత్తినచోనెవ్వ • రేవష్ఠమైనను
బంటకాయేనిచం • పంగవలయు
సూ!నాయమారయు • చోమధ్యవర్తులే
మాటాడవలెనుష్లు • మాటలాడఁ
డగ"దనిచాటించి • తరుణి! పందెము వేయు
మనిపురికొల్పిత • ప్పాడఁగినిసి
తే॥ సారెకెఱఁగించుచంతంత • సారసాక్షి
సాగుమనితానుసారెల • నలవరించి
యొరులుగెలిచినచోఁద్రుళ్లి • కుండుడంచుఁ
బందెమును వేసెఁదారుని • పట్టిపట్టి   127 ద్వి॥ఆ

21 రాజవర్ణనము.

సీ॥ శ్రీకరరుచిమనో • జ్ఞాకారమురవారిఁ
గర్ణాంతదీర్ఘాంబ • కములవారిఁ
జటులపోలికఁజుట్టు • జడలచుట్టలవారిఁ
గమనీయమైనవి • క్రమముఃవారి
పీఁకమైమోఁకాలుఁ • దాఁకుచేతులవారిఁ
బలువింష్లుమూపులఁ • బరగువారిఁ
బొలుపారురాచకే • వులఁజెలంగెడువారిఁ
గావిధట్టులఁబిట్టు • క్రాలువారి

తే॥ డంబుమైఁగుల్కువిప్పుటుఁ రంబువారిఁ
గంబుసుందరమంగళ • గళమువారి
నవ్యగణనీయశుభలక్ష • ణములవారి
రామలక్ష్మణులంగాంచె • రవిజుఁడపుడు   85 చ॥ఆ

ఇట్టివర్ణనాదులంగలుగులాగున బొత్తమ్ముగ్రాయించి, యాంధ్రభాషాయోషామణికింబోషణకర్తలైనవారిలోనొకఁడవివించుకొని కీర్తిమించిన యతండు నీశ్రీమత్సుగ్రీవపట్టాభిషేకకృతికర్తయు, నేల్లగడ్డకులపయఃపారావారచంద్రుండునగు

పకీరయాభిధానుఁడు

కృష్ణావేణీమధ్యస్థలాంతరస్థకిష్కింధాపురీవరావాసుఁడు, కమ్మకులాభరణుఁడు కృతానేకసప్తసంతానుఁడు, నైనవాఁడు. ఈయనయే

నాచేత

శ్రీమత్సుగ్రీవపట్టాభిషేకము వ్రాయించినవాఁడయ్యెను. ఇక్కడ మచ్చారిత్ర మొక్కింత ముచ్చటించినవెనుక ప్రస్తుత కార్యాంశమునకు వత్తము. మదీయపితృపితామహాదుల జన్మస్థానము నర్సారావుపేట తాలూకా చిలకలూరుపేట వేలూరు. మజ్జననస్థానము వినుకొండ తాలూకా వీపూరు. పూర్వనివాసస్థానము మాతామహస్థానంబైన వినుకొండ తాలూకా చితాపురాగ్రహారము శివారు క్రొత్తపాలెము. ఇప్పటినివాసము తెనాలి తాలూకా దోనేపూడి. నేనిచ్చట హిందూస్కూలునఁ బ్రథమోపాధ్యాయుఁడుగానున్నవాఁడ, ఆంధ్రపంపితుఁడు మాఘమాహాత్మ్యాది కృతికర్తయు మజ్జనకుండునైన శేషాచలామాత్యునివద్ద ననవరతవిద్యాభ్యాసమొనర్చి కవిత్వ మలవడజేసికొని ముటికొండటి పెద్దల సత్సహవాసమున, నవధానముఁ గొంతవరకు జేయనేర్చి కొన్నియెడలఁజేపి తత్పూర్వాపరంబులఁ గ్రంథరచనకుం గడంగి, వాణీశతక, హరిహరనాధశతక, నిరోష్ఠ్యపితృశతకాదులొనర్చితి. ఆపైన "అచ్చాంధ్రనిరోష్ఠ్య నిగద్యశృంగచరిత్ర" కవికర్ణపేయాంబరీష చారిత్రాదులు పద్యకావ్యంబులుగ వ్రాసితి. ఆవెనుక మార్కండేయ స్తవ, శంకరకృత లక్ష్మీనృసింహస్తవాదులు తెనిగించినాఁడ. శైలిందెలియులాగున వానియందలి కొన్నిపద్దెంబులెత్తిచూపెద.

క॥ శ్రీమద్విరించివిష్ణ్వీ; శామరతతి చేతఁబూజ ♦ లందెడునీవా
తామరలఁబోలుపదములు; నామానసవీథినిలుపు ॥ నయముగ వాణీ!

[వాణీశతకము]

క॥ సూరివరేణ్యుని ద్రోణునిఁ, గారవమున సేనకధిపుఁ ♦ గా జేసెనుగాం
ధారీతనయాగ్రేసరుఁ; డారూఢిగ భీష్ము వెన్క ♦ హరిహరనాథా!

[హరిహరనాథశతకము] 67

ఉ॥ ఊరనుగుఱ్ఱలఁగలసి ♦ యొక్కటనాడెడుచోటనాటలన్
నీరనుజిడ్డులాగెనసి ♦ నిల్చి చరించఁగఁజెల్లునీకు, నా
తీరుననుండకున్న నినుఁ ♦ దిట్టుదు, రందఱుఁగొట్టజూతురం
ఛారసిసారెసారెరహి ♦ నాడెడుతండ్రికిఁజాలఁ గేరుచున్

[నిరోష్ఠ్యపితృశతకము] 6

ఉ॥ జక్కఁ అనాతి చెంతఁగటి ♦ చాయలఁగ్రాలెడిగోతిచెంతఁదా
రక్కటికానఁగాంచ, నడ ♦ యాడెడిగాదిలిచోటులాఁగలోఁ
జక్కఁగనక్కనిక్కఁగల ♦ జక్కని నెక్కుడుదంటనాకొలల్
చక్కఁగలాని, నాకయిత ♦ చక్కఁగఁజేయఁగలాని నెన్నెదన్

[అచ్చాంధ్రనిరోష్ఠ్యనిర్గద్యనృగచరిత్ర ప్ర [9 ప]

సుగంధి॥ టక్కుకొండొనర్చిగిడ్డిఁ ♦ డక్కఁజేసికోగనో
తెక్కలీడ! కాంచెదిట్టి ♦ తెక్కలీంద్రడనంగనే
లెక్కసేయనింతయేని ♦ లేచితల్లిరోరినీ
నక్కజిత్తెఱింగితింక ♦ నన్నెఱింగితేయుసీ!॥ తృ. 15

తోటకము॥ కనకాంగిరో! మోమున ♦ గస్తురిబొ;
ట్టునుజారదు, చీరము ♦ డుంగదు, చం

దనముంజనులంజెడ ♦ దాయెకనన్
గొసితోధవుఁడజ్ఞుడొ ♦ కోయనవే [కవికర్ణపేయము]6

శా॥ కంటేమింటికి, మంటికొక్కటిగము ♦ క్కంటీ! దయంగెటి, వె
న్నంటే వచ్చెడి, దమ్మికంటిసుడివా ♦ లాదచ్చికంటిందమిం
గంటే, నాపనికాదటంచెనిఁకమీ ♦ కంటేరిపుంగెంటఁజాల్
దంటే లేడని వచ్చితిన్మొనలవాల్ ♦ దంటారహింగావవే

ఆంరీభష చరిత్ర.

అటుమీద నీసుగ్రీవపట్టాభిషేకము నైదాశ్వాసముల పద్యకావ్యముగా, సుమారు వేయిపద్దెములకుఁ బైగ నుండునట్లు కృతికర్త ప్రోత్సాహమువలనను బ్రహ్మశ్రీ వావిలికొలను సుబ్బారాయకవి శిరోభూషణ సాహాయ్యమువలనను దత్కృత శ్రీమదాంధ్ర వాల్మీకిరామాయణమునను శ్రీమదుత్తరరామాయణమునను, గొంత కథం గ్రహించి నాశక్తికొలఁది కొన్ని కల్పనలం జేర్చి నాకీశ్వరుఁ డిడ్చిన బుద్ధిచొప్పున వ్రాసినాడ. మఱియు, గొన్ని పనితొందరవలన నేనీకావ్యము నైదుమాసములలో వ్రాసి ముగింపవలసినవాడనైతి అట్లగుట నా తెలివితేటల మాట దేవుఁ డెఱుఁగును గాని, తప్పులు కుప్పలుగ నుండునని నే నొప్పుకొనెద. ఇట్లత్యల్పకాలములో నేల వ్రాసి ముగించితివన్నచో నెక్కువకాలములో నెక్కు శ్రమతీసికొని వ్రాయుదమన్ననో కాలహరణమే తప్ప నా తెలివితేట లింతకంటె హెచ్చుకానేరవు.

ఈపాటినాఁడవేల కవిత్వము లెడవంటిరేని.

చ॥ పలువురు సత్కవిత్వమది ♦ పాల్పడకుండియుఁ గొన్ని పుస్తకం
బులు రచియించి సిగ్గిలక ♦ మోదముఁ జెందుట తప్పుగాదు పు
త్రులు దనకుద్భవించినఁ గు ♦ రూపులుగాఁ గలరంచు భార్యతో
గలయక మానునే సుతులఁ ♦ గాంచకయుండునె రూపహీనుఁడున్॥

అని బ్రహ్మశ్రీ తిరుపతి వెంకటేశ్వరులు వక్కాణించినట్లు మహాకవులపాత్తములపైగూడ విమర్శనము వేప్పశుమాడ "మహాగజాః పలాయంతే మశకానాం తు కాకథా" యనునట్లు నిక నావంటివాని సెన్నఁ నేల.

ఉ॥ ఎవ్వని కెంతబుద్ధి పర • మేశుఁడు దాఁ గృపచేసి పెట్టె దై
నివ్వటిలుం గవిత్వరుచి • నేరుపు చాలినఁ జాలకుండినన్
సవ్వక వర్తమానకవి • నాథులు చేకొనరయ్య మత్కృతిం
బుప్పులు గందకుండ రస • ముం గొను తేటులవంటి నేర్పునన్॥

అని కనుపర్తి యబ్బయామాత్యమణి నుడివినట్లు దలంచి నాకైతఁ గైకొందు రనియు.

క॥ అల్లితిమి తోఁచుగతి కవి తల్లజులొనరించు గ్రంథ • తతికిది సమమా
ఝల్లికి ఝల్లే పల్లెకుఁ బల్లేయని పెద్దలాడు • పల్కులు వినమో॥

అని బ్రహ్మశ్రీ తిరుపతి వెంకటేశ్వరులన్నట్లు తాము వ్రాసినపాత్రమ్ముల కిది యెత్తు రాదనియు నే నెఱుగుడు. వెండియు నా నిశ్చయోద్దేశ్యము నిందవతారికలోఁ బ్రాజ్ఞులకొనరించిన విజ్ఞాపనమువలన నెఱుఁగనగును. మున్నీకథనే కంసాలిరుద్రయ మహాకవి దృశ్యకావ్యముగ వ్రాసినవాఁడట. కాని యిట్లు పద్యకావ్యములు వ్రాయువారిలో నే నీ మొదటివాఁడనని తలంచెద. ఈ గ్రంథము సుగ్రీవపట్టాభిషేకకథఁ బ్రాధాన్యముగఁ జేసికొని వ్రాయఁబడినందున శుభస్కరమ్ముగ శ్రీమచ్ఛబ్దంబుతోఁ జేర్చి శ్రీమత్సుగ్రీవపట్టాభిషేకమని దీనికి నామంబిడినాఁడ. ఇందు ద్వితీయాశ్వాసమంతయుఁ దృతీయాశ్వాసమునఁ గొంతవరకు నాచేఁ గల్పింపబడినది. పూర్వకవులు వోయిన త్రోవలనే పోయి కొన్ని విధములయిన శబ్దార్థాలంకారాదులు, జాతీయములు, లోకోక్తులు, నందందు శక్తికొలఁదిఁ బొందుపరచితి. కాని వానినెల్లఁ గ్రంథవిస్తరభీతి నెత్తి చూపమికిం గానలక పుస్తకమున నాయాయిచోట్లఁ గననొప్పు. ఇఁక నిందు రేఫశకట రేఫమైత్రికి దథమైత్రికిఁ లడమైత్రికి నణమైత్రికి, నఖండవిశ్రమాదులకు నొప్పికొని వ్రాసినాఁడ. కాన వానిం గాంచి పండితులు నిందింపకుందురుగాత. పీఠికలోఁ గాని పుస్తకములోఁ గాని నాలోపశతమ్ముల బోనాడి తప్పులవీడి యొప్పుల గ్రహించి నాకుఁ బ్రోత్సాహముఁ గల్గఁజేయఁ బండితుల వేమాఱ్లఁ గొండాడెద. మఱియు నిది రామకథామిళితమైన గ్రంథము గాన నెల్ల వారికిఁ జతుర్విధఫలదాయియగుఁగాత.

ఇక్కాలమున నెల్ల విద్యలంగఱవ, నవకౌశలయెల్ల వారికిం జిక్కియుండెఁగాన నెల్లవారు పృథుమధుర గోస్తనీపాకంబునఁ బొత్తంబుల రచియించి మనయాంధ్రభాషా యోషామణిం బోషింతురుగాత.

పరమేశ్వరుఁడెల్లర కిట్టిబుద్ధిని దనయెడ భక్తినిదయచేయుఁగాత.

దోనెపో } ఇట్లు విన్నవించు విద్వద్విధేయుఁడు,
అ. అ. హ.,
కృతికర్త.

శ్రీమత్సుగ్రీవపట్టాభిషేక గ్రంథముపై సంస్కృతాంధ్రహూణ పండితులొసంగిన యభిప్రాయములు.

1

రాజమహేంద్రవరము దొరతనమువారి కాలేజిలోఁ బ్రధానపండితులును, మహామహోపాధ్యాయ బిరుదాంచితులును, బిల్వేశ్వరీయాదికృతి కర్తలును, నయిన మ. రా. రా. బ్రహ్మశ్రీ కొక్కొండ వెంకటరత్నశర్మ గారిట్లు వ్రాయుచున్నారు.

రత్నావళి. అబ్బరాజు • హనుమంతరావనెడు • నార్యవర్యుఁడు రచించెనసం
బబ్బసుగ్రీవపట్టాభిషేక • మనుకృత్యుత్సవమద్దానిన్
నిబ్బరముగఁ బరికింపఁ హనుమద్దీ • నిఁ జేసెననిసంతసమొంతే
నబ్బఁగొ. వెంకటరత్నశర్మర • త్నావళి దీనినొసంగెదగన్

ఇట్లు

రాజమహేంద్రవరము 3—1—13 } కొక్కొండ వేంకటరత్నశర్మ,
మహామహోపాధ్యాయుఁడు

2

మదరాసుప్రసిడెన్సీ కాలేజిలోఁ బ్రధానాంధ్రోపాధ్యాయులును నాంధ్రవాల్మీకిరామాయణాది కృతికర్తలును, నయిన మ. రా. రా. బ్రహ్మశ్రీ శ్రీమదాంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావుపంతులవారిట్లు వ్రాయుచున్నారు.

కం॥ తప్పులు మెండసిమీరే; చెప్పితిరది గొప్పగుణము • చెలఁగును గుణముల్
మెప్పిడు శైలిమనోజ్ఞము; యొప్పును రసభావగుణస • మున్నతి కృతిలోన్

ఇట్లు

తిరువళిక్కేణి 24—12—12 } వావిలికొలను. సుబ్బరావు
ప్రసిడెన్సీకాలేజ ప్రధానాంధ్రోపాధ్యాయుఁడు

3

పిఠాపురము మహారాజా స్థానకవులును, శతావధానులు, నైన మ. రా. రా. బ్రహ్మశ్రీ రామకృష్ణకవులు వారి యభిప్రాయమిట్లు సెలవిచ్చుచున్నారు.

వ. అయ్యా! మీ సుగ్రీవ పట్టాభిషేకముఁ గంటిమి. కథాసరణి రమణీయముగ నున్నది.

కవితకార్యస్థానము చిత్తగించవలెను.

పిఠాపురము } రామకృష్ణకవులు,
ది 27—12—12 } ఆస్థాన విద్వాంసులు.

4

వినుకొండతాలూకా చిఠాపురాగ్రహారము, శి. క్రొత్తపాలెమూవాసముగాఁగల్గి సంస్కృతాంధ్ర పండితులును, సంధ్యానందనతాత్పర్యదర్పణాది గ్రంథకర్తలును, మామేనమామలు నైన మ. రా. రా. బ్రహ్మశ్రీ భార్గవరపు శ్రీరామశర్మశాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు.

క॥ శ్రీరస్తు ... ... శుభలేఖతదుపరి.

తే॥ అబ్బరాజాన్వవాయసు • ధాబ్ధిపూర్ణ!
మాబ్జహనుమద్వచోమృత • హారబిందు
భోజతొందిల మస్మనః • పుష్పలిహము;
సౌరిపట్టాభిషేకాప్తి • సంతసించె 1

తే॥ పుర,నదీ,నగ, ఋతు,సూర • పుష్పవన,వి;
రహ,వివాహ,సుతోదయ, రాజ,భోగ,
రణ, మధు,ద్యూత,సంభోగ, • రాజనీతి;
హారవర్ణనలేమంను • వహవ,వహవ. 2

క॥ సుగ్రీవజయముఁ బొగడు"బు;
ధగ్రామణి,, దాసవరద • దాశరథికృపా
పాగ్రిహారత ధన్యుఁడగుం;
బాగ్రఘుపతికతఁడు మిత్ర • భక్తుండగుటన్ 3

ఇదిదివ్యం బిదిభవ్యం; బిదెయిహపరభుక్తిముక్తి • పృథులయశశ్శ్రీ
ప్రదము. కవిగేయసత్కథ కదసుగ్రీవాభిషేక • కధనం బగుటన్. 4

క॥ నోరుఁగల కవులుసత్కథ
సారవచోమృతములొల్క • సారెకుఁబల్కం
గా రమతత్వతి యుతయయి
వారింటం జేరియుండ • వలెనని శతరున్. 5

వినుకొండతాలూకా } ఇతి. యుష్మన్మాతులః
చిఠాపురాగ్రహా } భార్గవర. శ్రీరామశర్మ
రము శివారుక్రొ }
త్తపాలెము. }

5

నర్సారావుపేట తాలూకా కొప్పరగ్రామవాస్తవ్యులును, కుండినకవిసింహాది బిరుదాంచితులును, శతావధానులునయిన మ. రా. రా. బ్రహ్మశ్రీ కొప్పరపు వేంకటసుబ్బారాయ వేంకటరమణకవి పుంగవులిట్లు వ్రాయుచున్నారు.

వ. అయ్యా! తమరు మాయభిప్రాయమును గోరి పంపిన "సుగ్రీవపట్టాభిషేకమును" జూచితిమి.

గీ॥ అనఁగనిరువదిరెండువ • ర్ణనలుగూర్చి
చెప్పవలయుఁబ్రబంధమ్ము • శ్రీనివాస! ?

అని యప్పకవి చెప్పినట్లు తగువర్ణనలుగల్గి మీప్రబంధంబున్న యది. మీకృతిభర్తయయిన శ్రీమత్పకీరయాభిధానుండు బుణ్యపురుషుండనుటకు సందియము లేదు. మీకవిత్వము మృదువుగా మధురముగానుండుననుటకు సందియము లేదు తమకు నిర్దుష్టములయి మనోహరములయినమహాప్రబంధంబులు రచించుటకిట్లే" భగవంతునియనుగ్రహము తోడ్పడుగాత. చిత్తగింపవలెను.

ఇట్లు

3—1—13
కొప్పరము
సంతమాగులూరుపోష్టు

కొప్పరపు సోదరకవులు
శతావధానులు.

6

ఆ రేపల్లిముప్పాళ్లకాపురస్థులును, ననేకాష్టావధానవిరచనాచాతురీధురీణులును, నైన మ. రా. రా. బ్రహ్మశ్రీ గోపాలునిహనుమంతరాయశర్మశాస్త్రిగారు, నేరుప్చరి లక్ష్మీనృసింహశర్మశాస్త్రిగారు, నిట్లువ్రాయుచున్నారు.

తే॥ శ్రీమదఖిలనృపాల సం • సేవితపద;
కమలభవులును వైదుషీ • గౌరవులును,
సంస్కృతపటుత్వకవితావి • శారదులును;
నైన శ్రీహనుమంతరా • యార్యులకును

క॥ హనుమన్నృసింహ కవులము;
ఘనభవదాశీః ప్రభావ • కలితోత్కర్షా
భ్యనుపమ కవితాయుతులము;
కొనవే మావందనములు • కోవిదవర్యా! 2

మ॥ సుమనఃకాండవిశంకట ప్రణుత! త్వ • త్సుగ్రీవపట్టాభిషే
కముఁ గన్గొంటిమి, నేఁడు, కానివిలస • ద్గంభీరవిస్రంభణా
చ్ఛమహాగాథ నిరర్గళాశుకవితా • సామ్రాజ్యతంత్రాలుమీ
దుమనోదార్ఢ్యతకిద్దిచాలదని మీ • తోఁజెప్పఁగానున్న వా
రము "హనుమంతసుధీమణీ! ప్రకటసా • రాచారధీరాగ్రణీ!

మ॥ కవిలోకోత్కరగేయనీయకరమై • కమ్రప్రభావాభి మం
జువిలాసాచ్ఛ పదప్రపూరితమునై • శుంభత్ర్పసాదైక సా
ర్థవిశేషాకరమై, దురంతకఠినా • ర్థశ్లేషరాహిత్యమై
భువి "మీగ్రంథము" వెల్గుచుండెఁగరుణా • భోధీ!విరాజత్సుధీ!

గీ॥ వ్రాయఁదలచిన మీప్రభా • వంబుచాలఁ,
గలదయిదుపద్యములుమాత్ర • ములిఖయింపుఁ,
డంచువ్రాయించు మీకమ్మ ననుసరించి;
యేమువిరమించినారము • హీనసుగుణ. 5

ఇట్లు విన్నవించు విద్వద్విధేయులు

18-12-12
ముప్పాళ్ల

గోపాలుని హనుమంతరాయశర్మశాస్త్రి
పోతరాజు లక్ష్మీనృసింహశర్మశాస్త్రి

అష్టావధానులు.

7

నెల్లూరుజిల్లా కావలివాస్తవ్యులును, ప్రస్తుతము గుంటూరుజిల్లా రేపల్లెతాలూకా పెదపులివర్రు గ్రామములోని సంస్కృతపాఠశాలోపాధ్యాయులును, శతావధానులును, నైన బ్రహ్మశ్రీ వేమూరి నృసింహశాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు

శ్లో॥ పూర్వంహనూమాన్ రఘురాడనుగ్రహా
త్సుగ్రీవనామ్నః కపికుంజరస్యచ।
పట్టాభిషేకంకృతవాన్ ససాంప్రతం
తంవర్ణయామాసపద్యైర్మనోహరైః.

శ్లో॥ అబ్బరాజకులవారిధి చంద్రః। శ్రీహనూమదభిదః కవివర్యః
యాంబబంధకృతిమత్రనదోషాః। కింతుసద్గుణగణాఃపరిదృష్టాః 2

శ్లో॥ పదానిరమ్యాణి కథామనోజ్ఞా। గభీరతాత్పర్య మనోహరత్వం
మైత్రీపదానాం పరిదృశ్యతేఽత్ర। తతశ్శ్రుతఃకింనఫలంవిభర్తే 3

ఇత్థం

పెదపులివఱ్ఱు } శతావధాని
వేమూరి. నృసింహశాస్త్రి

8

రేపల్లెతాలూకా కనగాలవాస్తవ్యులును, శ్రీమదంబరీషచరిత్రా దికృతికర్తలును, నైన మ. రా. రా. బ్రహ్మశ్రీ నడింపల్లి వేంకటరత్న శర్మగారిట్లు వ్రాయుచున్నారు.

సీ॥ పదసౌష్టవములకా, స్పదమర్థసౌలభ్య,
ములకిమ్మురసములు,గలుగు నెలవు
పాకభేదములకు, భవనములంక్రియా
జననమ్మునకు నివాసస్థలమ్ము
శయ్యలకిరవు వి, శ్రాంతివ్యంగ్యమ్ముల
కాలవాలము గుణ, జాలమునకు
భావోదయములకుఁ, బాదువృత్తులకిక్క
రీతులకాధార, భూతమిద్ధి

తే॥ యనఁబ్రబంధంబుకవిజనా, హ్లాదకముగ
జేసెసుగ్రీవపట్టాభి, షేక "యబ్బ
రాజుహనుమంతరాయశర్మ" నిజకీర్తి
ప్రబలిదేశాంతరమ్ములఁ, బ్రబ్బికొనఁగ... 1

తే॥ కావ్యదోషమ్ములెచ్చోటఁ, గలయకుండ;
కవితలు చతుర్విధములింపు గానఁజేసె
లక్షణోదితముగ నిరళమగుశైలి;
పంచమాశ్వాసములగ్రంథ, బాహుళికము. 2

ఆ॥ కమ్మకులజుఁడగ్గ, గడ్డపకీరయ్య;
కీకృతినిడిసుజన, హితునికీర్తి
శాలివంశతిలకు, సంతానవంతుగ;
వించెబహుమతుల్గ్రహించఁగలఁడు. 3

క॥ కృతిపతికిఁ గ్రంథకర్తకు;
నతులైశ్వర్యమ్ము యశము, హర్షముసౌఖ్య
స్థితిపుత్రపౌత్రలాభో;
న్నతులు చిరాయుష్యమును ఘనమ్ముగలుగుతన్

9 ఇట్లు

6—1—1913 } నడింపల్లి వేంకటరత్నము
కనగాల } ఆంధ్రభాషాభిలాషి

నరసారావుపేటతాలూకా సంతగుడిపాడు కాపురస్థులు, నాంధ్రభాషాభిలాషులు. నిర్వచనసత్యనారాయణవిలాసాది కృతికర్తలు, నై

న బ్రహ్మశ్రీ అబ్బరాజు సీతారామయ్య గారిట్లు వ్రాయుచున్నారు.

ప్రియసోదరా!

ఉ॥ శ్రీరమణీయపుంగవితఁ ♦ జెప్పఁగఁజాలితి నీకవిత్వపుం
ధోరణిఁ గాంచువారలము ♦ దుల్ గుతుకంబునుజెందునట్టు,నా
నేరుపుఁగల్మి నెమ్మది జ ♦ నించినమోదమెసంగఁబద్యముల్
గూర్చినాఁడ మిక్కుటఁపుఁ ♦ గూరిమితోడను గొమ్మవే సమ
స్కారములెల్లవేళలను ♦ జల్పెద శ్రీహనుమత్కవీశ్వరా! 1

మ॥ సుమతుల్ జిత్తమునందుమెచ్చఁగను శ్రీ ♦ సుగ్రీవపట్టాభిషే
కము గల్పింపఁగఁజాలినాఁడవు సువా ♦ క్యస్రోతంగుల్కఁగా
సుమసారంబుస్రవింప నెందుగనినన్ ♦ సొంపావహిల్లన్మదీ
యమనంబర్మిలిదేలెఁ ద్వత్కృతిని హా ♦ స్యాబ్జంబునందుంచుటన్ 3

చ॥ కవనమునల్లుకేమిగుల ♦ గష్టమదట్టులునుండనిండు, బు
ధ్యావళతనాలుగుండెలఁ గు ♦ లైన కవిత్వములుం బదెన్మిదౌ
ప్రవిలసితంపు వర్ణనలు, భాసిలగ్రంథముఁ జేయనబ్బె నే
ర్పు వెలయుఁగాంచఁ బూర్వకవి. పుంగవతుల్యుఁడ వీవపోయికన్

డి 16-1-1913
తెనాలితాలూకా
చేవలి
రిజల్టుస్కూలు
హెడ్డుమాస్టరు.

ఇట్లు.
యుష్మత్సోదరుఁడు
అబ్బరాజు సీతారామశర్మ.
నిర్వచన సత్యనారాయణవిలాస గ్రంథకర్త.

10

గుంటూరుటవును హాయిస్కూలునందుఁ బ్రధానసంస్కృతోపా
ధ్యాయులును, నవధానిశిరోమణి ముఖాదిబిరుదాంచితులును, శతావ

నులును, నయిన బ్రహ్మశ్రీ కాశీ. కృష్ణాచార్యులు వారిట్లు వ్రాయు
చున్నారు,

మ॥ సుమనఃకోమలకల్పనం జెలఁగుమీ ♦ "సుగ్రీవపట్టాభిషే
కము" నేఁజూచితిసత్కృతేతలనుసీ ♦ కాలమ్మునందల్లను
త్తములౌ వారుగలారొకోయనెడుమ ♦ త్సందేహమే తెంచెఁ జి
త్తముత్రుప్తింగనెనబ్బరాజు హనుమం ♦ తా! ధీవరాగ్రేసరా!

తే॥ భట్టువాగ్ధాటియొకటఁగ ♦ న్పట్టె గణప;
వరపు వేంకటకవిసొంపు ♦ వఱలె నొకటఁ
బాండురంగవిజయశక్తి ♦ పర్వెనొకట
ద్వత్కవిత్వామృతాంబుని ♦ ధానమందు

21-1-13
గుంటూరు

అవధాని శిరోమణి.
కాశీ. కృష్ణాచార్యులు.

11

సత్యహరిశ్చంద్రీయ సాత్రాజితీయాద్యనేక నాటకగ్రంథకర్తగా
రును గుంటూరు చంద్రికాముద్రాశాలాధికారులును నగు బ్రహ్మశ్రీ
బలిజేపల్లి లక్ష్మీకాంతముగారిట్లు వ్రాయుచున్నారు.

మిత్రమా!

మీ "సుగ్రీవపట్టాభిషేక" మనుగ్రంథము దిట్టమైన ప్రబంధపా
కమునఁ జమద్వైత కవితారీతులచే నలరారుచుఁ జదువరులకుఁ బ్రాచీనకవి
మార్గముల స్మరణకుఁ దెచ్చుచున్నది. జల్లుఁబొల్లుంబల్కులతోఁ గవిత్వ
మల్లుట కలవాటుపడిన యిక్కాలంబున నీలాటి ప్రౌఢప్రబంధములు
బయల్వెడలుటంజూడ మరల భాషాయోషకీపత్పోషిమ యలవరుచు
న్నదేమోయనితలంతు.

గుంటూరు
5—3—13

ఇట్లు భవన్మిత్రుఁడు
బలిజేపల్లి లక్ష్మీకాంతము

12

రేపల్లెతాలూకా చెఱుకుపల్లిగ్రామగ్రామణులును నాంధ్రభాషాభిలాషులును మన్మిత్రులును నయిన బ్రహ్మశ్రీ చెఱుకుపల్లి వేంకట కృష్టయ్యగారిట్లు వ్రాయుచున్నారు.

మ॥ సుమగంధమ్ములు ఘుమ్ముఘుమ్మనుచుత్వ ♦ “త్సుగ్రీవపట్టాభిషే
కము” లోఁగొన్నటిఁబద్యముల్ విని బలా ♦ త్కారమ్ముగాఁగర్ణరం
ధ్రములత్యాశఁ గథాసుధారసముజు ♦ ఱ్ఱాబోవఁగాంక్షించుని
త్యమువహ్వా! హనుమంతరాయ! కవిరా ♦ డానందసంధాయకా!

మ॥ దినచూడామణిశిష్యుడై గగనపీ ♦ ఠిక్ మేనుఁబెంపొందఁ జెం
ది నవవ్యాకరణమ్ములంబరిసమా ♦ ప్తింగాంచునయ్యంజనీ
తనయస్ఫారసుసార వాగ్విలసితో ♦ ద్యత్ప్రౌఢినీకబ్బె నీ
జనకుండుంగవిశేఖరుండగుటస్వే ♦ చ్ఛక్ సార్థకంబై నయీ
“హనుమంతాఖ్య” రచించెనిక్కముగ నా ♦ హాయబ్బరాశ్వజాజా!.

ఇటు భవన్మిత్రుఁడు.
చెఱుకుపల్లి వెంకటకృష్ణయ్య
అసిస్టాంటు కరణము.

31—1—13
చెఱుకుపల్లి.

13

రేపల్లెతాలూకా భట్టిప్రోలు బోర్డులిమెంటరీస్కూలులోఁజతుర్థోపాధ్యాయులును, సంస్కృత పండితులును, మన్మిత్రులును, నైన బ్రహ్మశ్రీ బుఱ్ఱా పూర్ణయ్యశాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు.

శ్లో॥ అబ్బరాజాన్వయాంభోధి, రాకాశారదచంద్రమాః
హనూమన్నామధేయోసౌ, వ్యతానీద్గ్రంథముత్తమమ్

శ్లో॥ కవయస్సంతిబహవః, భాషాగ్రథనచాతురాః
నియమేనసిరోష్ఠ్యాదేః, లభేతకథనం కథమ్. 2

శ్లో॥ విద్వాంసోబహవస్సంతు, పూజ్యాస్తు కవయఃపరం,
పూజితోభోజభూపేన, పండితేభ్యఃపరంకవిః. 3

శ్లో॥ స్థాలీపులాకన్యాయేన, వ్యలోకిభవదీయకం
సుగ్రీవరాజ్యప్రాప్తేస్తు, వర్ణనీయంతు వర్ణనమ్. 4

శ్లో॥ అర్థాలంకారిణఃకేచిత్, శబ్దాలంకారిణఃపరే
ఓజఃప్రసాదప్రభృతిభిః, సర్వేపిసమలంకృతాః. 5

ఇట్లువిద్వద్విధేయుఁడు,
బుఱ్ఱా పూర్ణయ్యశాస్త్రి.

11—?—13
భట్టిప్రోలు

14

బందరుతాలూకాలోఁజేరిన, స్మరణమాత్రాశేషకలుషాపహారిణులును, యథేచ్ఛావిహారిణులును, నగు కృష్ణా, వేణీపరివేష్టితపాతవరలంకవాస్తవ్యులును, ప్రస్తుతము కిష్కింధపాలెము బోర్డులిమెంటరీ స్కూలుమాస్టరులును, మన్మిత్రులును, నైన కొమ్మరాజు కోటయ్యగారిట్లు వ్రాయుచున్నారు.

శా॥ శ్రీరమ్యంబగు బ్రహ్మవంశమున వా ♦ సింజెంది “యార్వేలవా
రేరాశించిరి” సంస్కృతాంధ్రములఁజే ♦ ర్మిం “గావ్యరత్నంబులన్”
ధీరస్ఫారమతిన్ రచించి, మహినెం ♦ తే, వారిలోఁజాలమీ
రారామించితి “రబ్బరాజు. హనుమం ♦ తామాత్యచూడామణీ!”

మ॥ అనఘా! తామురచించినట్టి మహనీ ♦ యంబౌప్రబంధంబు మా
నని ప్రేమంబునఁగాంచి నెమ్మది మ ♦ హానందంబునుబొంది తే
మనివర్ణింపఁగలాడ శైలియు, రసం, ♦ బౌబంధముల్, శబ్దగుం
భనముల్, మున్నగువానినెన్నవశమే ♦ భావింపమాబోంట్లకున్, 2

శా॥ నాళీకాక్షుపదారవింద భజనా • నందైకలోలుండు, స
త్యాలాపుండగు "కుంచెపూడి • నరసింహాచార్య"శిష్యుండు, స
చ్ఛీలుండైన "ఫకీరయాఖ్యుఁడు" గడున్ • శ్రేయంబు ధన్యత్వముం
హాళిం గాంచను "మీకృతిం" గొనుటచే • హర్షానుసంధానుఁడై 3

చ॥ ధరణిసుతావిభుండు, జిత • దైత్యవిభుండగు రామచంద్రుఁడా
తరణిజుఁబ్రోచినట్లుగస • దాక్ష్యపఁజూచుతఁ గూర్మిఁగాచుతన్
జరతరకీర్తియున్, సుతులు, • శ్రీయును, నాయువుఁ బాడి,పంటయున్
వరమతిఁగొసంగి బుధ • వత్సల! మిమ్మును, మీకృతీశ్వరున్. 4

క॥ మెప్పిడుమీకృతిఁగననా; కుప్పతిలినమోదమునన • నొసగితిమీ కే
నిప్పంచరత్నములమది; మెప్పుగఁగైకొనఁగవలయు • మిత్రమ! కూర్మిన్

ది10—2—1913 కిష్కింధపాలెము } ఇట్లు భవన్మిత్రుఁడు,
కొమ్మరాజు కోటయ్య
ఆంధ్రభాషాభిలాషి

15

సరస్వతీపత్త్రికాధిపతులును, పోలవరసంస్థానాధిపతులునునైన మహారాజశ్రీ బ్రహ్మశ్రీ కొచ్చెర్లకోట రామచంద్ర వెంకటకృష్ణారావుబహుదూరువారి యాస్థానవిద్వాంసులును, కింకవీంద్రఘటాపంచాననాది బిరుదాంచితులును, శతావధానులునైన, బ్రహ్మశ్రీ దివాకర తిరుపతి శాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు.

శ్రీసుగ్రీవపట్టాభిషేకము.

ఇది అబ్బరాజు హనుమంతరావుగారిచే రచింపఁబడినకావ్యము. నవలాశతకము, నాటకశతకము, అనిపించుకొనిన యీకాలమునఁ గావ్యకర్తలైయున్న స్వల్పసంఖ్యాకులలో వీరొకరు.

మీఁదనిర్దుష్టమనియు, సరసమైనదనియునే మాయభిప్రాయము. శైలిదెలియుటకై కొన్ని పద్యములిందు దాహృతములగుచున్నవి.

సరస్వతి
కాకినాడ
అక్టోబరు
191 } ఇట్లు
(దివాకర. తిరుపతిశాస్త్రి)
శతావధాని

ఉ॥ మూకలుచుట్టుఁగొల్వ నెల • పూవ్రుల తేనియలాని జుట్టుపు
ల్గీకలఁగట్టుపీవనల • నెంతయుపీవఘటాళి, తియ్యనై
దాకలపండ్లుదించుఁబువు • దండలఁదాల్చిముదబ్ధిఁదేలుచున్
మూకలుతోడుఁబ్రొద్దురహిఁ • బుచ్చుచునుండిరిశైలనందనా!

ద్వి. అ. 94

ఉ॥ పాయనుఁబల్కకెగవెలి • పాయను, బాళినిఁ గాంచకుంటిం
పాయనుఁబల్కవింతమలి • పాయను, నన్విరహాబ్ధిఁదేల్చుతె
ప్పాయను, మేరమీరుఁగోలి • పాయను నారతనాలమేవికు
ప్పాయను, మేలుఁగూర్పమిఁక • పాయనుపాయుటనేరుపాయనున్

ద్వి ఆ. 194

క॥ కమలాయతాక్షిసీతాం। మహావైభవముతో "నిమాంకన్యాంతు
భ్యమహంసంప్రదదే" యని। క్రమతం దాధారవోసె రామున
కెలమిన్ చ. ఆ. 68.

16

తెనాలినగరావాసులును, శతావధానాష్టావధానవిధానచాతురీధురీణులును, భీమేశ్వరపురాణాద్యనేకాంధ్ర కావ్యకర్తలునునైన బ్రహ్మశ్రీ ముదిగొండ చంద్రమౌళిశాస్త్రిగారు శ్రీ సుగ్రీవపట్టాభిషేక కృతివిమర్శన మొనర్చి

ఉ॥ కాలమతిక్రమించెనని • గాఢతరాదరణంబుఁదప్పక
నీ్మలలితప్రబంధపరి • నిష్ఠితసౌష్ఠవమారగించు "న
నోష్ఠలినన్గ్రహించిమృదు • లోజ్జ్వలముద్రితపుస్తకంబు నా
పాలికిఁబంపఁగోరెద, శు • భంబగు "మీకును" "గ్రంథభర్తకున్"
అనివ్రాయుచు ముద్రించిన పొత్తమంపిన మీఁదనిట్లు వ్రాయు
చున్నారు.

శా॥ శుద్ధాంధ్రప్రతిభావిభావితరసా • స్తోకప్రబంధాంబధి
శ్రద్ధాయుక్తముగా "నృగోదయముఁగా" • రామారఁగాఁజేసెసం
శుద్ధప్రక్రియగాన నీవసరసీ 'సు • గ్రీవపట్టాభిషే"
కోద్ధశ్రీకముకావ్యముంబిదపన • యోగ్యుండగున్ 2

ఆ॥ అబ్బరాజవంశ్యు • హనుమంతరాయని
కావ్యమురసిచూడఁ • గాముదంబు
సంస్కృతాంధ్రకావ్య • సాహిత్యసంతుల
కలరునితరు తెలుఁగ • రట్టిగీతి 3.

తెనాలి 18-2-13 } ఇట్లు విద్వద్విధేయుఁడు
శతావధాని ముదిగొండ చంద్రమౌళిశాస్త్రి

17

శ్రీమత్సుగ్రీవపట్టాభిషేకమను నీగ్రంథమైదాశ్వాసముల ప్రబంధము. ఈకృతికర్త జన్మభూమి వినుకొండతాలూకాలోని చిట్టాపురాగ్రహారము శివారు కొత్తపాలెము ప్రస్తుతమీయన రేపల్లెతాలూకా ఇల

వరమనుగ్రామమున నారంభవిద్యాశాలయందు ప్రధానోపాధ్యాయుఁడుగానున్నాఁడు. ఇక్కవి కౌండిన్యసగోత్రుఁడు. ఆర్వేలనియోగిశాఖాబ్రాహ్మణుఁడు. అబ్బరాజ్వంశోద్భవుఁడు. శేషయామాత్యపుత్రుఁడు హనుమంతరాయనామధేయుఁడు ముప్పదిసంవత్సరముల వయస్సుగలవాఁడు. చిన్ననాటనుండియుఁబాడేతుండును మాఘపురాణకృతికర్తయునగు జనకునిసన్నిధానమున విద్యాభ్యాస మొనర్చినాఁడు. నానావిధావధానకుశలుఁడు. చతుర్విధకవితానిర్వాహకుఁడు. పదునైదుసంవత్సరముల చిఱుతప్రాయముననే వాణీశతకము, హరిహరశతకము, నిరోష్ఠ్యపితృశతకము అనుశతకత్రయమును పదునెనిమిదవసంవత్సరమున అచ్చాంధ్రసర్గద్వయనిరోష్ఠ్యనృగచరిత్రమును కవికర్ణపేయమును ఇరువదియాఱవసంవత్సరమున నంబరీషచరిత్రంబును ఇరువదితొమ్మిదవసంవత్సరమున నీసుగ్రీవపట్టాభిషేకమును రచించియున్నాఁడు. వెండియుశంకరకృద లక్ష్మీనృసింహస్తోత్రమును మార్కండేయకృతశివస్తవాదులును ఆంధ్రీకరించియున్నాఁడు. ఇవియన్నియునముద్రితములే. వీనిలో నీసుగ్రీవపట్టాభిషేకము కృష్ణాతీరస్థకిష్కింధాపురవాసియు నవరకులసంభవుండునగు పకీరయాభిధానుఁడు కృతిపొందుటచే నియ్యదిశీఘ్రముగ ముద్రితమగుట తటస్థించినది. ఈకవికృతగ్రంథములలో నీగ్రంథమును ఇంతకుమున్నురచింపఁబడిన నృగచరిత్రమును కవికర్ణపేయమును అక్కడక్కడస్థాలీపులాకన్యాయముగ నేనుచూచితిని. ఈసుగ్రీవపట్టాభిషేకమైదుమాసములలో ముగింపఁబడినది. దీనికథాసూత్ర మాంధ్రవాల్మీకి

యని ఆంధ్రదేశమున వన్నెగాంచిన బ్రహ్మశ్రీ వావికొలను సుబ్బరావు కవి శిరోభూషణకృతాంధ్ర వాల్మీకిరామాయణ కథననుసరించి యల్లఁబడినది. ఇందుమనుచరిత్ర, వసుచరిత్ర, విజయవిలాసము, బిల్హణీయము, మున్నగు నుత్తమప్రౌఢ ప్రబంధపద్యసరముబురణించుపద్దెములనేకముచ్చటచ్చటఁగలవు. ఈకవికి అచ్చతెనుఁగునప్రౌఢముగను సరసముగను కబ్బముల్లు సామర్థ్యము బాగుగనుండినట్లిందలి కొన్ని పద్యములవలన తేటపడుచున్నది. ఈయనకవిత్వము జాతీయములతోను, లోకోక్తులతోను, శబ్దార్థాలంకారములతోను గూడుకొని అక్కడక్కడనల్లికబిగింజెడగొట్టు జల్లిపదములఁగల్గియు మధురముగనేయున్నట్టు కన్పట్టుచున్నది. ఈయనకవిత్వధార నిరర్గళప్రచారముకలదై వెలయుచున్నది. పాకముపరిపక్వగోస్తనీఫలపాకమని చెప్పనొప్పుగ్రంథవాముూలాగ్రముఁదిలకించినవారియ్యెడసరసముగ నున్నదని తలతురని నాయభిప్రాయము. రసగ్రహణపారీణులిందలిగుణములమాత్రము గ్రహించి ఈబాలకవికి ప్రోత్సాహముకలిగింతురుగాక. ఈశ్వరుఁడిక్కవికి ఆయురారోగ్యైశ్వర్యాదుల నొసంగుఁగాక

ఇట్లు

తెనాలి }
24—4—13 }

ఆంధ్రభాషాభిమాని
కొండముది శ్రీరాములు
ప్లీడరు

18

శ్రీశ్రీనివాసో విజయతే

గుంటూరు
2—3—13

మహారాజరాజశ్రీ అబ్బరాజు హనుమంతరావు పంతులుగారి సముఖమునకు పక్కి వేంకటసుబ్బారావు నమస్కారములు నాచిరమి

త్రులలో నొకరగు తమరు "సుగ్రీవపట్టాభిషేకమను" గ్రంథరాజము నొండు రచించి యాంధ్రప్రపంచమునకు మేలొనగూర్చి నందుకు తమరు వందనీయులు స్థాలీపులాకన్యాయముగ నక్కడక్కడ తమవలన వినగలిగినందుకుఁ జాలగసంతిసించితిని, హృద్యపద్యగద్యంబులు నవనవ్యంబులై యొప్పారుచున్నవి. భాషాభిమానులందరు దమకు నిట్టి ప్రబంధములు మఱికొన్ని రచించుటకు దగిన ప్రోత్సాహ మొసంగుదురుగాక.

ఇట్లు

భవన్మిత్రుఁడు.

పక్కి వేంకటసుబ్బారావు.

Bathina Venkaiah Naidu, Kollur, Tenali Taluq, writes as follows:—I have gone carefully through the pages of your poetical works Sugreeva Pattabhishekam. And I find it is a great plearure to congratulate my friend Astavadhani, A. Hanumantha Rao, the author. I find this book well written And I have no doubt to call his name as "Kavi Rathnam" I would like that every Telugu—knowing man should have a copy of this good book with many thanks.

KOLLUR, }
8th February 1913. }

Yours truly,
B. VENKAIAH NAIDU

శ్రీరస్తు.

శ్రీసీతారామాయనమః

శ్రీమత్సుగ్రీవపట్టాభిషేకము

హనుమత్కవీయము.

(ప్రథమాశ్వాసము.)

(ఇష్టదేవతాస్తుతి.)

శా॥ శ్రీముక్తిప్రదయైన కృష్ణదరిఁగి ♦ ష్కింధాపురంబాదు సీ
తాముగ్ధాంగనతోడఁగూడి నిజభ ♦ క్తవ్రాతముం బ్రోచు శ్రీ
రాముం డర్మిలి, "నెల్లగడ్డకులపా ♦ రావార రాకాసుధా
ధాముం డైనపకీరయాహ్వాయు"నితాం ♦ తశ్రీయుతుం జేయుతన్॥ 1

సీ॥ మున్ను గాంసవనోర్వి ♦ మును లెన్నఁబాలించి
వెనుక సర్వాంసహాఁ ♦ బెసచినాఁడు
మున్ను గాఁ గౌతమ ♦ మునినహల్యనుగూర్చి
యటు వెన్కనన్ను బెం ♦ ప్లాడినాఁడు
మున్ను గానభిషేక ♦ మునుగూర్చిరవిపట్టి
కపలఁ దానభిషేక ♦ మందినాఁడు
మున్ను గా భక్తుల ♦ మురిపెమ్ముతోఁ గాచి
పిదప బాంధవపాళిఁ ♦ బెంచినాఁడు
తే॥ గీ॥ రమణుఁడనితానుగూడఁ మో ♦ దమున మేటి
గుణులయినభక్తులకుఁ గల్మిఁ ♦ గూర్చుబోటి
ధర్మగుణమణిపేటి, సీ ♦ తావధూటి
కోటయపకీరయకుసిరుల్ ♦ గూర్చుధాటి॥ 2

క॥ శంకరుండు, భక్తచిత్తవ
శంకరుఁడు శివంకరుండు ♦ సకలాంహోహానా

శంకరుఁడు, దానవైర్యవ
శంకరుఁడు కృతీశ్వరునకు ♦ శంకరుఁడగుతన్ 3

ఉ॥ తెల్లనివేల్పుటగ్గఁజెలి, ♦ తెల్లని తొయ్యలికన్న పెండ్ల, మా
తెల్లనివాక్రకర్ సవతి, ♦ తెల్లనితత్తడినెక్కుదంట, యా
నల్లనివేల్పుచెల్లె, లల ♦ నల్లనిమబ్బులయబ్బగెబ్బబల్
నల్లనిమైగలట్టిలల ♦ నామణి, పేర్మిఁ గృతీశుఁగాచుతన్॥ 4

మ॥ పొలయల్కం జెలిమాఱుమోమిడఁగ న ♦ ప్పూవుబోఁడివక్త్రాదులం
గలయంబోల్చికథన్ రచించి, నెఱిదొ ♦ ల్కం జిల్కకుంబల్కి, యా
చెలియన్నేర్పుమెయిందగన్ సుముఖుఁగాఁ ♦ జేయంగఁ జాల్నల్వశ్రీ
లోలయంగోటయనందనాగ్రణిమహా ♦ యుశ్రీయుతుం జేయుతన్॥ 5

మ॥ తనయా! నీసతిపొత్తుగాదిఁకను వి ♦ ద్యల్ గూర్తునేనంచుఁదా
ననయంబుం, దలవాకిటన్నిలచు రా ♦ యత్తింటికోడల్ గదా
యన జాణా! పొరుగింటనుండఁగను లే ♦ దంచత్తయొగ్గించు, నా
వనజాతాసనురాణి, వాణి, గృతిరా ♦ డ్వ్యాక్ధానముం జేరుతన్॥ 6

ఉ॥ పండితకీర్తనీయుఁడు, ప్రబ ♦ భాకరతేజుఁడు, నగ్రపూజ్యుఁడున్
ఖండితవిఘ్నసంచయుఁ, డ ♦ ఖండపటిష్ఠుఁడు వేదవేద్యుఁడున్
మండిత విక్రముండును, స ♦ మస్తకళాధిపుఁడుం, గణేశుఁడా
చండితసూభవుం డెపుడు ♦ చక్కతమత్కవితాంతరాయముల్॥ 7

శా॥ రాముండిచ్చినయుంగరంబుఁ గొని, సం ♦ ద్రంబున్ వెసందాటి, సీ
తాముగ్ధాంగనఁ గాంచి దానిసిడిత ♦ ద్దైత్యేంద్రుద్రోహాలన్ మహో
ద్దాముం డైచరియించి, తద్రమణివా ♦ ర్తం బ్రేమతోఁ బల్కి, శ్రీ
రామున్ మోదపయోధిఁ దేల్చిన ఘనుం ♦ బ్రార్థింతు నశ్రాంతమున్॥ 8

సంస్కృతకవిస్తుతి.

సీ॥ శ్రీరామచంద్ర చా ♦ రిత్రమ్ముఁ దొలుదొల్తఁ
ప్రౌఢిమైనుడివెనే ♦ పండితుండు

స్త్రీ, శూద్రజనులుద ♦ రింప, బంచమవేద
మగుభారతముఁ బల్కె ♦ నపుడెవండు
కవిబృందములఁ జేర్చి ♦ కావ్యంబులల్లించి
దేవభాషకు వన్నెఁ ♦ దెచ్చె నెవఁడు
కాళీప్రసాదంబుఁ ♦ గాంచి, మోదించి
సం, స్కృతమునకుఁ మెఱుంగు ♦ నిడియె నెవఁడు
తే॥గీ॥ అట్టిపుట్టఁ బుట్టినకవి ♦ పట్టభద్రు
సత్యవతితొలిచూలైన ♦ సత్యముద్రు
రసికజనముఖ్య శ్రీభోజ ♦ రాజచంద్రు
కాళిదాసునిఁ గొల్తు వి ♦ ఖ్యాతసాంద్రు॥ 9

ఆంధ్రకవిస్తుతి.

సీ॥ నవకవిత్వముఁ గూర్తు ♦ నన్నయ్యనన్నయ్య
బృథులవశీకృత ♦ భీముభీము
ధీరుం ఘనసన్నయ్యో ♦ దిక్కన్న తిక్కన్న
సూరికదంబక ♦ సోముసోము
వరకాంతినిర్జిత ♦ భాస్కరుభాస్కరు
ముద్దుకైతవలఁపు ♦ మొల్లమొల్ల
వరబుద్ధిదైవత ♦ వరమంత్రి యెఱ్ఱమంత్రి
బుధనుతకవిరాజు ♦ పోతరాజు
సేవాభితోషిత ♦ శ్రీనాథు శ్రీనాథు
మహితసత్కవిముఖ్యు ♦ మల్లనాఖ్యుఁ
బేర్కొన్నకైతనుఁ ♦ బెద్దన్న పెద్దన్న
హృదయసంస్థితరాము ♦ కృష్ణుకృష్ణు
ఆ॥ తే॥ మహితహృదయసంగ ♦ మంగాంబవెంగాంబ
ధృతివినిర్జితకవి ♦ తిమ్మసుకవి
విబుధులెన్నఁ దెలుగు ♦ వెలగన్న తెలగన్న
మఱిదలంతు నేను ♦ వదలకెంతు॥ 10

వర్తమానకవిస్తుతి.

తే॥ గుణసముద్రుల వావిలి ♦ కొలనుసుబ్బ
రాయ, కొక్కొండ వేంకట ♦ రత్నశర్మ
దాసు శ్రీరామపండిత ♦ దండికవులఁ
గందుకూరి వీరేశలిం ♦ గమ్ముఁ గొల్తు॥ 11
తే॥ పరుసఁ దిరుపతి వేంకటే ♦ శ్వరులఁ గొలచి
కొప్పరపుసోదరకవులఁ ♦ గోర్కిఁ దలచి
గొలుతు ముదిగొండ, ములుకుట్ల ♦ కులజులైన
చంద్రమౌళి, వేంకటకృష్ణ ♦ శాస్త్రిలను॥ 12

గురుస్తుతి.

ఉ॥ శ్రీకరు, నబ్బరాజకుల ♦ సింధుసుధాకరుఁ గీర్తిదుగ్ధర
త్నాకరు, శేషయాహ్వయు, గు♦ణాకరు, మాఘపురాణసత్తమాం
ధ్రీకరణప్రలబ్ధయశు ♦ శ్రీవరసేవకు, బుద్ధిశేషడ
ర్వీకరు, మద్గురూత్తముని ♦ హృత్కమలంబున నెంతు నర్మిలిన్॥ 13

భావికవిస్తుతి.

క॥ శ్రీమంతుల సకలగుణ
శ్రీమంతుల శాంతియుతులఁ ♦ జిరతరకవితా
శ్రీమంతులఁ దతమేధా
శ్రీమంతుల భావికవులఁ ♦ జెలువుగఁ దలఁతున్॥ 14

కుకవిప్రశంస

క॥ ఏకవులు నచ్చఁ బల్కిన
నూకొనజాల కెదశంక ♦ లొందెద రెపుడా
కాకవుల మత్కృతపుఁ గృతి
జేకొనకుండంగఁ బత్తిఁ ♦ జేజే సేతున్॥ 15

ప్రాజ్ఞులకొకవిజ్ఞాపనము.

క॥ నెరసులు దొరలక యుండఁగ
సరసులు మెచ్చంగఁ గవిత ♦ సాధింపఁగఁ జాల్

సరసులగువారలఘుకఁగ
నెరసులుగలనాకవిత గ ♦ ణింపఁగనేలా! 17

ఉ॥ సూరిజనమ్ముమత్కవితఁ ♦ జూచిగుణమ్ముఁగ్రహించిమెచ్చి లోఁ
గూరిమిఁజెందఁజాలరొకొ ♦ కొందఱుజూచిగొణంగినంతనే
యెరచియింపకుండుటెటు ♦ లిందఱుమెచ్చఁగఁజేయనేనకా
దారయఁబ్రహ్మకైనఁదర ♦ మా! బుధులిద్దియెఱుంగకుందురా! ॥17

మిత్రప్రశంస.

శా॥ శ్రీమంగాంబకు సుబ్బరాయునకుఁ బేర్మింగూర్చు పుత్రుండు, ధీ
శ్రీమంతుం,డలకొమ్మరాజజనన ♦ క్షీరాబ్ధిచంద్రుండు నా
శ్రీమత్కోటయమంత్రి నెన్నఁదగదే ♦ చెన్నారమన్మిత్రు, నీ
శ్రీమత్కావ్యసతీసుఁజూపిన కృపా ♦ సింధుం, బుధశ్రేష్ఠునిన్॥ 18

స్వకీయవంశాభివర్ణనము.

సీ॥ సిరిదారపాక్కలి ♦ చెందమ్మిపూబెట్టె
నలుమోములుఁగల ♦ నలువపుట్టె
గడకవానికొలానఁ ♦ గౌండిన్యుఁడొకఁడుపుట్టె
నతనిసంతిలపైని ♦ నలమెనట్టె
యాదారువేలవా ♦ రనుకుదురొకఁడుపుట్టె
నందబ్జరాజువా ♦ రలరిరట్టె
యకొల్లమ్మన వెంక ♦ యయనుమంతిరిపుట్టె
నహినాగొనాల్రత ♦ నాలపెట్టె
తే॥ కోరిశేషయ్యయనువానిఁ ♦ గొమరుఁగాంచె
నతఁడు జెనుపాపరావిద్దె ♦ యందుమించె
నిక్కమున, నాహరిశ్చంద్రుఁ ♦ డెక్కణంచెఁ
గైతఁదొలివేలుపులయొజ్జ ♦ గండడంచె॥ 19
క॥ అవ్వలఁఠియు నరసమ్మను
జవ్వనిఁగేల్వట్టికాంచెఁ ♦ జక్కఁగొమరులన్

ముప్వురఁ, జెరవేలుపుమును
ముప్వురువేలుపులగాంచు ♦ పొలుపుననెంతేన్॥ 20
వ॥ వారలెవ్వరంటేని. 21
ఉ॥ ప్రెగ్గడమానికమ్ములగు ♦ వెంకయ, నర్సయ, కేశవుల్ కడుం
బగ్గెగలారు, విద్దియల ♦ బమ్మనుమీరఁగలారు, జిందుతాల్
నిగ్గులమీరుగీరితిని ♦ నేలను మించినవారు. వారిలో
నిగ్గుగఁబొల్చె, నర్సయకొ ♦ నెం,జెలిగాఁగనునెమ్మినమ్మకన్॥ 22
క॥ పుట్టినచోటికి, మఱియు
న్మెట్టినచోటికి, నసమ్ము ♦ నిండుగఁదెచ్చెం
జట్టన, నన్నా! గొనముల,
పుట్టననమ్మక్క వెలసెఁ ♦ బొలఁతుకలందున్॥ 23
ఉ॥ ఆమెలనాగయందు, నర ♦ సయ్యయునైదుగురంగొమాళ్లఁ, దా
మేమెడమేగ్గొనమ్ములకు ♦ నిక్కలనందగువారి, వేల్పుజె
ట్లోయన మేలిగీరితిని ♦ నెంప్పినవారిని, విద్దెఁగట్టువిల్
గాయనిమోముల్లోయనఁగఁ ♦ గ్రాలెడువారినిగాంచె నెంతయేన్॥ 24
వ. ఆప్రెగ్గడమానికంబులెవ్వరంటేని. 25
చ॥ వెడవిలుతుద్దిసుబ్బయయు ♦ వెంకయ, శేషయ,రామకృష్ణులి
వ్వడువుననుండఁగా మొదటి ♦ వారిరువుర్గడనాఁడువోయి, ర
ష్పుడు బెగడందియుం,డిటపు ♦ వోయియుఁ శేషయరాములిర్వురెం
దుడుగనిచెల్మిమైమెలఁగు ♦ చుండిరి విద్దెయుబుద్ధిగ్రాలఁగాన్॥ 26
వ. ఆయిరువురందు. 27
ఆ॥ కొర్కిభట్టరాజు ♦ గొవిందవేంకట
రాయలకునుదోడు ♦ నైయెసంగు
లచ్చమందగన్నె ♦ లంతఁగారామయ్య
గని "నృసింహరావుఁ" ♦ గాంచిమించె॥ 28
క॥ వారలశేషాచలమెం
తేరహిఁపుట్టఁగనులకుఁ ♦ దెలుగున్గ్రవాసెం

వీరుగ "మాఘపురాణముఁ"
జేరఁగ నారాయణునకుఁ ♦ జెన్నుగు బత్తిన్॥ 29

సీ॥ నెరకయినెల బొగ్గ ♦ వరపు సుబ్బయకు
సీతమ్మకర్మిలి ♦ జేర్చఁబుట్టి
రహిని శ్రీరామశ ♦ ర్మకు రంగయకుఁ బాప
హరికృష్ణులకుఁ దో ♦ డగుచుఁ బుట్టి
చెలువార వెంకమ్మ ♦ శేషమ్మ, రాజ్యల
క్ష్మీ మహాలక్ష్ముల ♦ కెలన మెట్టి
నెమ్మినివిద్దియ ♦ నేర్చి తెలివికల్మి
వెరవరిమైతొలి ♦ వేల్పుఁ బెట్టి
ఆ॥ వె॥ నెమ్మనమునఁ గాంచు ♦ నెలఁతుక మంగమ్మఁ
జెట్టఁ బట్టఁ గూర్మి ♦ శేషయకయి
వెనుకను "మునిమాక ♦ హనుమ" నెనరునన్
విని "హనుమంతరావు" గాంచె॥ 30

ఉ॥ తీరయినట్టికల్మిఁ గడి ♦ దేరిన దా వినుకొండసీమపై
పూరునఁ బెద్దతల్లికడఁ ♦ బుట్టితి, నంతట గ్రొత్తపాలె మొ
ప్పారఁగఁ జేరి పెద్దనయి ♦ యవ్వలఁ జక్కని "దోనెపూడి" కిం
పారఁగవచ్చి యొజ్జనయి ♦ పాపలవిద్దెలదేర్చి తెంతయున్॥ 31

క॥ ఆకుప్పమునఁ గలారలు
నాకూరకఁ గూర్చు మేలు ♦ నాగుటడయజేన్
వాకొన నేరఁడనంగా
నాకుం దరమా సగ్రద్ద ♦ సంబలుకంగాన్॥ 32

స్వకృతపూర్వగ్రంథపట్టిక.

సీ॥ కొమరుప్రాయము మేనఁ ♦ గునిసియాడెడునాఁడు
నెఱిబల్కినాఁడవా ♦ ణీశతకము
మునిమునిమీసమ్ము ♦ మొలక లెత్తెడునాఁడు
సృజియించితి నిరోష్ఠ్య ♦ నృగచరితము

కన్నెప్రాయఁపుఁ జెలి ♦ కాండ్రఁ దిరుగునాఁడు
నలకవికర్ణపే ♦ యమునుడివితి
మదిబత్తియొక్కింత ♦ పొదలుచుండిననాఁడు
వ్రాసితినే శ్రీనృ ♦ కేసరినుతి
తే॥ వెండియంబరీషచరిత్ర ♦ పితృశతక, మ్మృ
కంఘునందనస్తోత్రముల్ ♦ గల్పనమ్ము
సలిపినాఁడ రమానాథ ♦ సత్కృపా వి
శేషమున సత్కవికృపా వి ♦ శేషమునను॥ 33

వ॥ అనియిష్టదేవతానమస్కారంబును, సుకవిజనపురస్కారంబును, కుకవిజనతిరస్కారంబును, గావించి, సుకవిజనానుమోదంబైన కావ్యంబొండు రచియింపఁదలంచి, మోదంబునమించి, సమస్తభక్తజనాధీనుండైన విరించి గురు నెదనెంచుచున్నంత. 34

కృతిప్రశంస ద్వ్యర్థి.

సీ॥ గొప్పగోత్రంబునఁ ♦ గులవర్ధనియటంచు
సహజాతలెల్లమె ♦ చ్చఁగఁ బుట్టి
తండ్రియైన స్వగోత్ర ♦ తల్లజుముందటఁ
మేలిజాడల మెల్ల ♦ మెల్ల మెట్టి
ఘనతరులను జేర ♦ జననివ్రేళులనుండి
చెదఱిగుణార్థులఁ ♦ జెట్టబట్టి
నటదూర్మికాకంక ♦ ణాదుల క్రొమ్మెఱుం
గులు గ్రాలఁగాఁ జాలఁ ♦ గొనబు దట్టి
తే॥ కాశపుష్పాఢ్య వేణికా ♦ గరిమతోడఁ
బ్రబలతరతుంగభద్రాళి ♦ పదవితోడ
నెమ్మనవ్యక్తమధుర స్వ ♦ నమ్ముతోడఁ
బొలుచు గృష్ణానదియుఁ గృష్ణ ♦ కులుకుతోడ॥ 35

స్రగ్విణి. నెమ్మిపించెమ్ముల ♦ న్నెమ్మిఁగట్టణ్ముటం
చెమ్మగుల్కంగఁ బొం ♦ ట్లివ్వఁగాఁ గొంచొగి

నమ్ములోఁజెల్లులో • న్డాగుడున్నా తల
బ్రహ్మగానాడుచుం • గ్రాలుచెంతేఁదగన్ 36

ఉ॥ క్రుంకుచుఁదప్పకారునటు • గ్రోలుచునుండెడువారిపాపముల్
కొంకకయింతలేకఁదుప • కొంచును మోక్షమునిచ్చుచుంజగా
సంకులతోడనాశుగతి • సంద్రముఁజేరెడు కృష్ణవేడ్కమై
నింకొకధాతయేనియొక • యించుకయేనిదఁగంబెయెన్నఁగన్॥ 37

వ॥ అట్టికృష్ణానదీలలామమ్మునకుఁ గృష్ణవేణికి నడుమనొప్పారి తెలిదీవిపాలుపుదీటుచు సకలసంపదలఁ దులదూఁగు పెనుదీవియందు.

ఉ॥ ఎయ్యదిసంపదాన్వితము • నెయ్యదిసజ్జనవాసయోగ్యమిం
కెయ్యదిసత్యభాషణుల • కిల్లిక నెయ్యది పున్నెఁపుంగొట
రెయ్యదిస్తోత్రపాత్రము, మ • ఱెయ్యదిసుందరమందిరాంచితం
బెయ్యదిశోభనోజ్వల, మ • దెయ్యదిపట్టణరాజమెన్నఁగన్॥ 39

సీ॥ ఏవీటికిని జెంత • నెల్లసంపదలతో
దీపించుఁజల్లప • ల్లీపురంబు
నేవీటికినిదాపు • లోవెలుంగొందుఁశ్రీ
కాకుళేశస్థశ్రీ • కాకుళంబు
నేవీటికినిబ్రక్క • శేవమీఱునుమహా
శ్రీమించుశ్వేతపు • రీవరంబు
నేవీటికినివెన్క • శేవిఁగుల్కునుసోమ
లింగస్థకోటి ప • ల్లీపురంబు
తే॥ నేపురివిరించి, భార్గవా • హీనకటక
మిత్ర, హలపాణ, విజిత భూ • మీసుపర్వ
రాజ, వైశ్య, శూద్రజనాళిఁ • గ్రాలుచుండు
నెసఁగనిలనట్టికిష్కింధ • నెన్నవశమె॥ 40

క॥ మఱియుగుణాఢ్యులు సరసులు
నెఱినెఱఁగినవారు సకల • నీతికుశలు లం

దఱఘనులు నచటిపాలులు
తెఱఁగంటులమొజ్జయుద్ది • తెలివిని నెంతేన్॥ 41
క॥ పరమాదరణులు బంధుర
తరగుణవంతులు నమోఘ • ధైర్యస్వాంతుల్
శరణాగతరక్షణు లా
ర్యరతులు ధర్మగుణలక్ష్మిఁ • గ్రాలుదురు నృపుల్॥ 42
క॥ శ్రీదగినకన్యకాంబా
పాదసరోజమధుపాన • పరభృంగతతుల్
భూదైవతప్రియులు త
చ్ఛ్రీదయితోరుజులు నెన్న • జెల్లదె వారిన్॥ 43
క॥ హలసంపదాన్వితులు మం
జులవిద్యాసంపదులు య • శోధనవంతుల్
వలతులు ధరణీసురప
త్తులు నచ్చటికమ్మవారు • కోవిదులెందున్॥ 44
క॥ శ్రీవృద్ధి సకలనీతిక
లావృద్ధిని సస్యవృద్ధిఁ • లక్ష్మీవృద్ధిన్
గోవృద్ధిఁబుణ్యవృద్ధి సు
ధీవృద్ధినిఁదత్పురమ్ము • దెలివింగాంచెన్॥ 45
వ॥ అట్టిపురవరంబునందు. 46
ఉ॥ శ్రీమహితైల్లగడ్డకుల • సింధుసుధాకరుఁడచ్ఛకీర్తియు
క్తామలకమ్మవంశభవుఁ • డాయతభోగసురేశుఁ డర్థిసు
త్రామనగంబు, బుద్ధిసుర • రాట్సచివుండు "పకీరయాఖ్యుఁ" డెం
తేమహిమాన్వితుండగుచు • నిచ్చలుఁగ్రాలుఁగవీంద్రులెన్నఁగన్॥
చ॥ వెలఁగలమేలుదూలములఁ • బెన్మకరమ్ములఁబూవుదీవలం
బలముగఁ జెక్కినట్టిపెను • ద్వారపునిల్వులలచ్చిపట్టెలం
బొలుపుగవారిసీసుఁగడు • బూసిమెఱుంగిడినట్టితల్పులం
గెలఁకులఁగాంతిఁగ్రాలుకిటి • కీలఁజెలంగిన పెద్దమేడలోన్॥ 47

ఉ॥ మేలిమిగవ్వసున్నమున ♦ మిన్నగనంతటఁ బాలగచ్చొగిం
గ్రాలఁగఁ జేసి, చూరులజ ♦ గాజిగితీగలఁ జిల్కలంచలం
జాలఁగఁ దీర్చి, చిత్రపట ♦ జాలములారవివర్మవ్రాసిన
ద్దాలనునింపినట్టిగదిఁ ♦ దండిగ సేఁప్లుగులోఁబులొప్పఁగన్ ॥ 48

మత్తకోకిల॥ చాలుగంగురిచీలు, బల్లలు ♦ జాలగ్రాలఁగఁ జాలు బెం
చీలు మేల్చిలుచాపలందవుఁ ♦ జేలలందగుచాందనీల్
క్రాలుచుండఁగఁ బందుగుల్, చెలి ♦ కాండ్రు బిన్నలుపెద్దలున్
బాలుదీరఁగఁ జుట్టునుంగడు ♦ బాగుమీరఁగఁ గొల్వులోన్॥ 49

తోటకము॥ వ్యవహారఁపుఁజిక్కులు ♦ బాపికొనం
దవులందనుగావులు ♦ ధర్మముమై
జెవివించునునేర్పున ♦ జెప్పిరహిం
గవులందగుమన్ననఁ ♦ గాంచుచొగిన్॥ 50

శా॥ పౌరాణీకులుసర్వధర్మములు దె ♦ ల్పన్వ్యాంచుఁదానిట్లనుం
గారాబంపుసకుంగొడాలికులు వెం ♦ కట్రత్నముంగాంచి జె
న్నారంగాఁ జెలకాడ! ధాత్రిసతసం ♦ తానమ్ములందేదితే
జారంజాలడినమ్ములుంచనో వచిం ♦ చండర్లిన్ న్నాపుడున్॥ 51

మ॥ అపుడావెంకటరత్నమిట్లనుబకీ ♦ రాఖ్యా! వినుం డందఱున్
విపులస్వాంతుఁడు నీతికోవిదుఁడు, బృ ♦ థ్వీదేవరత్నంబు శాం
తిపరుండార్యుఁడు కోటయాహ్వయుఁడు న ♦ ర్ధిందెల్పఁగల్డన్న న
ప్డపకీరయ్యయు వారిఁగాంచి, కృపదీ ♦ ర్పుండీరుసందేహమున్॥ 52

మ॥ అనివేడంగరుణించివారు వినుఁడ ♦ య్యా! మీరునాసక్తితో
డను, సంతానములేడిటం గృహసుఖం ♦ డంబైనసత్కీర్తినిం
బెనుచుం, జేరునునుండు, నట్లొసరుపం ♦ బెంపెక్కరోభూపతుల్
వినుచుండంగను లేదొకోమనమును ♦ ర్వింబెద్దలిట్లాడఁగన్॥ 53

చ॥ అని, మనమింతకున్మునుపు ♦ నన్కొనుచుండఁగఁ లేదొ, "దోనెపూ
డిని" "హనుమంతరాయకవి,, ♦ కవిఁగవిత్వముజెప్పఁగల్గునిం

కనునవధానముంజలుప ♦ గల్గునటం, చలవారిఁబిల్వఁగ
న్బనుపఁగరాదొయొక్క కృతి ♦ వాటముగాఁగొనరాదొనాపుడున్॥

సీ॥ శ్రీహరిపదకంజ ♦ సేవకుండగువాని
షట్సహస్రసమాఖ్య ♦ శాఖవానిఁ
పరుతరకౌండిన్య ♦ గోత్రజుండగువాని
నచ్చాంధ్రకవివరుం ♦ డైనవాని
దతచతుర్విధకవి ♦ త్వకుశలుండగువాని
నార్యానురంజనుం ♦ డైనవానిఁ
మునువినుకొండ సీ ♦ మనువసించినవాని
నటద్రోణపురినిల్పి ♦ నట్టివానిఁ
తే॥ మాఘమాహాత్మ్యకృతికర్త ♦ మంగభర్త
యైనశేషాచలాత్మజుం ♦ డైనవానిఁ
రాజిత "నిరోష్ఠ్య నృగచరి ♦ త్రకృతికర్త,,
నబ్బరాడ్డనుమంతగా ♦ వనెడువాని॥ 55

మ॥ అపుడే నన్బిలపింపఁగాఁ బనిచి నె ♦ య్యంబారఁ దోడ్కొంచుఁ బో
యి, పకీరాఖ్యుఁడు, స్వగృహంబునను న ♦ న్నింపారఁ బూజించిమీ
విపులంపుంగవితామహత్వమునునే ♦ వింటిం గడుంగా భవ
న్నిపుణత్వంబు నెఱుంగుదున్మముగృపం ♦ దీవించిమన్నించుచున్॥ 56

క॥ కృతిపతినిఁ జేయుఁడంచని యతిముదముననందఱెదుర ♦ నవనీతనయా
పతి సేవలఁదగుతనకై జతజోడించికడుబత్తిఁ ♦ జయ్యనఁ బలికెన్॥ 57

వ॥ అనియిట్లుపల్కి కర్పూరతాంబూల జాంబూనదాంబరాభరణాదు లొసంగి సబహుమానంబుగ బహూకరించి రామాయణకథాంతర్గతంబగు "సుగ్రీవపట్టాభిషేకమ్ము,, సవిస్తరమ్ముగఁగావించి తద్గ్రంథంబునకుఁ దన్నుఁ గృతినాథుంగాఁ జేయవలయుననిపలుకుటయు నేనును నపరిమితానంద కందళిత హృదయారవిందుండనై సంతసంబున నట్లకాకయని మేతత్కృతినాయకరత్నంబయిన యేల్లగడ్డ పకీరయా

భిధాను కమ్మకులప్రధాను వంశానుచరితం బభివర్ణింపందలంచితి
నదియెట్టిదనిన 58

* కృతిపతివంశాభివర్ణనము. *

క॥ శ్రీమజ్జలజజశివము ఖ్యామరచయసేవ్య,మనఘ♦మమలమునివర
స్తోమధ్యేయంబఖిల క్షేమంకర, "మచ్యుతాంఘ్రి"♦శివకరమెందున్॥
క॥ తత్పదకంజాతమున వి యత్పథ గామియగుగంగ ♦ కనుజులగుచుశుం
భత్పథవర్తులు తద్విలసత్పదరతులైనశూద్ర ♦ సంతతివొడమెన్॥ 60
వ॥ తచ్ఛూద్రసంతాన సంతానవృక్షంబంత శాఖోపశాఖాన్వితంబై
ప్రాలుచుండు, నందు-హారమధ్యనాయకరత్నంబుబోనికమ్మవంశంబు
పెంపుమీరుచుండు. 61
సీ॥ ఇమ్మహినెల్లవం ♦ శమ్ములకైకమ
త్యమ్మమైఁదగువారు ♦ కమ్మవారు
సమ్మతినెంతకా ♦ ర్యమ్మెనఁజల్పంగఁ
గ్రమ్మఁగాఁగలవారు ♦ కమ్మవారు
బమ్మతామరకంటి♦కొమ్మలకిక్కలౌ
యిమ్ములఁదగువారు♦కమ్మవారు
,నెమ్మమైనర్థిబృం ♦దమ్ములుప్పొంగవి
త్తమ్ములనిడువారు♦కమ్మవారు॥
తే॥ దొమ్మిఁగెల్వంగఁ గలవారు♦ కమ్మవారు
నెమ్మదినెనరుగలవారు ♦ కమ్మవారు
తమ్మికంటిబత్తిఁ గలారు ♦ కమ్మవారు
నెమ్మలంగ్రాలఁగలవారు ♦కమ్మవారు॥ 62
శా॥ అందుంబొల్తురు నేల్లిగడ్డకులులా ♦ ర్యస్తోత్రపాత్రైకకీ
ర్త్యందుల్ దూగుచుసంపదాన్వితులు ♦ సుస్థేమాభిరాముల్ కృపా
సింధుల్,బాధురవిక్రమోజ్వలులు,నీ ♦ క్షీణప్రభావాఢ్యు, లా
ర్యేందుల్ భోగసురేంద్రులచ్యుతపదా♦బ్జేందిందిరశ్రేష్ఠులై॥ 68

తే॥ శ్రీమదెల్లిగడ్డాన్వయ ♦ క్షీరజలధి
పూర్ణిమాచంద్రుఁడైచాల ♦ పొలుపుఁగాంచెఁ
దానుగంగాధరాఖ్యుండు ♦ మానుగాను
క్షీరవారాశిశశివుట్టి♦ చెలఁగినట్టు॥ 64

శా॥ శ్రీగంగాధరపాదపద్మయుగళీ♦ సేవానుకూలుండు, వి
ద్యాగంభీరకవిప్రియుండు, విమతా♦హంకారహారుండు, క
ల్పాగశ్రేష్ఠసమానదానచణుఁడు ♦ ద్యత్కీర్తివిస్తారుఁడై
శ్రీగంగాధరుఁడొప్పెఁజాలమహాల♦క్ష్మీభాసితార్థాంగుఁడై॥ 65

క॥ ఆజంపతులుపకీరయ
నాజనుపేరుఁగలకమ్మ♦నాయకుఁగనిరా
శ్రీజలజాక్షుఁడుమున్నల
శ్రీజలజాంబకునిఁగన్న ♦ చెలువున నెంతే॥ 66

చ॥ అతనిగుణమ్ములెన్నఁదర♦ మా! పర మాదరమానసుండు; దో
షితనిజబాంధవుండు గుణ♦సింధువు,సింధువువిక్రముండు, బో
షితశ్రితబృందుఁడాఘనుఁడు ♦ శేషశయానుఁడులక్ష్మిఁబోలెనం
చితమతిలక్ష్మిఁబెండ్లియయి♦చేర్చెయశోధనమెంతయేనియున్॥ 67

ఉ॥ అంతపకీరయాహ్వయుఁడు♦నాత్మసతీమణిలక్ష్మియందున
త్యంతముదంబునన్మహిత♦ధార్మికవంతులశౌర్యవంతులం
గంతుసురూపధారులన♦ఖండ చరిత్రులనాజిధారిణీ
కాంతుఁడువొలెనందనులఁ ♦ గాంచెనునల్వురఁజుట్టలెన్నఁగన్ 68
వ॥ అక్కుమారరత్నంబులెవ్వరనిన. 69

సీ॥ గణనీయగుణమణి ♦ గణవినిర్జితనదీ
గణనాయకుఁడు కులా ♦ గ్రణిగణయ్య
దీనసంతానసం ♦ తానభూజముదాన
కానీనుఁడెన్నంగ ♦ జానకయ్య

సరసజ్జనమాన్య • వరగుణాభరణుండు
స్మరసమానుఁడు నర • సయ్యయార్య
వినుతమహాపుణ్య • ధనుఁడు బహుళదాన
చణుఁడలఘుండు నెం • చ హనుమయ్య
తే॥ యన్నలువురందు హనుమయ్య • యన్నెఁ గాంచెఁ
గరముభక్తినిఁ బెద్దల • గారవించె
వాగ్విజృంభణమునను గీ • ష్పతి నిమించె
ధర్మగుణమునఁ గీర్తియొం • తయు వహించె॥ 70
క॥ ఆనుహితయశుఁడు బుచ్చా
భామణిఁ గేల్వట్టి పుత్ర • మణియుగముఁ గనెన్
నామహితుఁ బెద్దకోటయ
నామహితాత్ముఁడగు కోట • య్యాహ్వయు నెమ్మిన్॥ 71
క॥ పేరులఁ జెలువుల గుణములఁ దీరుల, నడవడికలనొక • తీరుగఁ దగియ
వ్వారలు తమ్మెన్నఁగఁ బెర వారలు నయవినయములను • వరలిరి మైత్రిన్
మ॥ కూరిమిమీఱ ననందుఁ బెద • కోటయ కైకొనె నచ్చమాంబ నా
సూరివరేణ్యు సోదరుఁడు • సుందరిఁ గాఁగొనె రాజమాంబ నా
భూరిగుణాఢ్యులున్, మహిత • పుణ్యులు నాబలకృష్ణులిర్వుర
క్రూరచరిత్ర రేవతిని • రుక్మిణిఁ బెండిలియైన మాద్రిగన్॥ 73
వ॥ అందు రాజమాంబాపతి కోటయాభిఖ్యు గుణమణిగణమ్ము లెట్టివనిన
సీ॥ పరుని వేఁడఁగఁ బోని • పద్మాక్షుఁడన్నచో
నతని వదాన్యత్వ • మడుగనేల
పెరకల్కిఁ గోరని • సురవరుండన్నచో
నతని నడతచంద • మడుగనేల
కలకందు లెఱుఁగని • కలువతేఁడన్నచో
నతని కళాశ్రీని • నడుగనేల
బొంకని ధర్మసం • భూతుఁడేనన్నచో
నతని వచశ్శుద్ధి • నడుగనేల॥

తే॥ యనుచు బుధులెన్నఁ గీర్తిచే • నలరినట్టి
యేర్లగడ్డకులాంభోధి • హిమకరుండు
నైన కోటయ్య నెన్నంగ • నలవియగునె
నలువకైనను వేనోళ్ల • చిలువకైన॥ 75
వ॥ తద్భామామణి రాజమాంబారత్న చరిత్రాదు లెట్టివనిన. 76
సీ॥ కొల్లికులాంబుధి • కుముదాప్తుఁడైన రా
మస్వామియే సతీ • మణికిఁ దండ్రి
గోనముల పెట్టె నాఁ • దనరు నచ్చాంబికా
కలకంఠియే సాధ్వి • కన్నతల్లి
లక్ష్మీహృదబ్జరో • లంబాబు వెంకట
రత్నమే పతి సోద • రప్రవరుఁడు
నబలాశిరోరత్న • మైన రంగాంబయే
రాజీవనేత్రిగా • రాల చెల్లి
తే॥ యమరఁగా నేర్లగడ్డకు • లాబ్ధిచంద్రుఁ
డైన శ్రీకోటయాఖ్యు న • ర్ధాంగలక్ష్మి
యే కలికియయ్యెఁ దద్రాజ • మేందువదన
గుణములెన్నంగఁ దరమ ద్రు • హిణరమణికి॥ 77
సీ॥ క్రొత్తడితనమున • నెత్తువచ్చునగాని
సొబగున నీమెకు • జోడదెట్టు
సొబగున నీమెకు • జోడువచ్చునకాని
తాలిమి నీమెకుఁ • దరమదెట్టు
తాలిమి నీమెకు • దరము వచ్చునకాని
సంపద నీమెకు • సవతదెట్టు
సంపద నీమెకుఁ • సవతు వచ్చునకాని
వెరవున నీమెకు • దొరయదెట్టు
తే॥ లనుచు బుధులెన్నఁగా వసి • ష్ఠుని నెలంత
మరు నెలంత మను నెలంత • హరి నెలంత

జనకికోటయయర్ధాంగ ♦ మనఁ జెలంగు
రమ్యగుణమణినికురుంబ ♦ రాజమాంబ॥ 78

ఉత్సాహము. కోటయాహ్వయుండు తనదు ♦ కొమ్మ రాజమాంబతో
నీటలరఁగఁగలసిమెలసి ♦ నిండుమదిని సుగుణపుం
జేటులసఁపుఁజోటులార్య ♦ బృందగేయు లెందునున్
మేటులనఁగఁజాలుసుతుల ♦ మెఱయనలుపురంగనెన్ ॥ 79

వ॥ వారలెవ్వరనిన 80

ఉ॥ క్షీరసముద్రచంద్రసమ ♦ కీర్తిపకీరయ కీర్తినీయ వి
స్తారగుణుండుపిచ్చయ యు ♦ దారుఁడు వెంకటరామయాఖ్యుఁడు
ర్వీరథపుత్రవిక్రముఁడు ♦ వెంకయనాముఁడు నల్వురొప్పిరా
వీరవరేణ్యులైనరఘు ♦ వీరులునల్వురపోల్కి మైత్రిమై ॥ 81

ఉ॥ వారలలోఁబకీరయ ది ♦ వాకర తేజుఁడు బంధుబృంద మం
దారుఁడు ధైర్యవంతుఁడు ను ♦ దారుఁడు నీతిపరుండు గీర్తివి
స్తారుఁడు, భాగ్యవంతుఁడరి ♦ దారుఁడు రాజమనందనుండు వి
స్తారగుణాభిరాముఁడు ర ♦ సావిబుధోత్కరతోషియైతగన్ ॥ 82

సీ॥ వలఱేని నిండుఁగ ♦ ల్వలఱేనిఁగమకించు
నెవనిసోయగమసం ♦ బవనియందు
మలసూడుమేటిచి ♦ ల్వలసూడునగిమించు
నెవనిమహాభోగ ♦ జవములెందు
నగరాజునాదిప ♦ న్నగరాజుహసియించు
నెవనిధైర్యప్రజ్ఞ ♦ లెసఁగమందు
కర్ణునిగోకర్ణ ♦ కర్ణునినదలించు
నెవని తేగముభూతి ♦ యిందునందు
తే॥ నట్టినుతమన్య నతిగణ్యు ♦ నధికపుణ్యు
నెల్లగడ్డకులాంభోధి ♦ హిమమయూఖుఁ
డైనశ్రీపకరయనెన్న ♦ నలవియగునె
ధాతకైనసరీసృప ♦ నేతకైన॥ 83

సీ॥ చాటునఁబల్కు నా ♦ చారమెన్నఁడు లేదు
ముందాడుటంతకు ♦ ముందె లేదు
యొప్పినచోఁజల్ప ♦ కుండుటెన్నఁడు లేదు
ముందొప్పుటంతకు ♦ ముందె లేదు
యొకఁడలంతిగఁబల్క ♦ నోర్చుటెన్నఁడు లేదు
సందిచ్చుటంతకు ♦ ముందె లేదు
మెచ్చుచోఁగొంచెమ్ము ♦ నిచ్చుటెన్నఁడు లేదు
బొట్లమెచ్చుంతకు ♦ ముందె లేదు
తే॥ అనుచుబుధులెన్నఁగీర్తిచే ♦ నలరినట్టి
కలిమిఁగలయట్టి నెఱిగమ్మ ♦ కొలఁపుజెట్టి
కోటయాఖ్యునితొలిపట్టి ♦ గొనవుఁబేటి
యెల్లగడ్డపకీరయ్య ♦ కెవరుసాటి॥ 84

వ॥ మఱియు నమ్మనీషిమణీకృతకార్యమ్ము లెవ్వియనిన. 85

సీ॥ వేయించెనెవ్వాఁడు ♦ విపులాండజావళి
తోషింపఁగ్రామ్మావి ♦ తోపొకండు
తీయించెనెవ్వాఁడు ♦ ధృతి జంతుజాలమ్ము
దగఁబాపికొనసూయిఁ ♦ దగనొకండు
వ్రాయించెనెవ్వాఁడు ♦ వరకవీంద్రులచేత
బురుషోత్తమస్తోత్ర ♦ ములనుమెండు
చేయించెనెవ్వాఁడు ♦ శివకేశవులకుత్స
వమ్ములునేత్రోత్స ♦ వముగరెండు
తే॥ నెతఁడు గొబ్బరితోఁటవే ♦ యించెమఱియు
నెతఁడు బండితసంతతి ♦ నెసఁగనెనయు
నట్టిరాజాంబికాపుత్రుఁ ♦ డైనమేటి
యెల్లగడ్డపకీరయ్య ♦ కెవరుసాటి ॥ 86

శా॥ శ్రీమద్వేములపల్లిలక్ష్మయకు ల ♦ క్ష్మీవంతురాల్ నర్సమాం
బాముగ్ధాంగనకుంగుమారికయునై ♦ మర్యాదకుందాపునై

రామారత్నమునైన "ముత్యమ" బకీ ♦ రయ్యాఖ్యుఁడెం తేఁగొనెన్
శ్రీమాణిక్యములక్ష్మినచ్యుతుఁడుముం ♦ జేకొన్న చందమ్మునన్ ॥ 87

వ॥ ఆముత్యమాంబామణి గుణమణిగణంబులెట్టివనిన 88

చ॥ మణిగదపుష్కరాక్షులను ♦ మంజులభాషలభారతీసతీ
మణిగద కల్మినిందిరకు ♦ మాద్రికదా తతశాంతిభూసతీ
మణిగద శక్తిమానిమణి ♦ మాతకదాపతిభక్తిబంధుస్వ
ర్మణిగద యట్టిముత్యమన ♦ మాననుఁగానఁజగాన నేనెటన్ ॥ 89

ఉ॥ ఆచెలిమిన్న నెన్నఁదర ♦ మా! పరమాదరమానసాంబయా
హా చెలువమ్ము నావినయ ♦ మానయ మాభయమాముదమ్ము పెం
పాచతురత్వమాకరుణ ♦ జయాఘనమామనమాగుణమ్ము పెం
పాచలదానసంపుఁబోలు ♦ పాతళుకామెలపామె కేతగున్ ॥ 90

క॥ ఆజంపతులిరువురకును భూజనములుమెచ్చఁబుత్ర ♦ పుత్రికలెంతేన్
దేజునను గలిగిరైదుగురోజనునిప్పటికిముద్దు ♦ నోఁచఁగఁగలారై ॥ 91

ఉ॥ వెండియువారలెవ్వరన ♦ వెంకటరత్నము బుచ్చికోటయా
ఖ్యుండభిరూపలక్ష్మియన ♦ నొప్పినవెంకటనర్సమాంబయుం
గొండికచుక్కమాంబ కడు ♦ గొండికరాజమయొప్పిరెంతయే
మొండుగబాల్యచేష్టనెల ♦ మింజెలిపిందు దముంగణింపఁగాన్ ॥ 92

తే॥ పొందుకాండ్రతో నల్లారు ♦ ముద్దుగాఁగ
నుండితల్లిడుమట్టున ♦ కొండునాక
గుడిచిచదువుకొనుచున్నాఁడు ♦ కొండ్రువారు
మించిపూబుట్టఁగ బరిమ ♦ ళించుఁగాదె॥ 93

సీ॥ సేవాభిశోషిత ♦ శ్రీరామచంద్రుండు
చంద్రుండుగణనీయ ♦ సాంద్రకీర్తిఁ
గవిబుధాంభోరుహా ♦ కరపరమిత్రుండు
మిత్రుండుబాంధవ ♦ మిత్రతతికి
నానతదీనసం ♦ తానసంతానమ్ము
తానమ్ముగుణసమ ♦ దాయమునకుఁ

బాగడొందిననిదాన ♦ మునకునిదానమ్ము
దానమ్మునఘనుండు ♦ తరముతనకు
తే॥ నెవ్వఁడయ్యెల్లగడ్డకు ♦ లీనుఁడార్య
గేయకృతకార్యుఁడట్టి ప ♦ కీరయమహీఁ
దతకళాసంపదమల సం ♦ తానవృద్ధి
వరలె వరలుచున్నాఁడు ♦ వరలఁగలఁడు ॥ 94

వ॥ మఱియు నయ్యెల్లగడ్డ పకీరయాభిధానుండు 95

క॥ చేసెనుసత్కార్యంబులు చేసెనుహరికర్పణముగఁ ♦ జేతలవెన్నో
చేసెనుపకారమొరులకుఁ జేసెను దానమ్ములెన్నొ ♦ చెప్పఁగఁదరమా!

క॥ శ్రీమహిజామాతయురహి
నీమహిని బకీరయాఖ్యు ♦ నెల్లయపుడిటుల్
శ్రీమహితకార్యసమితినిఁ
బ్రేమహితమ్ముముఁదిఱుఁగ ♦ వేమరుఁజేయున్ ॥ 97

షష్ఠ్యంతములు

క॥ ఈదృశగుణవంతునకు మృ
గీదృశమన్మథున కమల ♦ కీర్తివిధునకున్
సాదరునకుమత్కృతకవి
తాదరునకు "శ్రీపకీర ♦ యాభిఖ్యునకున్" ॥ 98

తోటకము. నుతదివ్యగుణౌఘమ ♦ నోజ్ఞునకుం
జితవైరునకంచిత ♦ చిత్తునకున్
సతతాంచితకీర్తివి ♦ చారునకుం
దతకమ్మకులాబ్ధిసు ♦ ధానిధికిన్ ॥ 99

క॥ కృతపుణ్యవిశేషునకును
కృతకర్మానుభవునకుని ♦ కృత్తరిపునకుం
ధృతవిమలగుణునకుం గర
ధృతమత్కృతకృతికి నార్య ♦ బృందహితునకున్ ॥ 100

తోటకము. అనఘైజ్ఞులగడ్డకు ♦ లాంబుధిచం
ద్రునకుం బుధబృందవి ♦ నోదునకున్
ఘనదానవనిర్జిత ♦ కర్ణునకున్
బెనుకల్ములముత్యమ ♦ పెన్మిటికిన్ ॥ 101

క॥ ఖేచరగోత్రభవునకు
ధీచరణాబ్జతలవిచర ♦ ధీయుతునకు నా
ర్యాచరితకృతిప్రియునకు
ధీచతురునకు గురుపాద ♦ తీర్థహితునకున్ ॥ 102

వ॥ అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన "శ్రీమత్సుగ్రీవ పట్టాభిషేకమ్ము నాఁబడుమహాప్రబంధంబునకుఁ గథావిధానం బెట్టిదనిన. 103

• కథాప్రారంభము •

క॥ శ్రీమెఱయఁగఁబదరీవన
భూమధ్యమునందుయోగ ♦ ముంజల్పుచుఁవి
ద్యామహితుసూతుచేతన్
క్షేమనుసత్కథలనెల్ల ♦ వినివినివేడ్కన్ ॥ 104

ఉ॥ శౌనకముఖ్యులకథల ♦ సంస్తవముంబొనరించి సూత! సు
జ్ఞానకళాసమేత! రఘు ♦ సత్తము చెల్మియొనర్చి వాలి బీ
రానదురానరాల్చి కపి ♦ రాజ్యము నేలినవాని శ్రీరుమా
జానికథావిధానము వె ♦ సన్వినిపింపవెమాకునావుడున్ ॥ 105

చ॥ మునివరులార! మీరిపుడు ♦ ముచ్చటచేసినలాగు మున్ను శం
భునిపరవర్ణినీమణి శి ♦ వుంగనిప్రశ్న మొనర్ప నాహిమా
వనిధరునన్గుటల్లుఁడు భ ♦ వానికిఁగూరిమిఁబల్కె నట్లు నే
విని చెదఁమీకునకథ స ♦ విస్తరమాగతినాలకింపరే॥ 106

వ॥ అని కొండరాచూలికిఁ గుండలికుండలుండువలికినవడువున సూ
తుండు శౌనకాదులకిట్లని చెప్పందొడంగె 107

మేరుపర్వతవర్ణనము.

క॥ ద్వీపములమధ్య జంబూ
ద్వీపమ్ములరారు మిగుల ♦ దీపించెఁబునా
ద్వీపమునడుమను మేరువు
ద్వీపపదమధ్యమునఁ గ్రాలు ♦ ద్యుమణితెఱఁగునన్ ॥ 108

శా॥ భూపద్మంబునఁగర్ణికాకృతినిజం ♦ బూద్వీపమధ్యంబునఁ
దీపించుందపనీయశైలము ధరి ♦ త్రీధాత్రివతంసంబు నా
శ్రీపద్మాక్షభవావతారమనఁగాఁ ♦ జేజేలపెన్నిక్కనా
దీపింపండివిజాంగనామణులునెం ♦ తేనాడుపూదోఁటనా ॥ 109

విభూతి. లక్షయోజనోన్నతిం దక్షకన్యకామణీ
పక్షకార్ముకోత్తమం బీక్షణీయమయ్యెడిన్ ॥ 110

సీ॥ ప్రాఙ్ముఖమ్మందున ♦ భంగశృంగములతోఁ
గులుకుజఠర దేవ ♦ కూటములును
దక్షిణముఖమునం ♦ దక్షిణవృక్షాళి
గైలాస కరవీర ♦ శైలములును
బశ్చిమముఖమునఁ ♦ బర్వతశ్రేష్ఠమ్ము
లైన పవన పారి ♦ యాత్రములును
నుత్తరముఖమునం ♦ దుత్తుంగశృంగస
మన్విత త్రిశృంగ ♦ మకరమ్ములును
తే॥ బ్రాచినినవాదిని ప్రతీచి ♦ రహిఁనుదీచి
ఘనపరిస్తరణమ్ములఁ ♦ గ్రాలునగ్ని
గతివెలుంగుచుశాత్రవా ♦ గమ్యమగుచు
నఖిలచిత్రాస్పదసురాల ♦ యంబుదనరు॥ 111

బ్రహ్మపట్టణవర్ణన.

క॥ పదివేలామడలనిడివి। బదివేలామడలవిరివిఁ ♦ బాటిలిసొగసై
యుదిరిజిగిబాజ్జవేలుపు। టుదిరినెలవుగ్రాలుచుండు ♦ నొకడలమల పైన్ ॥

సీ॥ పేరసత్తిబొమ్మల ♦ పెండ్లిండ్లుసేయుచో
వండఁగానిడుకడ ♦ కుండనాఁగ
నలకాలమనెడుద్రే ♦ జెలిదధినమ్మనె
త్తిననిడ్డతుద పెర్వు ♦ పనటినాఁగ
ముక్తికాంతామణి ♦ ముపురంబలఁగూడు
మించుటద్దాలపై ♦ మేడనాఁగ
దళిగారడీఁడు చి ♦ త్రముగానొనర్చిన
చక్కనినెత్తంపు ♦ టిక్కనాఁగ
తే॥ విశ్వరూపుఁడుదలఁదాల్చు ♦ వెల్లపట్టు
ముత్తెపుగొడుగుపైఁబొల్చు ♦ పుత్తడిజిగి
కొప్రమననలపొనుగట్టు ♦ కొట్టకొనను
రంజిలెడుడంబుననునిక్కుఁ ♦ పుజగంబు॥ 113

సీ॥ పూర్వదక్షిణములఁ ♦ బురుహూతపితృనేతృ
భర్మనిర్మితహర్మ్య ♦ పట్టణములు
పశ్చిమోత్తరముల ♦ వారిధీశ ధనేశ
భర్మనిర్మితహర్మ్య ♦ పట్టణములు
నాగ్నేయ నైఋతు ♦ లందగ్ని కోణప
భర్మనిర్మితహర్మ్య ♦ పట్టణములు
పవన భర్గాశల ♦ శ్వసనదుర్గాధీశ
భర్మనిర్మితహర్మ్య ♦ పట్టణములు
తే॥ డంబుమీఁదదదీయపు ♦ రంబులందు
మేటియైవిష్ణుశివపురీ ♦ ధాటిమీఁట
నాఁటినాఁటికిశ్రీవిద్య ♦ నేటిలి కడు
సీటలరునల్వపెనుపీడు ♦ సాటిదీటి 114

శా॥ విన్నే అప్పూరిప్రాచిఁబొఱినసితా ♦ భిఖ్యంబ్రదీచింబడిం
జన్నంజతుపుసంజ్ఞ నుత్తరమునం ♦ జారంగభద్రాఖ్య న

న్నన్నా! దక్షిణమేగఁగానలకనం ♦ దాఖ్యాతినింగాంచె నా
పున్నెంపుంగనియైనప్రోలిమహిమన్ ♦ భూషింపఁగానేరికా॥ 115
ఉ॥ హాటకరత్నసంఘటిత ♦ హర్మ్యవిభూపలరమ్యవేదికా
ఝూటకనద్వినీలమణి ♦ జాలసమన్వితకుడ్యగేహళీ
ఝూటకవాటభర్మమణి ♦ సంఘటితోజ్జ్వలసాలవీథికా
నాటకశాస్త్రశాలలఁ ఘ ♦ నంబయిపొల్చెఁబురీవరంబొగిన్॥ 116

బ్రహ్మసభావర్ణన.

చ॥ అలపుటభేదనమ్మున మ ♦ హారజితోజ్జ్వలసౌధరాజమం
దలపురుహూతురచ్చయగు ♦ నందఁపుటోలగమందు నెందునుం
దలపునకందనట్టివిభు ♦ తంగనకాంబుజపీఠమందుబల్
వలపులఁగ్రుమ్మరించుచెలు ♦ వల్కయిదండలవీవవీవనల్॥ 117
మ॥ ఒకవంకందివిజోత్తముల్ విపులమో ♦ దోపేతులై కొల్వ వే
రొకవంకందటినీవధూటులుఁగుబ్బ ♦ ద్యూహమ్ములుంగొల్వఁ గొం
డొకవంకంజటితల్లజావళిసభ ♦ కృత్యుక్తుల్ పిసాళింపనిం
కొకవంకందివిజాంగనల్ నటనముల్ ♦ ప్రోద్యద్గతింజల్పఁగాన్ 118
క॥ మఱియుంబురాణపురుషులు
ధరణీరుహజాతముల్ ల ♦ తాసంచయముల్
నిరతంబుఁభక్తిఁగొలువఁగ
పరరూపములన్వహించి ♦ వైభవమొసఁగన్॥ 119
సీ॥ ఒక మొకంబొకవంక ♦ సకలాగమరహస్య
ములుమహామునులతో ♦ ముచ్చటింప
నొక మొకంబొకవంక ♦ నకలుపోప్రబ్రహ్మ
లకుసృష్టిమర్మముల్ ♦ రహిఁవచింప
నొక మొకంబొకవంక ♦ స్వకుమారకులతో ర
మేశుతత్వంబెల్ల ♦ నెచ్చరింప
నొక మొకంబొకవంక ♦ నొగిఁగళత్రమ్ముతో
మెచ్చుగానర్మోక్తు ♦ లుచ్చరింప

ఆ॥ వె॥ చతురతన్మలంగి ♦ చతురాస్యనామమ్ము
సార్థకంబొనర్చి ♦ జలజజుండు
కొల్వుఁదీరిమిన్నులఁ ♦ గోమరారి దితిజారిఁ
జక్రధారిఁదలఁచి ♦ స్వాంతమందు 120

ఉ॥ తారకయోగనిశ్చలతఁ ♦ దాలిచి గాఢసమాధినిష్ఠఁదృ
క్సారసముల్ మొగిడ్చి యల ♦ శార్ఙ్గధరున్మదినిల్పి ధ్యానమా
ధారినిసల్పునల్వకనుదమ్ములఁజాఱెఁబ్రమోద బాష్పముల్
వారిజపత్రముందొరఁగు ♦ వారికణంబులవారినంతలోన్॥ 121

ఆ॥ వాసినేలపైని ♦ బడసీకదోసిలిబట్ట జిత్రముగను ♦ బుట్టెనందు
ఋక్షవిరజుఁడనెడు ♦ వృక్షచరుండొకఁ డాదికాలమంద ♦ హార్యతనయ॥

క॥ ఆనందనుసజ్జనసిచ యానందనుగాంచిచాల ♦ యక్కటికముతో
నానందముననువనులశ తానందుండుండుమంచు ♦ నాజ్ఞయొసంగెన్॥

క॥ హాటకనగవనములఁ బా
హాటమ్ముగమధుప్రమధుర ♦ మాఫలములఁ దా
నోటికిఁదొరకినకొలఁదిని
మాటికినాతండుగొంచు ♦ మనుచుండునెడన్॥ 124

వనవర్ణన.

క॥ ఒకనాఁడాతరుచరమణి సకలాటవులఁజెరలాడి ♦ చయ్యనసలహా
టకశైలోత్తరశృంగవి నికటమ్మునఁగాంచె సురవ ♦ నీరాజమునాన్॥

ఉ॥ సాలరసాలసాలసుర ♦ సాలవినీలతమాలజాల హిం
తాలపలాశబాలవట ♦ తాలవిశాలపటీరపాటలై
లాలవలీలవంగనవ ♦ లాంగలలాంగలినారికేళ పా
ళీలలితార్జునామ్లకద ♦ ళీతరుశోభితమావనీస్థలిన్ 126

మధురగతిరగడ

మఱియునలరువని ♦ మల్లెలమొల్లల నెఱిగ్రొమ్మావుల ♦ నీటగుపొన్నలఁ
బంగసంపెంగలఁ ♦ బాగగునిడెల నలువగుబొగడల ♦ నవకాంచనముల
శ్రీకందములగు ♦ శ్రీచందనముల మాకందములగు ♦ మాకందమ్ముల

మారేడులనెల ♦ మాదీఫలముల నేరేడులఁబలు ♦ నిమ్మలఁజిన్నలఁ
బనసలననటులఁ ♦ బలుదానిమ్మలఁ జనుపకములఁబెను ♦ జామలనాసల
కజ్జూరమ్ములఁ ♦ గమ్మనిరేగులఁ గొజ్జంగులనా ♦ కుందీవలనెల
బోఁకలఁదీరగు ♦ బూరుగమ్రాకులఁ దాకలరేలల ♦ దగువిరవాదులఁ
దగిసకలర్తుల ♦ ధర్మంబులనెల జిగురులమొగడలఁ ♦ జెలువఁపుటలరులఁ
బిందెలఁగాయలఁ ♦ బొంపులనింపులఁ గ్రందుగఁగ్రాలెడు ♦ గాటఁపుఁదోఁపుల
మెలఁగురమాసుతు ♦ మేలిమిహాయముల
మలయునుమాసుతు ♦ మావులమావుల
మేలిమిజిప్పురుల ♦ మెసపుచునెలఁతల మాలిమిచేతను ♦ మూఁపులచివురుల
వావిరినొసగునె ♦ పంబునఁగొంతల మోవిఁగఱచుపర ♦ పుష్పనివహములఁ
జీకటిమ్రాకుల ♦ జివురుఁగుంపుల పీకఁగనుంగొని ♦ వేగఁబుబ్బుల
కాఁగలవనిపురిఁ ♦ గలయవిదిర్చల నాగకఁడమితో ♦ నాడెడునెమ్మల
మాపటివేళల ♦ మండెడునెండల కోపగఁజాలక ♦ నొక్కటఁదప్పులఁ
గోమలతరఁపుం ♦ గోకనదమ్ములఁ దామరపువ్వులఁ ♦ ద్రావఁగఁదేనెల
కనుదిగిఁబ్రొద్దటు ♦ గ్రుంకుటమనములఁ గనుగొనఁజాలక ♦ గడపుచురేయల
క్రొన్ననలందు స ♦ రోవరలక్ష్మల సన్నవఫుల్లాం ♦ బ్జకరమ్ములనెల
ముంగురులనెఱినిఁ ♦ బుచ్చినరీతులఁ జెంగుననెఱ్ఱని ♦ జేజేకరముల
చెలిమినిబ్రొద్దున ♦ జెందమ్ములుగలు వలునొక్కటదెరు ♦ వగనెమ్మోములు
నందులనుండియు ♦ నలరెడుమ్రోతల గ్రందుగలేచెడు ♦ భ్రమరనివహముల
దెల్లనితమ్ములఁ ♦ దెల్లనికలువలఁ నల్లనికలువల ♦ నల్లనినాచులఁ
జలచరజంతులఁ ♦ జలచరపక్షుల నలరారెడుకమ ♦ లాకరచయములఁ
గమలాకరయలఁ ♦ గలసారసములఁ విమలోత్పలములఁ ♦ బృథువనఫలముల
సౌరభములఁగొని ♦ చక్కనినడకలఁ దీరుగఁదిరిగెడు ♦ దెమ్మెరపిన్నలఁ 127

ఉ॥ ఆవనజాసనాత్మజుఁడు ♦ నాత్మవికారఁపుఁజేష్టలన్వనీ
పావనభూరుహావళినిఁ ♦ బ్రాకుచుఁదేనెపెఱళ్లరేపుచుం
జీవనముల్ రహింగనక ♦ జిహ్వాయునెండఁగనెంతొదప్పిచే
జీవనజాకరాళికయి ♦ చెంతవనాంతరమందు క్రమ్మరెన్॥ 128

వ॥ ఇట్లు క్రుమ్మరిక్రుమ్మరి 129

సరోవరవర్ణన.

ఉ॥ బంగరుబొజ్జవేల్పునగు ♦ బట్టికనుంగొనెన్ర్మోలబాలసా
రంగరుచిప్రకీర్ణమక ♦ రందయుతోత్పలపంకజావళీ
సంగతసౌరభప్రకర ♦ సంభృతిమందసమీరము న్మహా
భంగతరంగసంగవిధి ♦ వాహనముం గమలాకరమ్మొగిన్॥ 130

క॥ మిన్నేటిచెన్నునంగడు కన్నులపండువుఘటింపఁ ♦ గాసారమునన్
మున్నుతనుప్రక్షాళన మున్నడపి పిపాసఁ బాపెఁ ♦ ముదమున నవలన్॥

చ॥ జలములఁ గ్రోలయంతమెయి ♦ చాయసరోవరమందుఁ దోపఁగాఁ
బలముగఁ బొంచికాంచి జడ ♦ భావముతోఁ బెఱకోతితన్ను వే
చలమునబట్టవచ్చెనని ♦ సక్రుధయైజలమందుఁ దూకి యా
జలములనెవ్వరింగనఁగ ♦ జాలకయూరక దూకితంచెదన్॥ 132

ఋక్షవిరజుండు స్త్రీయగుట.

తే॥ తలచిఘనవజ్రసోపాన ♦ తతులఁ జేరి
నిలచినంతసరోవర ♦ నలవిహారి
రాగమునఁ హరినెదఁగోరి ♦ రామయయ్యె
నాగనొక్కకులుకుటెల ♦ నాగయయ్యె॥ 133

సీ॥ గోదమతుమ్మెదరెక్క ♦ గోద వెన్ను నునుగొప్పు
పుండరీకమునవ్వు ♦ మోము చెప్పు
కోకిమీలకుసిగ్గు ♦ గొల్పుకన్గవయొప్పు
కలితశంఖమ్మునెల్ ♦ గళము మెప్పు
చెందమ్మితూండ్లబోల్ ♦ చేదోయికడుటెక్కు
కటినాచు రెంచునూ ♦ గారు టెక్కు
జక్కవకవనవ్వు ♦ చందోయినుందళ్కు
నలువ శా బాలబోల్ ♦ నడలకుల్కు
తే॥ తలపఁగమలాకరమ్ములోఁ ♦ గలుగువస్తు
జంతుసంతతికలసియీ ♦ చందమునను

మెలఁతరూపువహించెనో ♦ మేదినిపయి
నాగఁదనరారునాయెల ♦ నాగతీరు॥ 134

ఉ॥ తమ్ములుపాణులేనుఁగుల ♦ తమ్ములు నెన్నడలెన్నఁ జాలగు
త్తమ్ములుగుబ్బలంగజమ ♦ తమ్ములు చేష్టలుకమ్మవిల్తుచే
తమ్ములుజూపులాత్మకుహి ♦ తమ్ములుపల్కులు తేనెదిండి మొ
త్తమ్ములువెండ్రుకల్ సువిత ♦ తమ్ములుమేలిపిఱుందులింతికిన్ 135

క॥ నెలనోముమోముజిగివె న్నెలననవ్వొడునవ్వుజవ్వ ♦ నెఱబంగరుగ
న్నెలఁ గెబ్బుగుబ్బకవతి న్నెలచందపుబలుపిఱుందు ♦ నెలతుక కెతగున్

తే॥ సుందరముదరమునకన్నఁ ♦ గంధరమ్ము
గంధరమునెన్న జడఁగొప్పు ♦ బంధురమ్ము
బంధురమునెన్న నగునడ ♦ మంథరమ్ము
మంథరముగబ్బిగుబ్బల ♦ సుందరమ్ము॥ 137

సీ॥ తనమేనిధగధగల్ ♦ వనజాంబకునినైన
ఘనమోహవార్ధిలో ♦ మునుఁగఁజేయఁ
దనవవ్వుచకచకల్ ♦ వనజాహితునినైన
ఘనరాగజలధిలోఁ ♦ మునుఁగఁజేయఁ
దనమేనిబుగబుగల్ ♦ వినుకొమాగునినైన
వలపుచేటఁబడంగఁ ♦ దలపుసేయఁ
దనచూపుమిసమిసల్ ♦ తద్వసంతునినైన
స్మరవికారమ్ముల ♦ మసలఁజేయఁ
తే॥ దన్నునొకతూఁకనులారఁ ♦ దడవికాంచు
నెట్టియుగ్రతేజుండౌ ము ♦ నీంద్రుఁడైన
మరునిబారినిఁదోయఁజాల్ ♦ తరుచరమణి
రమణియైయందువిహరించు ♦ సమయమందు 138

చ॥ నళినజుఁగొల్వఁగాఁజని య ♦ నంతపథమ్మున నేగునింద్రుఁడున్
నళినహితుండుగాంచిరి క ♦ నత్కనకాంగిగురంగలోచనన్

నళినము ఖిన్నగోపముఖు ♦ న స్తనిఁబల్లవపాణిఁదేవతా
నళినదృశోపమానఁమృదు ♦ నవ్యశరీరిని మంజువాణినిన్ 139

ఇంద్రసూర్యులుతదీయకాంతఁగాంచి ముచ్చటించుట.

వ॥ ఇట్టులాప్లవంగకన్యకామణింగనుంగొని దానిసోయగంబునకు నిరువురు మనమ్ములంజొక్కియున్నంతఁ శచీమనోహరుండు ఛాయామనోహరునకిట్లనియె॥ 140

ఉ॥ ఆతెలిగంటిఁగంటివె య ♦ హర్పతి! దానియొడల్ సోయల్ మఱిం
కేతెలిగంటికైనఁగల ♦ దే! తలపోయఁగనానొసల్ బెడం
గా తెలిగంటిసోయగము ♦ నాచనుకట్టుపసందునున్న దే
నా తెలిగంటిపింఛునకు ♦ నాగుటొయూరులకింత యేనియున్॥ 141

శా॥ ఆమాటల్ వినిసూర్యుఁడిట్లనుమహా ♦ త్మా! నీకు నేమందుఁగన్
నీమాటల్ నిజమాయెయారిసొబగు ♦ న్నె గాంచిలో నెంచితీ
రామారత్నము తోడసిడయినయే ♦ రామఁగనం లేదహా!
యీమాద్యత్పికవాణి నెట్టిమహితుం ♦ డేలంగఁదానోచెనో॥ 142

క॥ ఆనిస్వర్గ్రహపతులిరువురుఁ దనివిసనకనాప్లవంగ ♦ తామరసాక్షీ
మణిసొబగు నెన్ని మోహాఁబ్ధినినోలలనాడఁదనకి ♦ దేసందనుచున్॥ 143

పంచచామరము. హుటాహుటీనఁదత్ప్లవంగ ♦ యోష వాడిచూడ్కులన్
గటారులమ్మిటారిభ్రూవి ♦ కాశకార్ముకమ్మునం
దటాలునంగదించితేటి ♦ నారిలాగినాటుదా
జటాచిటాయటంచుఁవారి ♦ చిత్తముచ్చిపోవఁగన్॥ 144

క॥ వేగంటిఁజూఁపిదినకరు వేగంటిగి నేశుఁజూపి ♦ వేసెనిషువులన్
వేగంటిదమ్ముఁగుట్టీను వేగందన నేర్పుమీఱ ♦ వెలఁదిమదిఁగనన్॥ 145

చ॥ వలపులపాదుషాహిఁగలఁ ♦ పంగలగుండువహించిలావువ్రా
వలపులువడ్డికింబఱవ ♦ వాసవు తేజమునిర్గమించి యా
వలపులయిక్కయొక్కతల ♦ పైరవి తేజముగ్రీవపైఁబడెన్
వలపులుదీరెనా వెనుక ♦ వారికి వారిజపత్రలోచనా!॥ 146

వాలిసుగ్రీవులజననము.

క॥ ఆగతిస్వర్గ్రహపతులున ధోగతిగా రేతమాం వి ♦ ధువదనకిడఁద
ద్యోగంబెట్టిదియోస ద్యోగర్భంబునసుపుత్ర ♦ యుగముఝంచెన్!

వ॥ ఇట్లుప్లవంగకళత్రంబువలనంగలిగిన పుత్రయుగంబునీక్షించి వాసవమిత్రులు గగనతలంబునుండి పంటవలంతికిండిగ్గి పుత్రత్రితయమైన కళత్రంబుడగ్గరియందు నింద్రుండిట్లనియె. 148

చ॥ తెఱవ! త్వదీయశీర్షగత ♦ తేజమువాలముఁజేరఁగల్గె సుం
దరతనయుండువాలియను ♦ నామముగాంచునితండటంచు బం
గరువరహాలపేరొకఁటి ♦ గంఠమునందిడిముద్దులాడి విం
దెరువున నేగెవాసవుఁడు ♦ దివ్యవిమానమునెక్కి పీటికిన్॥ 149

వ॥ అంతనర్యముండు 150

ఉ॥ ఏవిడు తేజమర్థిఁధరి ♦ యుంచినఁగల్గినవాఁడువీఁడు సు
గ్రీవుఁడునాఁగనొప్పెనఁగుఁ ♦ బ్రేయసి! పావనితోఁసఖిత్వ మీ
పావనుఁడూనుఁదేజుగల ♦ వాఁడగుసుమ్మనిపల్కి సూర్యుఁడెం
తోవడివార్ధిఁగ్రుంకెను సు ♦ తుండుదితుండయియుంటనోయనన్॥ 151

ఋక్షవిరజుండు మరలఁబురుషుండగుట.

ఉ॥ అద్దినమెల్లనప్పడఁతి ♦ యాత్మకుమారులతోడనుండి తాఁ
బ్రొద్దలతూర్పునంబొడువఁ ♦ బూర్వవధూత్వముఁబాసి యచ్చుసం
గ్రుద్దినలాగునవృక్షచర ♦ రూపముదాలిచి పౌరుషమ్మువ్రా
నద్దిరచిత్రమయ్యెనని ♦ యాత్మకథన్మదిలోఁదలంపుచుం
గ్రద్దనచొప్పటుంగదలి ♦ కంజజుధామముఁజేరెఁజేరిమిన్॥ 152

వ॥ ఇట్లుతత్పురవీధింజనుదెంచి బ్రహ్మసభాముఖంబుంబొడఁగని 153

మ॥ ప్రజఁగల్గించెడుతండ్రిఁజేరఁజనిరా ♦ రాబాబు! రాతండ్రి! యీ
త్రిజగత్పావనివాణియవ్వయగు నీ ♦ దేవుండుతాతంచు నా
త్మజులంగూర్చివచించి దండములు బ్ర ♦ హ్మంగూర్చిపెట్టించి పం
కజగర్భాత్మజుఁడంజలిన్ సలిపి ప్ర ♦ క్కన్ వ్రీడతోనిల్వఁగన్॥ 154

ఉత్సాహము. స్వాకృతిన్వహించికొల్చు ♦ నాత్మజద్వయంబుతో
వీఁకనిల్చియున్నఋభు ♦ విరజుఁబుత్రుఁజూచి వే
దాకరుండుబ్రహ్మనవ్వి ♦ హర్షమొప్పఁబుత్రులన్
శ్రీకరాంగివాణితాను ♦ జేరబిల్చిపేరులన్॥ 155

తోటకము, తొడలందిడివేడుక ♦ తోడనుము
ద్దడరంగడుగాఁజెయి ♦ నంటుచుఁబ్రే
ముడిజెక్కిలినొక్కుచు ♦ ముద్దిడుచుం
దొడివెన్నులదట్టుచు ♦ దువ్విరహా! 156

మత్తకోకిల, ఆశిముత్తెపుపుత్తులొక్కక ♦ డాకుమారులకిచ్చి య
వ్వాణిపుష్కరసంభవుండు న ♦ వారిదీవనలిచ్చి శ్రీ
జానకీపతిపాదభక్తిఁ బొ ♦ సంగునీతఁడటంచుఁ ద
ద్వానరార్భకులందు రెండవ ♦ వాని గూరిచిపల్కెరా॥157

క॥ అనిపల్కి ఋభువిరజుని గని వేలుపుఁబెద్దవలికెఁ ♦ గరుణాన్వితుఁడై
తనయా! తెలిగంటితనంబునఁగన్నకొమాళ్లతోడఁ ♦ బోయివసుధకున్

క॥ వనచరకులపతివయియనుమనఋభువిరజుఁడువల్కె ♦ నబ్జభవునకున్
జనకా! సరసింబడిపోఁల, తినయితివేగఁబురుపగతిఁ ♦ దిరిగితినేలా! 159

వ॥ బ్రహ్మఋభువిరజుండు గాంతయగుటకుఁగారణంబతనికెఱింగించుట

చ॥ అనఁగ హిరణ్యగర్భుఁడపు ♦ డాత్మజుగన్గొనిపల్కు, వత్స! యా
వనముననాసరస్సున, న ♦ వారితవారివిహారలోల, హై
మనగధనుష్కదేవి నిజ ♦ మానవతీతతితోడఁ డిగ్గి, జీ
వనముల జల్లులాడఁగని ♦ వారల మోసముసేయ నయ్యెడన్॥161

మ॥ దితిసంతానముగామరూపములతో ♦ స్త్రీరూపముల్ దాల్చి త
త్సతిసంతానములోనఁజేరి, తమిహె ♦ చ్చఁగ్రీడసల్పంగ, నా
సతిసర్వంబు నెఱింగి, యీసరసిని ♦ చ్చుఁజొచ్చువాఁడెవ్వఁడేన్
సతిరూపంబువహించునంచుఁ బలికెం ♦ జాలంగఁగోపమ్మునన్॥ 132

ఉ॥ ఆవిధియంతయుందెలిసి ♦ యాత్మజ! యాదటమేనకాత్మజన్
నేవిధిపూర్వకమ్ముగన ♦ నింద్యమతింభజియించి వేడ నా

దేవికృపామతిన్ సరసి ♦ దిగ్గినవానికి నాఁడురూపమొం
తే వెలయంగ నొక్కదిన ♦ మేతగు నాపయినుండదంచనెన్॥ 163

ఉ॥ కానదినావసానమునఁ ♦ గల్కితనమ్ముదొఱంగినాఁడవ యా
సూనుఁడ! లజ్జయేల యిది ♦ చోద్యమె శ్రీహరికోర్కె యొట్టిలో
జానలరారనట్టపుట ♦ సాజము కావున నీవు వేగమే
యీనవకోమలాంగులర ♦ హింగొనిపోయి మహీతలమ్మునన్ ॥ 164

శా॥ చెన్నారందొగరాచతాగములతోఁ ♦ జేజేలపాన్నారిము
న్నన్నా! రంజిలఁజేసెఁ బ్రోలొకడు నా ♦ హా! దానిచెన్నంతయుం
గన్నారంగనఁగల్గు వానికనులే ♦ కన్నుల్ కడున్వేడ్కఁ బొ
ఙ్మన్నారంతులకేల ఘేలికొనుము ♦ న్నా! నీవునీవారితోడన్॥ 166

క॥ అనఋభువిరజుఁడిట్లను వనజజునకుఁజనక! నీదు ♦ వచనముపేర్మిం
బొనరింతుఁదత్పురంజేయునికిం బ్రబలినదో తెల్పు ♦ మానామముతోన్

బ్రహ్మకిష్కింధకేగఁ ఋభువిరజునకాజ్ఞాపించుట

వ॥ అనినసకుమారుండైన కుమారునకు హరికుమారుండిట్లనియె. 167

ఆ వె॥ క్షితిప్రవర్షణాద్రి ♦ చెలువొందునాగిరి
రాజుదండధర్మ ♦ రత్నఖచిత
గోపురములఁజెన్ను ♦ గుల్కెడుఁగిష్కింధ
నాఁగవీడు నచటి ♦ కేగుఁడీవు॥ 169

క॥ పుష్కరభవుఁడీపగిదిఁబరిష్కారముసేయభక్తి ♦ ఋభువిరజుఁడా
పుష్కరభవువీడ్కొని శ్రీ కిష్కింధానగరమునకొ ♦ గింబ్రీతిఁజనెన్॥

వ॥ ఇట్లు ఋ.వి.రజుండు జనకునివీడ్కొని కుమారులతోడం దక్షిణాభి
ముఖుండై సత్యలోకంబునుండి పంటవలంతికిం దిగునపుడు మధ్య
మార్గంబున. 170

ఋభువిరజుండు బ్రహ్మాజ్ఞఁగిష్కింధకేగుట.

క॥ అలనికఁపుఁజగము మొదల నేలమినిభూజగము దాక ♦ నెన్నిజగముల్
గలవన్నిజగములగడచి యిలకున్వచ్చేసిమఱియు ♦ నెంతేద్వారతన్

ఆ. వె॥ మిన్ను వాఁకఁ గలసి ♦ మెలఁగెడు తరగల
మెఱసి సకల నదులఁ ♦ దరఁగ గేళ్ల
జంటఁ గౌఁగిలింగొను ♦ పంటముత్తైదువ
గంటల మొలనూలు ♦ గాంచి మించి 171

చ। నగముల నానగమ్ములఁగ నందగు కందర మందిరమ్ములన్
మృగముల నామృగమ్ములు య ♦ థేచ్ఛ జరించు మహావనమ్ములన్
ఖగముల నాఖగమ్ములు ద ♦ గంజరియించు నగావళిన్ మహో
రగముల నామహోరగవ ♦ రమ్ములయిమ్ములఁ గాంచు చాదటన్॥ 172

క॥ పొడఁగని యొఁబదు నోకండా నుడల వలయుమంత యెత్తు ♦ మట్టుం గలదై
యడరు ప్రవర్షణ ధరము౦ బెడగడరెడు గండశిలల ♦ మెండగు దానిన్॥

ప్రవర్షణాచల రాజవర్ణనము.

మన్నీ డుజడివాన
ంపఁగ బ్రవర్ష ♦ ణాఖ్యదాల్చె
లకలనాఁడు
ంగశరణాల ♦ యంబునయ్యె
చిచ్చిడి రామ
ంల కెంతయో ♦ కీడుసల్పె
ాళియనుశంక
మైసింగముల్ ♦ చెండనుదికి
ంఁదమగోళ్లు ♦ మొక్కఁ-ఫ్రాన
రెందు ♦ వీణపాట
ప్పి స ♦ ప్పంబులాఁడు
నెన్న ♦ నలవియగునె॥ 174

బుదరియంజొచ్చి ధాసిలచ్చికచ్చెరువందుచు
...ట్టుఁగ దలివచ్చి యచ్చెరువ. 175

కిష్కింధాపురవర్ణనము.

మ॥ తిలకించెన్ మశివప్రచుంబితమహా ♦ దేవేంద్రధామమ్మును
జ్వలఖేయస్థసుగంధినీర విచర ♦ వ్యాళాంగనాసర్మవా
క్యలసద్వక్త్రశశాంకమండలము ది ♦ వ్యద్వైభవాడంబరా
ఖిలవిద్వత్కవివర్ణనీయమగు కి ♦ ష్కింధాపురీరాజమున్॥ 176

క॥ ప్రాకారచిత్రితమృగేంద్రాకారములఁ దిలకించి ♦ యడలుసనెంతేఁ
బాకారిమదపు లేనుఁగు వేకాఱియ వెట్టుసంచు ♦ భీతిం దోలంగన్॥ 177

శా॥ ఱేరాజాలఁ బసిండి మేడగమిఁ జే ♦ ర్మిం గ్రీడలం జల్పు జే
జేరాజెల్వల పిండు నొండొరులతోఁ ♦ జెల్వారఁ గానంపు ఱే
ఱేరాజాల పసిండి మేడగమిని ♦ క్రీడావనీపాళి యం
దేరాజన్యవధూతతుల్ దిరుగునో ♦ యిష్టాప్తిమై జెల్లరే!॥ 178

చ॥ వలపుల కాటపట్లునళి ♦ వారము పాలిఁటి వేల్పు జెట్లు నా
వలపుల రాజు ప్రేట్లువడు ♦ వారలు ద్రిమ్మరు మేలిచోట్లు మేల్
వలపుల రాజు దండ్లుకళి ♦ లంబరియించెడు పింపట్లు బల్
వలపుల తేని సంగరపుఁ ♦ బట్లు పురింబు పుదోట లెంతయున్॥ 179

శా॥ నేరేళ్లుం గజనిమ్మలుం గ్రముకముల్ ♦ నిమ్మల్ వటాశ్వత్థముల్
మారేళ్లుం గరవీర పాటలములున్ ♦ మాదీఫలమ్ముల్ లస
న్నారంగమ్ముల నాసలుం బనసలుం ♦ ద్రాక్షేక్షువృక్షమ్ములం
బారంబుల్ సకలర్తుధర్మములఁ దోఁ ♦ పం గ్రాలు నందున్ వనుల్॥ 180

మ॥ దరచక్రాంబుజమత్స్యకచ్ఛపసము ♦ ద్యత్సారరేఖావళీ
వరభవ్యోర్మికకంకణాన్వితములౌ ♦ పద్మాకరమ్ముల్ వలెం
దరచక్రాంబుజమత్స్యకచ్ఛపసము ♦ ద్యత్సారరేఖావళీ
వరభవ్యోర్మికకంకణాన్వితలై ♦ పద్మాకరమ్ముల్ తగున్॥ 181

సీ॥ కోటలా తెలఁగంటి ♦ కోటలాగఁ గంటి
సూటిఁగన్గొనని కుఁ ♦ పాటి దోఁచుఁ
బేటలా తెలఁగంటి ♦ పేటలాగఁ గంటి
ధాటినన్నట్టునం ♦ దముగఁ దోఁచుఁ

ఘాటలాఁ దెలుఁగంటి ♦ పాటలాధరలంటి
ధాటిజద్దగినచం ♦ దానఁ దోఁచుఁ
దోటలాఁ దెలుఁగంటి ♦ దోటలాగలుగెంటి
పాటిమీఱినభంగి ♦ బరగఁ దోఁచుఁ
తే॥ మేడలాఁ దెలుఁగంటిరా ♦ మేడనాగు
వాడలాఁ దెలుఁగంటిరా ♦ వాడలాగు
గోడలాఁ దెలుఁగంటిరా ♦ తోడసాగు
జాడలాఁ దెలుఁగంటిప్రోల్ ♦ జాడలీగు॥ 182

మత్తకోకిల. కోటలన్నియుఁ మేలిబంగరు ♦ కొప్రఁపుంబురుజుంగమిం
చేటలన్నియుఁ జంద్రకాంతపుఁ ♦ మేల్మిబంగరు మేడలం
బాటలన్నియుఁ జందనాగరు ♦ వాసనావళి మేలిబూ
దోటలన్నియుఁ బూలమొగ్గలఁ ♦ దోరగాయల నొప్పెడున్॥

సుగంధి. మేడలన్నియుం బసిండి ♦ మించుటద్దపుంగమిం
గోడలన్నియుం బెడంగు ♦ గుల్కు వెన్నుచూపులన్
వాడలన్నియుం దగున్ సు ♦ పాణితోరణమ్ములం
జాడలన్నియుం దలంపఁ ♦ స్వర్గమీపురంబహా॥ 184

ఉ॥ గీర్వరనందనుండిటులు ♦ ఖేచరదామసమానమైన య
పూర్వపురమ్ము ట్టికాంచితద ♦ పూర్వపుసృష్టివిచిత్రకౌశలం
బుర్వర నెందుఁ గానమను ♦ చుల్లమునం గడునుబ్బు గాంచుచా
యిర్వురు ముద్దుబిడ్డలకు ♦ నింపుగఁ దెల్పుచుఁ జొచ్చెఁ దద్వనిన్॥ 185

జాంబవదాది వానరవీరులు పైపవశంబున ఋక్షవిరజు జేరుట

క॥ ఈలాగుఁ జొచ్చి స్వకులజు లేలాగునఁ గానుపింతు ♦ రెటు జొత్తుఁ బురిం
జాలఁ గననిఋక్షవిరజుఁ డాలోచన సేయుచుండ ♦ నచ్యుతు కరుణన్॥ 186

సీ॥ ప్రాచినుండియ హీన ♦ బలసంపదలతోడఁ
జాంబవన్నలనీలఁ ♦ శతబలులు న
వాచినుండియ ఖండ ♦ బాహుశక్తులతోడఁ
మైందద్వివిదగంధ ♦ మాదనులు ప్ర

తీచినుండియ శేష ♦ ధీసంపదలతోడఁ
దారహారిసుషేణ ♦ దధిముఖులు ను
దీచినుండియ భంగ ♦ దివ్యప్రభలతోడఁ
గజగవయగవాక్షు ♦ కపివరేణ్యు
తే॥ లాత్మబలములతోడఁ దా ♦ మరుగుదెంచి
ఋక్షవిరజునిఁ గనియందు ♦ వృక్షచరవ
రేణ్యులందఱిలోన ప్ర ♦ గణ్యుఁడైన
జాంబవంతుఁడు ప్రాంజలి ♦ సల్పి పలికె 187

ఉ॥ దేవ, మహానుభావ! తమ ♦ దివ్యతరాహ్వయ మెద్ది యో భవ
త్సేవ మహాప్రసాదమని ♦ చేసెడు నీపసిపాపలెవ్వరో
తావక ధామమే యెడను ♦ తామిటఁ రాగతమేమొ యోమహా
పావక ధాముఁడైన సిటు ♦ వంపఁగ వచ్చితిరే మొ పల్కవే॥ 188

క॥ నరసఁ పుటాచారమ్మం ప్రరుచిరసంపదయుఁ బ్రహ్మ ♦ వర్చస్సును శ్రీ
పరమేష్ఠికులజులని మొగ మరసినఁ జెప్పకయ చెప్పనౌరా! భళీ॥ 189

చ॥ అనవుడు జాంబవంతునకు ♦ నాతఁడు వల్కెఁ గపీంద్ర! భారతీ
శునకుఁ సుతుండ ఋక్షవిర ♦ జుండనువాడ విరించియాజ్ఞమున్
వనముల సంచరించుచుఁ బి ♦ పాసను జిక్కి సరోరుహాకరం
బునకటు పోయి క్రోలి జల ♦ ముల్ దగఁ బాపిసరోవరంబునన్ 190

ఉ॥ నీడనుఁ గాంచి శత్రువని ♦ నీటను దూకి యతేరిఁగాన కం
దోడనగట్టుఁ జేరి యొక ♦ తొయ్యలినై హరిమిత్రు లీయఁ దో
త్తోడన యీకొమాళ్లఁ గని ♦ తొయ్యలిరూపము నూడ్చి కంజభూ
త్తోడనుఁ దెల్ప నీసుతుల ♦ తో నిటువొమ్మనన బ్జజాజ్ఞచే॥ 191

క॥ పలికొననరుగుదెంచితి వాలిని సుగ్రీవుఁ గూడి ♦ పడిఁ గిష్కింధన్
మేలిట వచ్చితిరీరలు బాళిం గుంకఁ జననెదుర ♦ వచ్చునదిక్రియన్॥ 192

వ॥ అనిన జాంబవంతుండు 193

చ॥ జయముజయమ్ము ఋక్షవిర ♦ జా! విధిజా! కపిరాజరాజ! నీ
జయముజయమ్ము నాకుఁ విధి ♦ శాసనమీరల శాసనమ్ములన్

భయమునభక్తిమైఁదలల • పైఁధరియించిసతమ్ము మేము ని
జయమునుఁగోరి నెమ్మదులఁ • జల్పుమమానతియిమ్ము కార్యముల్॥

క॥ అనవిని శుభదివసంబునఁ జనఁగాఁవలెమనము రాజ•సద్మంబునకా
దినము వెదకితగు వారలఁ బనుపుఁడు సమకూర్ప నెల్ల•వస్తువ్రజమున్॥

సితగజాదులకొఱకు జాంబవంతుఁడు స్వర్గపురమున కేగుట.

మ॥ అనగానంతటజాంబవంతుఁడు మహా•హర్షాత్ముఁడై నీలుఁజ
య్యనఁగిష్కింధకుఁబంపి ప్రోలిఁగయిసే•యందాను వేస్వర్గప
త్తనరాజమ్మున కేగిగీష్పతికిఁమో•దంబారఁగాఁ మ్రొక్కి సం
తసనగా గార్యమువిన్న వింపఁసుముహూ•ర్తంబెల్లి కిష్కింధకు
న్ననఁ రాజున్నిలుపంగఁగూడుననఁగం•దాఁజాంబవంతుండనన్॥ 196

చ॥ నడివడియింద్రుఁడేరి రహిఁ•వందనముంబొనరించి దేవ! తాఁ
బొడిచెతొడిజె పెంపుఁగూర్మిదమ•తోడనుబల్కుమటంచుఁ వానరేం
ద్రుఁడుకెలఁగంటిగాఁ గమి•రోవిరిబోఁడులఁ వాయిదమ్ములం
గడువడిబంపుమంచుఁ గృపఁ•గన్గొనిపంపుడు వేగనాపుడున్॥ 197

శా॥ ఔరా! వానరరాజుఋక్షవిరజుం•డా! పుత్రుఁజుట్టంబ కా
దా! రారమ్మని కూరుచుండమని తం•త్రక్షేమలాభమ్ములం
గారాబమ్మునవడ్గి నేననిపెదం•గాదాయటంచన్నఁదో
స్తోరానేగెను దెల్లగౌరువెలబొం•టుల్ గాణలుంజాణలున్॥ 198

ఋక్షవిరజాదులు కిష్కింధలోఁబ్రవేశించుట.

మ॥ అటుగిష్కింధకునేగి యామరుదినంబం•దందఱుంగూడి యం
తటఁగ్గైసేసి సపుత్రుఋక్షవిరజుం•గ్గంధేభరాజమ్ముపై
నటుగూర్చుండఁగఁబెట్టిదండ వెలబొం•ట్లాడంగఁవాద్యమ్ము లం
తటఁ మ్రోయఁబుంటభేదనంబుఁజొఱి రం•దంబొప్పఁవాగందఱున్॥

ప॥ ఇట్లంతకుఁమున్న చెన్నుమీరఁగ్గైసేయఁబడి "నిత్యకళ్యాణమ్ముం బచ్చతోరణమ్ము" నైవెలుంగు శ్రీమత్కిష్కింధానగరమ్ముఁజొచ్చి ప్రోలిసోయగంబునకచ్చెరువందుచుఁ బురవీధినూరేగి వియచ్చరరాజరచ్చలచ్చినవలబుచ్చు రచ్చపట్టుంజేరి ఋక్షవిరజుండు దాను

రాజుగను వాలియువరాజుగను జాంబవత్సుషేణాదులు మంత్రిసత్తములుగను దక్కువారలంతంతఁగొల్వ గొల్వుదీరి పూజ్యంబగు కపిరాజ్యంబు రాజనీతిమెఱయఁ బరిపాలింపుచుఁ సుఖంబునందంబుమీరనుండిరంతఁగొంతకాలంబునకు 200

సీ॥ వులుమీరఁయౌవనపఁ•టిష్ఠితఁధీరతనొలి వాలి సు
గ్రీవులుమీఱివారిగడుఁ•ప్రేముడిథాత్మజాఁడ్రెట్టివిద్యలన్
జీవులుగాఁగఁ జేసియుఁ•నీతులఁ జేసిమహీంత లేశసం
భావులుగాఁగఁ జేసెగఁరి•మన్ విలువిద్దెలలోనసర్వులన్॥ 201

క॥ అక్కపిరాణ్ణందనములు లుక్కపిరంగీతునుకలు•చుక్కనెంతేఁ
జక్కనిప్రోయాంధ్రకునా చక్కనిరాయలుతలంప•సర్వజ్ఞులహా!॥

క॥ కలలోనైనంబొంకరు తలలోనాలుకలుమంత్రి•తల్లిజలకు నీ
యిలలోఁమార్తురకుం గుండెలలోగాలములువారిసం•బోలబోరుల్॥

వ॥ ఇట్లు సంపూర్ణపూర్ణిమాచంద్రుని నిందసల్పు ఋక్షవిరజునందనులు దినదినప్రవర్ధమానులై యుండిరనిపల్కుటయు నటమీద వారలెభ్భంగిఁబ్రవర్తిల్లిరెఱిఁగింపుఁడని గట్టుదొరపట్టి రసారఘుపెచ్చరించిన వసువునశౌనకాదిమహామునులు సూతునడుగుటయు. 204

ప్రథమాశ్వాసాంతపద్యములు.

కం॥ శ్రీరాజాంబకుమారా! మారాజసదాబ్జభక్త•మానస్యసుధీరా!
ధీరాజతోనుదారా! ధారాధరదాహభోగ! ఘనశ్రీరాజా!॥ 205

ధ్రువకోకిల. సకలసద్గుణసంచయా! బుధ•జాలసన్నుతసన్నయా!
సకలబంధుజనప్రియా! కవి•జాలవంద్యశుభోదయా!
వికటశాత్రవహృద్భయా! హత•భీకరాఘచయా! మహా
హికకాచలటక్షైర్యధుర్య! వ•రైల్లగడ్డపకీరయా! 206

ఖడ్గబంధము

క॥ సారతరధీరమాకర! కీరవిరధవిభశరీర! కృతిహిత! పరమా!
మారమణభక్తకామ! పకీరనునామ! కులసోమ! కృష్ణవిరామా

కందగీతగర్భితచంపకము.

వరకవనప్రియా! మహిత♦వైభవ! సన్మృదుమంజువాక్య! బం
ధురహృదయా! మహావినయ♦ధుర్య! దయామయ! వీరవర్య! శ్రీ
కర! భవకింకరా! సుకవి♦కంజవనార్యమ! సూరివర్య! సా
దర! సునయాకరా! ప్రకట♦ధామ! పకీరయభవ్యనామకా! ॥ 208

గర్భకందము.

కవనప్రియా! మహితవైభవ! సన్మృదుమంజువాక్య♦బంధురహృదయా!
భవకింకరా! సుకవికంజవనార్యమ! సూరివర్య!♦సాదర! సునయా! 209॥

గర్భతేటగీతి.

మహితవైభవ! సన్మృదు♦మంజువాక్య!
వినయధుర్య! దయామయ!♦వీరవర్య!
సుకవికంజవంజవనార్యమ!♦సూరివర్య!
ప్రకటధామ! పకీరయ♦భవ్యనామ! 210

మాలినీవృత్తము
పరమకులపవిత్రా!♦పండితాంభోజమిత్రా!
వరకవిజనమిత్రా! వైరిసందోహజైత్రా.
గురుతరసుచరిత్రా!♦కోటయాఖ్యాత్మపుత్రా!
స్ఫురదురుఘనగాత్రా!♦ముత్యమాంబాకళత్రా! ॥

గద్య

ఇది శ్రీమదచ్ఛాంధ్ర సిరోష్మ్య సిగ్గద్య నృగచరిత్ర" కృతివిరచనాచాతు
రీధురంధర సద్యశోబంధుర కౌండిన్యగోత్ర కలతాపస్తంబసూత్ర
చతుర్విధకవితామతల్లి కాబ్జరాజాన్వయపయఃపారావార రాకా
కైరవమిత్ర నృసింహామాత్యపౌత్ర ముంగాంబా శేషా
చలామాత్యపుత్ర సుధీజనవిధేయ హనుమంత
రాయనామధేయ ప్రణీతంబైన "శ్రీమత్సు
గ్రీవపట్టాభిషేకంబను మహాకావ్యంబు
నందు ప్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

శ్రీసీతారామాయనమః.

శ్రీమత్సుగ్రీవపట్టాభిషేకము.

హనుమత్కవీయము.

(ద్వితీయాశ్వాసము.)

కం॥ శ్రీమత్కిష్కింధాపుర ధామ! కవిస్తోత్రనామ!♦ధరణీతనయా
కామపదాంబుజసేవా కామ! పకీరయసనామ! ఖరకరధామా! ॥ 1

కం॥ అటమీఁది తెలుఁగువినుఁడు
త్కటకరుణాంజంద్రధరుఁడు ♦ కాళికిక్షితిభృ
త్కటకమున నుడుపు వసువున
నటసూతుఁడు సెప్పెమునుల ♦ కాపైసికతన్ ॥ 2

సముద్రమథనాదికథాసంగ్రహము.

చ॥ క్రమముగఁ బాసవాల్ దోరలు ♦ రక్కసులున్ సుధఁ గోరిపాల సం
ద్రము నెపుకుండమంధరధ ♦ రమ్మనుకవ్వము. బెట్టి మేటిలా
గమునికి జేసి త్రాడుఁగడు♦గట్టిగఁ జుట్టి కరమ్ముఁ బట్టి ధై
ర్యమడరఁ గామథింప మహి♦తార్భటిఁ బుట్టె విషమ్ము తోల్తనే॥ 3

చ॥ కలిగిజగమ్ములంగలఁచ♦గానళికాశ్వుఁడు భ్రమింగ నంతనాల్
గలిగినసంయముల్ గొనిరి♦గంధగజేంద్రము వెల్లగుఱ్ఱముం
గలిగిననింద్రుఁడుం బలియుఁ♦గైకొనిరిందిరయున్ మృగాఙ్కుఁడుం
గలిగిర మేశువక్షమల♦ఖస్థలముంగయిసేసి రంతటన్ 4

కం॥ కొమ్మలొమేలిమిచివురుం
గొమ్మలొమరుకత్తలాని ♦ కొమ్మలొజగిగీల్

బొమ్మలోఁ పైఁడిమెఱుంగు
బొమ్మలోనా వేల్పుటాండ్రు • పుట్టిరి జలధి॥

తారవర్ణనము.

క॥ అవ్వామాక్షులలోనం బువ్వారుంబోఁడి తార • వొల్చును వలరా
గ్రొవ్వారు మదపు టేన్గన మవ్వంపుంబువ్వుబోండ్ల • మానికమనఁగన్॥

ఉత్సాహము. పల్లవోష్ఠి జవ్వనంపుఁ • బాలవెల్లిలోని తా
బేళ్లు గోడెమీలు సుళ్లు • బెంగరుళ్లు నుర్వ్వి మీఁ
గాళ్లు కనులు లోతుబొడ్డు • గల్కిముత్తరుల్ నవుల్
ద్రుళ్లుగాఁగఁ దండ్రిఁబోలు • తోయజాక్షి నాఁదగన్ 7

సీ॥ కల్వలోఁ పెనుఱూను • చెల్వలోఁ తుమ్మెద
చెల్వలోఁ కఱిపుల్గు • చెల్వలోక్కొ
తేటులోఁ కఱిమబ్బుఁ • దాటులోఁ నీలంపుఁ
గూటులోఁ కఱినాచుఁ • దాటులోక్కొ
పంజులోనును పైడి • గిండులో జక్కవ
గండులోఁ పొందమ్మి • చెండులోక్కొ
మించులోఁ హొందీవ • సంచులోఁ పవడంపు
సంచులోఁ రిక్కల • మించులోక్కొ
తే॥ నాఁగఁదనరారు నాయొల • నాగకనుల
తీరు గొనబారు పెన్నెరుల్ • కారు ఛనుల
సౌరు బెడగారు మెయిడాలు • తీరు కనులఁ
దీరుగాఁ గాంచు నిలలోని • వారికబల!॥ 8

చ॥ తెలివపిఱుందు నెన్నొసలు • దిన్నెలతోఁ నెలతోఁ నెదిర్చెహం
బరువఁపుగుబ్బలుం గొమము • మందరముం దరముర్ హసించెదుర్
సిరిగలమేను నెన్నడలు • శ్రీకరినింగరినిన్ గలంచెదుర్
హారువుగఁ గెల్చుఁ గొను రద • మంబరముం బరమాపు మల్లికన్॥ 9

క॥ వేళ్లాకన్నుం గవ తా బేళ్లామీఁ గాళ్లు గోళ్ల • పెంపులు రిక్కల్
చాళ్లా చొక్కఁపు మావిచి వుళ్లా పదయుగము పువ్వు • బోఁడికి నహా హా

సీ॥ తెలివమేల్ తలకట్టు • దీర్ఘమ్ములై యొప్ప
గుడిరీతి శ్రవణశ • ష్కులికలొప్పఁ
గొమ్ములలాగు కం • దమ్ములుఁ గనఁ నొప్ప
వానిదీర్ఘము చూపు • వరుస నొప్ప
నేత్వమైత్వము పాటి • నెసఁగు హస్తయుగమ్ము
నోత్వమ్ముగతి బొమ • లొప్పియుండఁ
బుత్వమ్ము తో నాసి • కెత్తువచ్చఱసున్న
తో నెన్నొసల్ తుల • తూఁగుచుండఁ
తే॥ నాభికూపమ్ము నెఱసున్న • నాఁగ నొప్ప
ఘనకుచములను స్వారయు • గమ్ము నెప్ప
డెన్ను నంచనఁ జెలి యొడ • లెల్లగుణిత
పద్ధతి నిఁదగెనని వేఱె • పలుక నేల॥ 11

ఆ. వె॥ "ళా"సుమధ్యముమహి • ళా సుమధ్యమునవ్వఁ
"దా"పిఱుందునగుఁగ • దా పిఱుందు
"ళా"ప్రకారమవుబ • ళా! ప్రకారము నెన్నఁ
"దాని"యెదనుతించు • దానియెదను॥ 12

తే. గీ॥ నెఱులు నేరేడుఁబండులు • నిమ్మపండ్లు
దోరఁపుంగబ్బిగుబ్బలు • దొండపండ్లు
గెంపువాతెఱ దాకపం • డ్లింపుగుల్కు
పల్కుమఱిపండ్లుమడమలు • పడఁతికహహా!॥ 13

చ॥ లలితవిలాససంపదలఁ • లక్ష్మికిఁ జెల్లెలు సోయగంబు సం
గలితవిలాసలైన సుర • కాంతలకున్ సహజాత సద్గుణో
జ్జ్వలితవిలాసలం గలశ • వార్థికిఁ బుత్రి తరంబ యెన్న నా
కలితవిలాసకాకె సరి • కాకమఱొక్కతె కల్గునే కనన్॥ 14

క॥ ఈదృశవిలాసతత్సతి తాదృశశరథిజనియించి • తనతండ్రియెదన్
సాదృశ్యరహితమైనమ్మ గీదృశగంటినను పెంపొం • గంగలిగించెన్॥ 15

తారనుమోహించి వాలి సుషేణులామెకేల్దోయిఁబట్టుట.

క॥ ఈకరణిఁగలిగిదివిజని
కాకరని భవదనలంద♦జాలనెఱిని ర
త్నాకరము వెడలివచ్చె గు
ణాకరుఁడగుపురుషుఁదనకు♦నరయుటకోనన్॥ 16

ఉ॥ అంతకుమున్ననచ్చటికి♦నైంద్రసుషేణులువచ్చియుంటఁ ద
త్కాంతనుగాంచి దానిమొస♦కంపుటొయారము దానిచొక్కఁపుం
గాంతియు దానిసోయగఁపు♦గల్మియుఁదానిజగానడల్ హొయల్
భ్రాంతినిముంచుదానినెఱి♦వాల్ నునుజూడ్కులతీరు నెంచుచున్॥ 17

చ॥ పనివిని చెంతకయ్యెడన♦భంగనఖద్యుతినింద్యదారఁమో
హినియపరావతార మణి♦హేమసమంచిత తారహారఁ స
త్యసిచయవాక్ప్రచారఁ తత♦త్రైధికతాపవిదారఁ సజ్జన
ప్రనిచయకీర్తనీయగుణ♦వారను దారనుదారుగాంచుచున్॥ 18

ఉత్సాహము ఎదురుగానుబోయివార♦లిరువురుఁజెనప్పులం
గదురుమోములందదీయ♦కాంత కేలుదామరల్
గుదురుగాఁస్వహస్తములను♦గోర్కెమీరఁబట్టిరా
యదురుబెదురులేకతమక♦మంతకంతకెచ్చఁగాన్॥ 19

ఉ॥ దాపలికేలఁవాలితన♦దక్షిణహస్తమునన్ స్వకీయవా
దాపలికేలునోలిఁదన♦దక్షిణపాణిసుషేణునిన్ వలం
దాపలిప్రేవనెంతయు ము♦దంబుననిట్టులు వట్టినిల్వఁగాఁ
దాపలిప్రేవకై తిరిగి♦తార సుషేణునితోడనిట్లనున్॥ 20

తార సుషేణునితోఁ వాలితోఁ బ్రసంగించుట.

మ॥ చెలిఁగాంధర్వమునం గొనందలచితే♦స్త్రీదక్షిణంపుంగరం
బలరం బూరుషుఁడైనవాఁడు పెడకై♦నాటన్వలెం దానికి
న్వాలిగాఁదా పెడకైనిబట్టితివి తం♦డ్రీ! నీకికేనాలిఁగా
నెలమిం బెంపుసుపట్టినాదునను నెం♦తేబెంపుమాకూర్మిమైన్॥ 21

మ॥ అనివాలింగని పూరుషాగ్రణిమహా♦హ్లాదంబుతో నేలు న
న్ననివార్యంబగుప్రేమ నీకడలి నీ♦కైకల్గఁగాఁజేసెనన్
వనజాక్షుండతఁడేమిగాఁదలఁచెనో♦స్వాంతంబునం దట్టులా
వనజాతాసనపౌత్ర! ఋక్షవిరజా♦పత్యంబ! నిన్గోరి జ
వ్వనముంజన్నియవట్టియుంటిఁ ఫలియిం♦పంగంటినాకోరికల్॥ 22

చ॥ జిలిబిలితేనియల్ నుడులఁ♦జిల్కుచుఁగుల్కుచుఁబల్కునాజగా
కులుకులదొంతివాలిగని♦కోమలినేలఁగఁగంటినంచు నీ
పలపులయుక్కఁజక్కని ప్ల♦వంగశిఖామణి వాలికిచ్చి నా
కులముపవిత్రతంజలిపి♦కొంటినటంచుసుషేణుఁడందగన్॥ 23

తారావరారోహా వివాహము.

శా॥ చాలంజంకలుగొట్టికొంచునగుచుం♦జంద్రాస్యతారంజగా
బాళింగైకొనిప్రోలికేగి వెనుకం♦బ్రాజ్ఞుల్ముహూర్తం బొకం
డాలోచించివచింప దారకు మహా♦హ్లాదమ్ముతో వాలికిం
ద్రైలోక్యంబునుమారుమ్రోతలిడవా♦ద్యవ్రాతముల్ మ్రోతకున్

ఉ॥ శ్రీసురుచిప్రహాసుఁడు సుషేణుఁడు శేషవిశేషశేముషీ
భాసురుఁడాగమోక్తవిధి♦బంధురబంధుజనాభిరమ్యమై
భాసురవజ్రపాణివిభ♦వంబుహసింపఁగఁజాలు వైభవం
బైసురవంద్యమైతనర♦నాయెడఁజల్పెవివాహమెంతయున్॥ 25

సుషేణుఁడు తారనత్తింటికనుచుట.

ఉ॥ చిత్తమువొంగనీకరణిఁ♦జేసివివాహముఁ గూతునట్లు మేల్
హత్తులఁగత్తలానులను♦నందఁపుఁరోవిఁబోండ్లు లోనుగా
నత్తఱినిచ్చిపుచ్చెఁరహి♦నందఱునందరుదందఁముందుగాఁ
గత్తులుదూసిసద్భటని♦కాయములోరలబాఱుదీరఁగాన్॥ 26

క॥ తారామనోహరుఁడుగాం
తారత్నముఁగూడిగృహము♦నకునరిగినటుల్
తారామనోహరుఁడు గాం
తారత్నముఁగూడిగృహము♦నకుఁ బ్రడరిగెన్॥ 27

వ॥ ఇట్లు గృహంబుఁ జేరి 28

వాలి తారతోఁ గూడి విహరించుట.

ఉ॥ చందురుకాలమేడలఁ బ♦సందగుకుందవనంపువాడలం
గందఁపుఁజెట్లనీడల జి♦గాజిగతమ్మికొలంకుజాడలం
గందుదురంపుఁదోటలఁ జో♦కాటఁపుఁబాటఁ వింతమాటలం
జందనగంధితార కపి♦చంద్రుఁడు వాలి సెలంగి రెంతయేన్॥ 29

తార నీరుమోయుట.

ఉ॥ ఆకరభోరువీకరణి♦నైంద్రినిఁ గూడి మెలంగి వేకటిం
శోకరహింగనెన్ మగఁడు♦జుట్టలు దల్లియుఁ దండ్రి హాళినిం
బ్రాకటరీతిఁ గాంచఁగఁ స్వ♦వంశజులెల్లఁ దుఁజాల నెంచగాఁ
వేకటకల్కి యంచఁగడు♦వేడుకఁ జేయఁగఁ దోడిచేడియల్॥ 30

ఉ॥ చెక్కులు తెల్లవాయెఁ నెఱి♦ జేఁగడియాలు వదుల్లనాయెఁ జ
న్నుక్కులు నల్లవాయె మొగ♦ముంగడు వెల్వెలబోయె మంటిపై
నెక్కుడుగాఁగఁ బోయెఁ దమి♦ యేమిరుచిం పకపోయె భోజ్యముల్
ద్రొక్కుడు సెందుఁదాయె నడ♦ తోయరుహాననకాయెడం దగన్॥ 31

తే॥ కోమకుఁ జుట్టుముల్వట్టిన ♦ రమణిఁ గాంచి
తియ్యనైయుమ్మి విషమైన ♦ దేమిమ్రింగ
నన్నుఁ బుక్కిటఁ బెల్లంబు♦నంగిటఁ విష
ముంచి పల్కన్ను లిట్లని♦ యువిదనవ్వె॥ 32

క॥ ఆనళినయన నిరుపేదై నకవును బలియుండ్రివళు♦లాగెంగడు బీ
దైనయతడడరిదొఁకఁ మ్మాదైనఁ బూరువు వారు మనెద♦ రాధరలోనన్॥ 33

ఉ॥ కమ్మని మోవినాననెస♦కమ్మున రాయిగనడ్డపెట్టు రా
రమ్మని కౌఁగిలించఁగభ♦రమ్మని మెల్లగఁ గౌఁగిలించు తే
లెమ్మని కాముకేళికవు♦లెమ్మని యెట్టులొమాన్పవేయఁ గో
కొమ్మని కమ్మపీడియముఁ ♦ గొమ్మని తాంతపుటూర్పుమైనిదుర్॥ 34

క॥ లలనామణికీపగిదిని నెలలన్నియుఁ వరుసఁ జెండి ♦ నీళ్లాడెడునా
నెలలరుగుదెంచె విందుల్ల కలనాదమ్ముమించె కొడుకు♦గలుగునటంచున్॥

కుమారోదయము.

శా॥ ఈశీలం గ్రహపంచకంబు రవితో♦ నేకంబు కానట్టిదా
మేశౌలగ్నమునందుఁ గాంచెఁ గలహం♦సీయాన రామామనో
జ్ఞాలంకారు రమాకుమారసుమనో♦జ్ఞాకారదూరుం గపీం
ద్రాలంకారుఁ గుమారుఁ దిజ్ఞ్నిచయసం♦ వ్యాప్తప్రభావారునిన్॥ 36

వ॥ మఱియు నాకుమారతిలకంబు జననంబునొందుసమయంబున. 37

క॥ ఆడిరి రంభాదులు రహిఁ
బాడిరి గంధర్వపతులు ♦ బలియుండగు నం
చాడిరి పెద్దలు వేల్పులు
కూడిరి కురియుచుఁ సురాగ ♦ కుసుమఁపుసురుల్॥ 38

మ॥ తనయుం డుద్భవమైనవాఁడని ప్రమో♦దంబార నాలించి ఖ్యా
తనయుం డైంద్రి వినిర్మలాంబువులనే♦ తానమ్ముఁ గావించి యా
తనయుం గాంచి సువర్ణరత్నచయముల్ ♦ దానమ్ములిప్పించెఁ దాన్
తనయుల్ మెచ్చఁగ నిచ్చు భూసురలకుం♦ దాతృత్వమేపారఁగాన్॥ 39

తే॥ నిండువేడుక నిటువిందు ♦ లుండ రెండు
తలలు కుదురుగ నేర్పడి తనరఁగఁ బది
దినములే తొందరయుఁ లేక ♦ చనిన వెనుక
పురిటినీళ్లను బోసిరి ♦ పొలఁతులెల్ల॥ 40

తారాకుమారునకు నామకరణమ్ము సేయుట.

క॥ చట్టననంతటఁ బెద్దలు పెట్టినముహూర్తమున వాలి♦ బిడ్డకు సిరికిం
బట్టనఁగఁ జాలు నొకనెల కట్టునరహిఁ బారసాల♦ గావించిరహో!॥ 41

క॥ రంగదుడురాజమణిలస దంగదుడు మహోగ్రతరర♦ణావనికద్రూ
జాంగదుఁడు వీఁడటంచు ప్ర డంగదుఁడని పేరు బెట్టి♦ రాశిశువునకున్॥ 42

క॥ జోజో తారానందన! జోజో తారావరాభ♦సురుచిరవదనా!
జోజో తపనీయాంగద! జోజో యంగదయటంచు♦ జోలలు వేడ్కన్ 43

క॥ బంగారుతొట్లలోపల రంగారుగుమారు నుంచి♦ రాజనిభాస్యల్
సింగారఁపుఁబవడఁపుఁజేల్లం గారమెలర్పనూచి♦ రహిఁ బాడిరహ!॥ 44

వ॥ ఇవ్విధమ్మున సక్కుమారరత్నమ్ము బాలకాలానిధివితమ్మున దిన
దినప్రవర్ధమానుండై వెలుఁగుచుండెఁ దదనంతరంబ 45

వసంతర్తువర్ణనము.

ఉ॥ మావులపంట పూవిలుతు ♦ మావులునోఁచిననోముపంట నె
త్తావులఁజిల్కకుంట పలు ♦ తావులుసిక్కెడుజాజితంట క్రొం
బూవులవింటిదంట నెర ♦ పూనికకుందగినట్టిజంట బల్
కీవులఁగుల్కుతేంట్లదగ ♦ డించెడునామనిదంటవచ్చెనో॥ 46

సీ॥ కర్మశేషమ్ము భు ♦ క్తమ్మొనర్చికొనని
వసుధపైఁజేరు జీ ♦ వవ్రజంబొ
జీవవ్రజంబులో ♦ జీవించిముదిసికా
యమ్ములనూడ్చు మ ♦ ర్త్యవ్రజంబొ
మర్త్యవ్రజంబులోఁ ♦ మహితులఁదేఁగర్త
వంపవచ్చురమేశు ♦ భటచయంబొ
తద్భటవ్యూహమ్ము ♦ దాల్చవచ్చుకడాని
డంబుమీరినదుప్ప ♦ టములడంబొ
తే॥ నాగఁదగువంగపండుల ♦ నలువుమీరు
పాంథులకుఁబర్వనిపరుపుల్ ♦ పగిదిమీరు
పలువితఁపుఁజెట్లగమిక్రిందఁ ♦ జెలువుమీరు
నామనికిముందురాల్ పండు ♦ టాకుబాజు॥ 47

ఉ॥ డీలువడంగఁదోలెఁ బిక ♦ డింభకపాళినిఁ దాఁదలాత్మ గే
హాళులనుండనీక విర ♦ హార్తలగుండెలుతల్లడిల్ల హిం
దోళమునాలపించి రల ♦ ద్యోపురకాంతలు త్రెంచెదోట్లు వృ
క్షాళులఁబెల్లునల్లుకొను ♦ నాగురివిందఁపుఁదేనెనానుచున్॥ 48

సీ॥ మవ్వంపుటెలమావి ♦ మ్రాకుకొమ్మలుకీవి
నలరుపెండిలిపేరఁ ♦ టాంద్రుగాఁగఁ
గిలుకుపెల్లుగనఁగుల్కు ♦ చిలుకకోయిలపల్కు
కొమరారుబల్ వాయి ♦ దములుగాఁగఁ

దేనియల్ గ్రోలి మ ♦ త్తిల్లినతేంట్లమో
కప్పువ్రేలిమిపొవల్ ♦ చొప్పగాఁగఁ
వలపుమోపరిరాల్చు ♦ బలుమల్లెపూచాల్పు
నాలుమగలతలం ♦ బ్రాలుగాఁగఁ
తే॥ సుమలతావళిమంగళ ♦ సూత్రములుగ
నలరుపొడితిన్నెపెండిలి ♦ యరుగుగాఁగఁ
మాధవుఁడువనలక్ష్మికిఁ ♦ మగఁడుగాఁగఁ
నవనిఁబెండిలిసేసెఁదా ♦ నరుదుగాఁగఁ 49

తే॥ అనుఁగుటల్లుండయిన మాధ ♦ వునకుఁగూతు
రైనవనలక్ష్మికిప్పించెఁ ♦ భూనితంబి
నీమతల్లికానుకలెంతో ♦ ప్రేమమీరఁ
బచ్చనాకులునాఁబట్టు ♦ వలువతెవలు
పాదపములను నెచ్చెలి ♦ బారుచేత॥ 50

సీ॥ మవ్వంపుటీరపుం ♦ బడకటింటనుమల్లె
పూవుఁజొంపపుఁబాను ♦♦ పునసుగొమ్మ
గమిఁగ్రమ్మతలిరు మొ ♦ గ్గపులకల్ చివురుటా
కులనులిగిల్కప ♦ ల్కనతేనె
చెమ్మటల్ వలినాతి ♦ తెమ్మెరల్ నిట్టూర్పు
కలిగిమాధవునితోఁ ♦ గాటఁపుఁదమిఁ
బొన్నసేలకిపెన ♦ గొన్నచెన్నునఁమూరు
పోరుననెంతయు ♦ నారితేరి
తే॥ కొలనినీర్తుంపరల్ చిట్టు ♦ ములుగఁబూవు
గుత్తులందగు తెమ్మెరల్ ♦ గుబ్బమొనల
నల్పుగాఁగఁజూలాలిత ♦ నమునఁగాన
లచ్చికోమరుపిందెలబండు ♦ లగనెనహాహా॥ 51

మ॥ పరదేశంబుననుండుభర్తలమదిన్ ♦ వాంఛించు నిల్లాండ్రు సుం
దరులంగార్యపుటడ్డుఁదీర్చివిధవు వెం ♦ టంబంపుతల్లాండ్రు లు

ర్వరఁజన్నంబులొసర్చువాండ్రు చలివేంద్రల్ బెట్టు మొనగాండ్రు వం
దురు ప్రోయాండ్రునుగోడెకాండ్రునయి రం • దుంగందువాల్తాకులఁ

వ॥ ఇట్టులా పేరుటామని యాము లేనుఁగుగోమునమీరుచున్నంత నొ
క్కనాఁడు. 53

శా॥ వేగంటింబు రుడించు తండ్రికొలువు • న్వీక్షించి సుగ్రీవుఁడుం
గ్రీగంటం దనమంత్రులంగనఁగ మం • త్రివ్రాతమాఖేటకై
రాగంబూనె మహీశుఁడంచుఁ బురివ్రో • రాజిల్లఁ జాటించఁగాఁ
వేగంబోయలు వచ్చి రేమనుదు ను • ర్వీరుట్సురేంద్రాజ్ఞ హా॥ 54

తే॥ దేవతాంశభవుండౌట • నావిభునకుఁ
వేఁటయాడంగ మదిలోనఁ • వేడ్కపుట్టెఁ
గామరూపంబుకలిగిన • ఘనులయంశ
మఖిలసృష్టులఁ నైపుణ్య • మందుఁగాదె॥ 55

వ॥ ఇట్లా ఖేటఖేలనాధురీణులగు కిరాటులు వేఁటకనువగు మరువిండ్లవం
టివింట్లు రిపుభయదమ్ములగు భల్లమ్ములు తృణీకృతస్మరభల్లమ్ము
లగుబల్లెమ్ములు హతవిమతస్వాంతమ్ములగుకుంతమ్ములు సమరజయ
ప్రదమ్ములగు తోమరమ్ములు ఖండితరిపుజాలమ్ములగు భిండివాల
మ్ములు వలలు నుఱులు జవురుఁగండెలు బోనులు పగ్గంబులు మొద
లుగాఁగల సాధనంబులతోడఁ బల్లజుంజురువెండ్రుకలనడరు సొగసై
నసిగలతోడఁ గోడెమొకరితుమ్మెదలనీడబుచ్చు మీసమ్ములతోడఁ
బట్టుధట్టులతోడ జుట్టుబొట్టులతోడఁ గారుమొగిళ్లనాగఁజాలుజగా
యొడళ్లతోడ సొగసాగాలతోడఁ గత్తిడాగులతోడ ముతకదుప్ప
టులతోడఁ గుతుకంపుఁజప్పటులతోడ నేడనీడుజోడులేని సొగసూ
నివచ్చి వియచ్చరరాజు రచ్చలచ్చి నవలఁబుచ్చు రచ్చపట్టుఁజొచ్చి
యొకవంకవారి మొదలుగాఁగలకుమారరత్నంబులు కొండొకజాంబ
వదాదిమంత్రిసత్తములు తక్కువృక్షచరులంతంతఁగొలువుదీరి దైవ
తశిఖామణులుగొలువఁ గొలువుండునింద్రుండునుంబోలె మెఱయు
చుండు ఋక్షవిరజుంగపిరాజరాజుఁగాంచి సభక్తిపూర్వకంబుగ

నమస్కరించి యువరాజునకంజలింజలిపి తమ్మురావించిన సుగ్రీవు
నకడ్డిలి మ్రొక్కి వేఁటకాయితంబయిచనుదెంచితిరేయని చిన్నితేఁ
డన సామి "సుగ్రీవాజ్ఞకు" దాఱుమాఱున్నదేయని యమ్మాయ
బోయకొలంపుఁబోయలిట్లనిరి. 56

గ్రామ్యపదయుక్తసీసము.

సూసినారయ్యోరు • సుందడిబొట్టీడు
తోఁకుచ్చుకొనియేదుఁ • దోసిసంపెఁ
గాసిగాఁడిడండి • కైగల్ మెకాల్ కంట్లఁ
జాలుచ్చుకొని మొన్న • తోలుకొచ్చె
బాసిగాఁడిడండి • బాస తెందసియని
సెరబమెగానొక్క • డిరుగ మొడిసెఁ
మోసినోడీడండి • ముట్టెమెగాల్ జోడు
మాసంబుతరొత్త • మాలొపెద్ద

తే॥ యీండ్లతల్లన్నిడోడండి • యీరిగాడు
బెబ్బులేటాడిత్రోఁజేడు • దొబ్బలేడు
పెగ్గగగ్గోడునాత్రోటి • నిగ్గలేడు
పులుఁగువేటన్న సిగఁడు బుఱ్ఱిగోడు॥ 57

వ॥ అందుఁ గొందఱుబోయలిట్లనిరి. 58

సీ॥ హరిణాక్షభృద్ధస్త • హరిణపోతమునైనఁ
వలకుఁలోఁజేయునీ • పదములాన
పరమేశ్వరీవాహ • దరఁముబోనుననైనఁ
వడిబడఁజేయుఁనీ • పదములాన
ధర్మరాజుహయంపుఁ • దంటనైనంబైనఁ
బడిలొంగఁజేయఁనీ • పదములాన
కకుబంతములహస్తి • ఘటలఁబాహులనైనఁ
బట్టగాఁడాయునీ • పదములాన

ఆ॥ ఈసివంగిమిత్తి ♦ యీమల్లెపూగుత్తి
ఈపిరంగిగుండు ♦ లేపిగండు
ఈకడానికంటి ♦ యీమగవాబంటి
ఈతుపాకిముషము ♦ యేమకొంతము॥ 59

చ॥ కవిసెడుమీఁదికింబడి ♦ గజ్జెలపట్టెడ మ్రోతఁగోడె బి
ట్టవిసెడుగుండెపట్టులు మ ♦ హార్భటిసూడఁగడంకఁదాకినం
బవిసెడుజుండికుక్కలివి ♦ పక్కుకుఁముక్కులఁజక్కనొక్కఁగాఁ
గవిసెడుడేగబారులవి ♦ కాంచుమటంచుఁవచించుచెంచులన్॥ 60

వ॥ ఇంచుకంత క్రీగంటవారించి మ్రోలఁ దిలకించునంతలోన 61

ఉ॥ పోఁతిమిమూనికంపుఁ మొగ ♦ ముట్టునుబిలిగ ఖుల్ తలాటము
న్వాఁతిమెఱుంగుఁ బాణములు ♦ నారసఁపుం బొది గత్తివిల్లు సు
ప్పాఁతిమెఱుంగుఁ ముత్తియఁపుఁ ♦ బక్కెరఁ బల్లమువాగెఁ బన్నికం
ఖాఁతిమిహింగలట్టిడినిఁ ♦ గైకొనిసాహిణి తెచ్చెఁ దెచ్చినన్॥ 62

వ॥ అంత సుగ్రీవుండు 63

మ॥ మునుముల్ బుల్గుల రాచవాబొమిడికం ♦ బున్మూలవాగత్తళం
బునుసుప్పాణిమెఱుంగుముత్తెఁపుసరం ♦ బుల్ మేల్మిచౌకట్లజో
డునుహొంబట్టుజిలుంగు రెంటెమునునీ ♦ టుంగుల్కుకస్తూరిబొ
ట్టును మేల్ చందురుకావిదట్టియునునీ ♦ టుంగోటుమ్మొత్తావిచేన్॥ 64

క॥ ఈలీలం దాలిచి నెఱి గేలలకొరలవిల్లు ♦ గీల్కొల్పపొదిం
గాలనిడి కెంపుబావలు బాళినిసాంబ్రాణి నెక్కి ♦ పైనంబయ్యెన్॥ 65

శా॥ పైనంబైననిజోగులర్కజుపుకో ♦ భాగంబునందశ్వరా
డ్యానారోహణమాచరించి తమిడా ♦ యంబోయలున్మ్రొపులన్
వైనంబేర్పడఁబోనులున్వలలు శే ♦ వందాల్చి రాఁ బెండ్లికిం
బైనంబైచనులాగువోయెవనికిన్ ♦ వాద్యార్భటుల్ సెల్లఁగాన్॥ 66

వ॥ ఇట్లు చనునెడ 67

మ॥ జముగా రాబఁపుఁదమ్మఁగుజ్జుఁడదిస ♦ జస్యందనంబు న్మదే
భముగాఁ రేచితవల్గితప్లుతములొ ♦ ప్పం బాఱఁగాఁ గాంచి రం

దమునంజాలఁగసంతసింపుచటఁ జెం ♦ తంబాటచేలన్ మహీ
జములందోఁటలఁ బాటలంబయిరులి ♦ చ్చంగాఁ చుపూఁబోఁడులన్॥ 68

వ॥ కనుంగొని ముందట 69

ఉ॥ తమ్ములవిందుకందు కను ♦ దమ్ములనందముగుల్కఁగాంచెఁ స్వాం
తమ్ములనబ్బురంపడి ము ♦ దమ్ములఁ జెందఁగ బోయగుంపు నె
త్తమ్ములనుండిమార్గవిత ♦ తమ్ములజారెడు నెమ్మపాలఁ బా
తమ్ములకాగజారినిహ ♦ తమ్ములమైనకడింబిపాదులన్॥ 70

క॥ ఏనికలమస్తిమేదుల్ మానికములనేయికడలి ♦ మాద్రిగఁ బాఱం
బూనికవెదురులముత్యాల్ మానికములలాగుపరవ ♦ మఱితేఁడుగనెన్

హిమవన్నగవర్ణనము

చ॥ మృగధరుఁడైనవానిఁ ముని ♦ బృందముకొల్వఁగ నొప్పువానిఁ మిన్
సిగగలవానిఁ జందురుని ♦ నిందయొనర్చెడుకాంతివానిఁ బె
న్నగనధుసీతరంగముల ♦ నానెడు సౌదలవానిమేనకా
సుగుణయుతాత్మజాభిరతిఁ ♦ జొక్కెముదంబుధిదేలువానినిన్॥ 72

సీ॥ కన్నతండ్రియసూయఁ ♦ గన్నతండ్రియటంచు
నార్యయెవ్వనిగర్భ ♦ మందుఁబుట్టె
రాజశేఖరుఁడద్రి ♦ రాజశేఖరుడంచుఁ
బ్రార్థించియెవ్వని ♦ పట్టెఁగోసయెఁ
దానమేనగఁ మని ♦ తానమేనగమని
నవ్వమేనకఁ గూర్మి ♦ నెవ్వఁడేరెఁ
మొదవుపంటవలంతి ♦ యొదవుఁబాటవలంతి!
యన్నవత్సంబెవ్వఁ ♦ డయ్యెనాఁడు
తే॥ పల్లవులఁగూడి దైవత ♦ హల్లకేశు
ణలుస్మరక్రీడపొంటె కం ♦ దరము లెందఁ
గూర్మిమై నెమకుదురట్టి ♦ గుబ్బలదొరఁ
గన్గొనియెఁ గాము రాబట్టి ♦ గట్టుపట్టి!॥ 73

క॥ ఇటుగనితత్కటకమునకుఁ దటుకునఁబోయిసకలర్తు ♦ ధర్మంబులను
త్కటపర్ణపుష్పదళఫల పటలావృతవిటపిబహుళ ♦ వనముంగాంచెన్॥

క॥ కనిముదమునంది బోయలఁ
గనియిచ్చటమెకపుఁబనుపు ♦ గలవెక్కుడుగాన్
గనివానిత్రోవ నవిరా
గనివేఁటాడుమనఁవేడ్క ♦ గదురుగఁవారల్॥ 75

తే॥ వలలనొడ్డించిబోనులు ♦ వన్ని మెఱుఁగు
బల్లెములనీటెలంగొన ♦ పములఁబరపి
పూనిదిమెకంపువేటకుఁ ♦ బోయలంతఁ
బ్రొద్దుకొమరుండువారలఁ ♦ బురికొలుపుచు॥ 76

బోయలతోఁగూడి సుగ్రీవుఁడు మృగముల వేఁటాడుట.

ఉ॥ తాఁకఁగనిల్చుతత్తడిని ♦ దట్టికరమ్మునఁ జల్గువల్వచేఁ
జోఁకఁగ వల్లెవాటుడిపి ♦ చొక్కఁపుటంగిబిగించి ప్వేషుధిన్
వీఁకఁగదల్చి భల్లములు ♦ విల్లుజరీలునఁదూసి నెత్తముల్
గ్రీఁకఁగఁగ త్తలాని మమి ♦ కింపుచునేసికిరాటులార్వఁగాన్॥ 77

క॥ సింగంబులగ్రేళ్లురుకు కు రంగంబులమత్తమఘుక ♦ రప్రకలితమా
తంగంబులయంగంబుల భంగంబులుకాగగొట్టెఁ ♦ బటుదోశ్శక్తిన్॥

సీ॥ ప్రణతార్తిహారుఁడుమా ♦ రమణుండుశరణన్న
మనచుట్టముంబలె ♦ మనుప వేడ
ప్రజలధర్మాధర్మ ♦ పాళిఁదీర్పుయముండు
మనచుట్టముంబలె ♦ మనుపవేడ
యెల్ల ప్రేలఁబ్రోచు ♦ నల్లజేజేచెల్లి
మనచుట్టముంబలె ♦ మనుపవేడ
తమముఁబోఁదోలిచి ♦ త్తమెలర్చుజాబిల్లి
మనచుట్టముంబలె ♦ మనుప వేడ
తే॥ యనుచుఁదత్తస్థలమ్ముల ♦ కరుగనురుకు
కరణిఁబరువిడుజింకలఁ ♦ గాసరములఁ

సింగములలేళ్లనుగ్గాడి ♦ రంగుమీఱఁ
బాతెములఁబల్కుచాబోయ ♦ వాంఛ్రునారా!॥ 78

లయగ్రాహి. దట్టమగుపూఁబొదలఁ ♦ దిట్టమగుబోనులను
బెట్టికడుఁదాపునను ♦ గట్టుపయినొక్కం
డెట్టుమెకమల్కడగు ♦ నట్టుకనుమల్పుచల
చెట్టుపయివానికల ♦ గట్టుదొరచూల్ మేల్
తట్టువలువచ్చిరహి ♦ పుట్టఁగనిబోనులను
గట్టిడిన యేడికలఁ ♦ బట్టజనఁబోనుల్
జట్టునమూసిరహి ♦ పుట్టఁదమరాజునకుఁ
గట్టమునిబోయగమి ♦ పెట్టిరొగిముందున్ 80

వ॥ అంతనంతకానుజుండు 81

స్రగ్ధర. ఖండించెగండుమైను ♦ త్కటభయదఁపుఁసిం
గంబులంగొండగొల్లం
దుండించెందచ్చికాళ్లం ♦ దొడరుమెకములం
దుష్టశార్దూలపజ్తిం
జెండించెంగుప్పిపౌఁజుం ♦ జెఱుతకణుసులం
జెండెఁబోత్రివ్రజంబున్
వండించెన్మాంసమెల్ల ♦ న్వడినడినెఱుసుల్
బాడుపంచుబ్బుజెందన్॥ 82

క॥ ఉసికొలిపిపిడువఁ గుక్కలు
పసివట్టుచుఁబొదలఁదూఱి ♦ పందులమందం
గసిమసఁగెఁసంతసమ్మునఁ
విసరుచుఁదమతోఁకలడవి ♦ వెసఁదిరిగియహా!॥ 83

క॥ అత్తైములనుంచి డేగల
మొత్తమ్ములనెగురఁజేయఁ ♦ ముసరిచదలునం
జిత్తములలరఁగఁ బులుఁగుల
మొత్తమ్ములనీడ్చితెచ్చెఁ ♦ మొగిఁబోరకడకున్॥ 84

వ॥ ఇట్లు మెకమ్ములవేటాడు కిరాతులఁ బాటించి వేటయందుఁ జాల
బడలితిరింక వేటతమకంబులుడింపుఁడని వాలితమ్ముండు పలుకుట
యు నాచెంచునాయకులు 85

ఉత్సాహము. పుణుఁగుఁ గస్తురంటిపంప్లు ♦ బుట్టతేనె చాఱి ప
ప్పును సలుంగుకొమ్ము సవర ♦ పున్మెకాలు నక్కకొ
మ్మును జవాది మేలిపీలి ♦ పులుగుగఱులు గప్పురం
బునెగిఁ బుట్టనించి నెరకుఁ ♦ ముందుఁ బెట్టి మ్రొక్కిరన్ 86

క॥ మన్నించిపసదనమ్ముల
నెన్నఁగ మంత్రితతిచేత ♦ నిప్పించిరి హిం
డిన్నగఁ బురమునకఱుఁగఁగఁ
దన్నగచరయూథపుండె ♦ దండలఁచి వెసన్॥ 87

ఉ॥ పిల్లులకుంబలెందిరుగు ♦ బెబ్బులిపిల్లలఁ మేలిమూలికా
వల్లుల నెల్గుబిల్లలను ♦ వల్లిమతల్లులఁ దివ్యమల్లులౌ
భిల్లులపిల్లలంబునుగు ♦ బిల్లులపిల్లలఁ బల్ జవాదినుం
బిల్లుల నెల్లనల్లఁగొని ♦ వెల్లుచొకానొకచోటఁ వేడ్కమై॥ 88

సుగ్రీవుండు శంభరీపురీవనంబుఁ జొచ్చి విశ్రమించుట.

మత్తకోకిల. మత్తకోకిలశారికా శుక ♦ మంజునాదవిచిత్ర సం
పత్తికిన్నిఖిలర్తుధర్మవి ♦ భాసమానమహీజ సం
పత్తికిన్నవపంకజాకర ♦ పద్మబంభరగాన సం
పత్తికిన్నెలవైతనర్చిన ♦ వన్యమొక్కఁడుగన్గొనెన్॥ 89

మ॥ కని తత్పాలకలోకముంగరుణ దొ ♦ ల్కంబల్కి పిల్పించి పా
వనమానీవనపాళిఁ బాళిమెయి నే ♦ భద్రాఖ్యకాంతాళిగో
మునఁ జెల్లాడెడుచోటులో కడిమి నే ♦ భూపాలుడీభూమిఁ సం
తనగాఁ బాలనఁ జేయునో తెలుపు మ ♦ న్నన్వారలుం బ్రీతిమై॥ 90

ఉ॥ ఇట్టనివిన్నవించిరి ప్ర ♦ హృష్టమనస్కులునౌచునాజగా
జెట్టనిగాంచి దేవ! గుణ ♦ సింధు వుదారుఁడు గూర్మిఁగన్న యా

పట్టెనిరంతరంబుఁ దన ♦ పైదలిపిండుకడిందిపోడి మిం
జుట్టునుఁ గూడి రాగఁ సాగ ♦ సుంగులుకుంజరియించుసీవనిన్॥ 91

ఉ॥ ధీరుఁడు భూరిభూమిధర ♦ ధీరుఁడు సద్గుణవారుడర్థి మం
దారుఁడు భూరిభూషణుఁడు ♦ దారుఁడు శూరుఁడు వైరివీర సం
హారుఁడు నీతిసత్పథ వి ♦ హారుఁడు వార్ధిగభీరుఁడైన యా
తారుఁడు శంభరీసమభి ♦ ధానమునీపురి నేలుచుండెడిన్॥ 92

చ॥ వెలయఁగ నిట్టువల్కి కడు ♦ వేడుకదియ్యనిపండ్లుఁ బుప్పొటు
త్తులలరుఁ దేనియల్ గరిమ ♦ తోనిడి మ్రొక్కినఁ బ్రొద్దుపట్టి వే
డ్కలలరఁ వానిఁ బుచ్చికొని ♦ క్రచ్చరఁ మన్ననఁ వారిఁ బుచ్చి నే
టిలఁ నసదోటలోఁ బటకు ♦ టీరములోఁ నివసించి కూర్మిమై॥ 93

ఉ॥ మూకలు జట్టుకొల్వ నెల ♦ పూవుల తేనియలాని జుట్టుపు
ల్గీకలఁ గట్టుపీవసల ♦ నెంతయుఁ బీవఁ భటాళి తియ్యనౌ
దాకలపండ్లతించుఁ బుప్ప ♦ దండలఁ దాల్చి ముదంబిఁ దేలుచున్
మూకలఁ ఱేఁడు బ్రొద్దుఁ రహిఁ ♦ బుచ్చుచునుండిరి శైలనందనా!॥ 94

రుమాకుమారి చెలులతోఁ వనవిహారంబున కేతెంచుట.

ఉ॥ అంతకు మున్న శంభరిపు ♦ రాధిపుకూరిమిపట్టి సూ రుమా
కాంత కుమారికామణుల ♦ ఖండకళావిభవంబులన్ రమా
కాంతకు నెత్తువత్తురనఁ ♦ గాఁదగి వెంటను రావ సేందిరా
కాంతకు దోహదంబిడుట ♦ కాయనఁ బోయెను గేళిలోలమై॥ 95

ఉ॥ తోరఁపు వేడ్కనెచ్చెలుల ♦ తోనిటు లింతులమేలుబంతి క
ర్పూరఁపుటంటితోటకయి ♦ పోవుచునుండఁగఁ ద్రోవఁ బోండ్లు సిం
గారఁపుఁ బల్కుపల్కుల జ ♦ గాజిగిచిందఁగఁ బల్కి పల్కుక
ర్పూరఁపుఁ బల్కుకాంతినగు ♦ మోములకున్నెఱుఁగీగిరాబళా!॥ 96

లయగ్రాహి. సొమ్ములబెడంగు వద ♦ నమ్ములహారంగును గ
రమ్ములమెఱుంగు కడి ♦ యమ్ములపసం దం
దమ్ములగుకంచుకయు ♦ తమ్ములగు గుత్తపుఁ గు
చమ్ములచొకాటను ము ♦ దమ్ములనిడంగా

నిమ్ములమెలంగెడు శు • కమ్ములజెలంగెడు పి
కమ్ములవలెంబలికి • నెమ్ములవలెన్ హం
సమ్ములవలెన్ నడచు • చుమ్మెలకనవ్వుల సు
మమ్ములనుగోయుచు వ • నమ్ములకఱుంగన్ 97

వ॥ ఇట్లుఱుగఁదదీయ వనలక్ష్మిదేవతామతల్లి చెల్లియలనంజాలు రుమాకుమారీమతల్లి నత్యంతగౌరవంబున నెదుర్కొని గారవించితోడ్తేర ననుపవచ్చు చేటీవధూపటలంబునానొప్పు కమ్మపొందమ్మిపుప్పొడి దుమారమ్ములఁజిమ్మిరేగు బాలసమీరకిశోరవారమ్ముల తాకులకుసంతసింపుచు నాత్మీయకుటుంబినీనివహ విభ్రమభ్రమణమనీషులయి తమనిద్దంపుటద్దంపుసొంపునింపు ముద్దునెమ్మొగమ్ముల విద్దెమ్ముఁజల్వ సిలంపుటుఱుల నెఱులఁదఱుము ముంగురులుగూడవచ్చు మత్తమధుకరనికరమ్ముల పెనుమ్రోతలకు వారవారమ్ములికి పడుచుఁ గరకమలమ్ముల నెమ్మొగుల్కవాసినదల్చుచు మఱియుబింబఫలాపేక్షాతురత్వమ్మున మధురాధరమ్ములఁజెనకవచ్చు శుకడింభకమ్ములఁజోపుచు వెండియుఁదమగిల్కు ఱులుంగులంబల్కు పలుకులాలకించి స్వాంగనారత్నంబులోయనుశంకంగూయు కోయిలపిండు డాయఁబల్కుచు నంతంతవనవతంసంబు డాయనఱుదెంచి తమదేవింగాంచి నెచ్చెలులిట్లువక్కాణించిరి. 98

చెలికత్తెలు తమదేవితోఁ బ్రసంగించుట.

ఉత్సాహము. క్రమముగానననంగునకును • గరణపటిమ కనకగం
ధము లెఱుంగనివానికిష్ట • ద్రవ్యకలన చాలకా
లమునుమాటలేనిమూక • లకును వాక్పటుత్వముం
గమసరహితవర్గమున క • ఖండపల్లవాభి వృ
ద్ధిమహిమంబునిచ్చువనమి • దేపొడఁగను పైదలీ!॥ 99

మ॥ ఒదవంబల్ నును గెంపుసొంపుజివురుల్ • హొంబట్టుపెక్కెంపు సం
పదమాకందమనోజరాజరథముల్ • మత్తాళిపాళిగుణ

చ్ఛదపాంసువ్రజచక్రముల్ దొరలనో • జన్లాగమాహాబలం
బు దగంగొమ్మలుజల్లుపూలనశుకం • బుల్ దిర్వఁగంటే చెలీ!॥ 100

ఉ॥ తీయనిపంచదార వెను • తీయనిరంతరసూఫువల్క నిం
తీ! యనివార్యవాక్కునక • తీయనివింటిమసీని తేజ నీ
తీయనిపల్కుఁగాంచ బిగి • తీయనిబల్ తపమూనినట్లుమేల్
తీయనిపంట్లుదించునల • తీయనిమావినినిల్చెఁగంటివే॥ 101

ఉ॥ ఓమృదుమవాణి! కాంచితివొ • కో? కలకంఠముకండ్రక్రొవ్వ నీ
డామృదువాగ్విలాసమున • హంకృతిమైఁబడయుంగఁగోరి యెం
తేమృదుపల్లవవ్రతతిఁ • దించుఁదపంబొనరించికాంచి, వా
చామృదుమాధురీమహిమ•జక్కఁగఁగూసెడుదియ్యమావిపైన్ 102

సీ॥ నీపట్టినదియపో • నెలఁత! మాకందమ్ము
నీమెట్టినదియపో • నెఱినశోక
మీవర్మిలింగన్న • దేమెల్మితిలకమ్ము
నీవెదవిడినదే • తావిక్రోవి
నీరాగసంపద • నిండినది ప్రియాళు
వీవెదిర్చినదిపో • హేమరాజ
నీవుకల్లుమియనేం • తేనలరువొగడఁ
నీనవ్వునదియచె • న్నైనపొన్న

తే॥ నీకులుకుఁబల్కుతేనెలెం • తేనినాని
సదియపోకర్ణికారంబు • నతిప! కాన
గనఁగనేటికిభేదాన • గొనఁపు,గోన!
కొనవె సూనమ్ములుద్యాన • వనములోన॥

రుమాదేవి బోట్లతోఁ బూలుకోనుట. 103

తోటకము. వనితామణులవ్వన • వైభవమి
ట్లనిదేవికినర్మిలి • నాడుచుఁగ
మ్మనిపెన్నెఱులొయ్యన • మచ్చిజడల్
ననలంగొనవేడ్కఁగ • ణంగిరొగిన్॥ 104

వృషభగతిరగడ.

చెలువ! చెలువఁపుఁజందనములవి ♦ చిలువచెలువలకునికిపట్టులు
పలువ! పలువరుసలను బైటిడఁ ♦ బలువపలువవటందు బెట్టులు
కమ్మకమ్మరసాలసాలశు ♦ కమ్మకమ్మనఁజిక్కఁ విని
రమ్మరమ్మసుమమ్ములొందపుఁ గ ♦ రమ్మరమ్మననుంపఁగ్రోవిని
కొమ్మ! కొమ్మలలాగకలరులఁ ♦ గొమ్మకొమ్మలఁదవులుతమ్మెలు
నమ్మనమ్మకచెల్ల! చెలిభవ ♦ నమ్మనమ్మఁగఁదానిబూమెలు
కలికి! కలికిమెఱుంగుఁదుమ్మెద ♦ కలికికలికి తెమొంతగోలవు
పలికిపలికిపికాళినలెఁగరు ♦ వలికివలికి తెకాంత! బేలవు
సారసారసచక్రహంసలు ♦ సారెసారెకుఁబఱచెఁగనఁగదె
ధీరధీర! మదాళిరొదఁదమి ♦ దీరదీరములందుఁవినఁగదె
నారి! నారికెడమ్మబంభర ♦ నారినారిఁగలానికిడవలె
దూఱిదూఱిపొదల్ నెలఁతల ♦ దూఱిదూఱిననల్ గొని తెబలె
కానికానినప్రేమఁబూవిలు ♦ కానికానియతిని నోసంగితిఁ
బూనిపూనిడనాకుఁసిగ్గును ♦ పూనిపూనిడకే మెఱంగితి
నేల, యేఁకితీవ తేవలె ♦ నేలయేల నెపోవగడగెదు
మేలమేలనెబాలికామణి ♦ మేల మేలము లెపుడునుడివెదు
బాళిబాలిక! గిల్లకుముపిక ♦ పాళిపాలిటిచివురులవిచెడు
నాళినాళిబలమ్ముచుట్టవ ♦ నాళిఁనాళికనేత్రి బఱచెడు
నళికినళికి కళికఁగొనకఁజన ♦ నళికినళికినదంచునవ్వరె
కలికి! కలికి తెవలుకచమ్ములఁ ♦ గలికికళికిరుగడలఁగ్రువ్వరె 105

రుమ చెలులతోఁగొలఁకునంజల్లులాడనేగుట.

మ॥ వనజాక్షుల్ వనకేళిసీపగిదిశే ♦ వల్ మీరఁగా దేలిత
ద్వనకేళింజగిమేనులుఁ మొగములుఁ ♦ వక్షోరుహాచ్ఛన్న కాం
చనచేలమ్ములుకప్పఁగొప్పలు రజ ♦ చ్ఛన్నమ్ములై యొప్ప నో
జనఁగైదమ్ములతో విదిర్చికొనికా ♦ సారావగా హెచ్ఛతోఁ॥ 106

తే॥ పఱచురాయంచసంచులఁ ♦ బట్టిపట్టి
మెఱయుపుప్పొడితిట్టల ♦ మెట్టిమెట్టి
కమ్మపూదేనెకాల్వలఁ ♦ గట్టికట్టి
సొరిదిక్రంపుటనఁటులఁ ♦ జుట్టిచుట్టి 107

సరోవరవర్ణనము.

సీ॥ వెలిదమ్మిఁద్రిమ్మరు ♦ విరిద్రిమ్మరులుముద్దు
మొగముపైముంగురుల్ ♦ మఱువుఁజూపఁ
దరగయుయ్యెలలనెం ♦ తయునూగుజక్కవల్
తఱులపైఁజందోయి ♦ తెఱఁగుదోఁపఁ
గలువపూవులగుల్కు ♦ గండుఁదుమ్మెదదిమ్మ
సొబగుఁగన్నవచూడ్కి ♦ సొంపుఁజూపఁ
గప్పఁదేరెడునాచు ♦ గప్పచేపలగుంపు
సికపైనిమల్లెపూల్ ♦ చెలువుదోఁపఁ
తే॥ నలువ తేజీలనడకనె ♦ న్నడలుగాఁగ
బవడఁపుఁదీవెజిగిమేని ♦ పసలుగాఁగఁ
దొనరుఁగెందమ్మిఁతూండ్లు కెల్ ♦ దోయిగాఁగ
బరగుకొలఁకులచ్చినిగాంచి ♦ రరుదుగాఁగ 108

వ॥ ఇట్టులబ్బాలికామణు లక్కమలాకరమ్ము చెంతకుంజను నప్పుడు.
క॥ నెమ్మినలమించుఁబోండ్లకుఁ దమ్మికొలఁకులచ్చికల్వ ♦ తమ్మివలపులం
దెమ్మెరకుట్టనిచేతికి నెమ్మోదొలుకనొసగికాన్క ♦ యిమ్మనిపుచ్చెఁ
క॥ అనిచిననెమ్మినిఁబనివిని చనవుననక్కాన్కఁమోద ♦ జనకమ్ముగన
వ్వనితలకిడివాఁడలమొడలనకలవలపుటుడుగరలఁ ♦ లలిగొనిచనియెఁ
వ॥ ఈవంకఁగలంకఁదేరిఁ నారీమణులు, సిరిదొలంకు కొలంకు కెలంకునకుంజని

జలక్రీడాభివర్ణము

మ॥ మహిళారత్నములెల్ల మేలయినహారం ♦ బట్టంచుపుట్టమ్ములన్
మిహికట్టాణిమెఱుంగుముత్తెఁపుసరుల్ ♦ మేల్ కంచుకవ్రాతమ

మ్మహిఁ బైనూడిచిపెట్టి జల్గువలు వల్ ♦ మైనొప్పఁగాఁజుట్టి త
న్మహికాంబుల్ వెలిఁబెట్టుసౌరభమిళ ♦ న్నీరంబులందోఁగఁగన్

సీ॥ తమజడలకునోడి ♦ తఱలుతీఱునఁగప్పు
దేరెడునాచున ♦ ల్దెసలఁ జేరఁ
దమనడలకునోడి ♦ తఱలుతీరుననంచ
పదువుసోపానాళి ♦ పైకిఁ జేరఁ
దమకన్నుఁగవకోడి ♦ తఱలుతీరుననల్ల
గల్వలొక్కుమ్మడిఁ ♦ గట్టుఁ జేరఁ
దమచన్నుఁగవకోడి ♦ తఱలుతీరునఁదోనఁ
జక్కవకవలొక్క ♦ చక్కిఁ జేరఁ
తే॥ దమమొగమ్ములకోడిన ♦ దారితమ్మి
లిమ్ములనువీడి పెరయిమ్ము ♦ లెమ్మెఁ జేరఁ
దమకులుకుజూడ్కి కోడిన ♦ దారిఁభ్రమర
నివహముల్ బర్వెనెలఁతుకల్ ♦ నీటఁ దిగెఁ॥ 114

వ॥ ఇట్లుజలంబులం డిగ్గి 115

ఉత్సాహము. బాహువల్లరులనుబట్టి ♦ పంకజాక్షులెల్లరు
త్సాహములనుసరసిలోని ♦ జలములోతుఁగంచుఁద
ద్బాహునాళములనునీరుఁ ♦ బైకిఁజిమ్మఁదుంపరల్
మోహమునఁగనంగనొప్పెఁ ♦ బొంట్లజల్లులాటకుం
దేహముబ్బిమరుఁడుగురియు ♦ దివ్యకుసుమరాజినాన్ 116

తరల. తరళలోచనలంబుకేళిని ♦ ధాటిఁజల్పఁగ వారిసుం
దరలసత్తనుకాంతులొప్పఁగ ♦ నంగఁదత్సరసీఘనా
ధరలతాంగులు వారిసుందర ♦ తావిభూతిఁవహింపఁబం
ధురలసత్సరసిందపంబుల ♦ నుంబొనర్చినమాద్రిగాన్ ॥ 117

సుగంధి. చంచలాక్షియోర్తుపద్మ ♦ సౌరభమ్ము రేఁగఁదాఁ
బంచశాఖితోమృణాల ♦ పాళిఁబీకినూకియో

మించుఁబోఁడియోలయంచుఁ ♦ మేలమాడిదూకనం
దించుకన్ సుగంధినీట ♦ నీదితాకెఁదన్విహా! 118

చంచరీకావ క్రాలుంగట్లీలన్ ♦ వ్రాలుపూద్రిమ్మరుల్ మేల్
ళీవృత్తము. చాలుంగన్గోజోఁపం ♦ జంచరీకాళులేచెం
గ్రాలుంగంట్లందంపుం ♦ బ్రస్ఫురద్వక్త్రముల్ పైఁ
జాలంగ్రాల్ మద్రాళుల్ ♦ సాటిమైఁధాటినెంతేన్ ॥ 119

సారతరంపుగతుముల • చాటునమాటి చతుఃపయోధులం
బీరముమీర ముంచితివి; • భీమపరాక్రమ! నీమ్రమోలనా
శూరత, లావు, నెన్నవృథ • నూ;మఱిసిగ్గుఘటించొరుల్ వినన్ ॥ 133

క॥ మఱియు 134

॥ మారుతవేగం, బల్లయ నూరుననుజురయము, నమ్మ • నోవేగంబుం
గేరుభవజ్జవ,మెన్నగ నారూఢిలవంబుపెనగ • నవివచ్చునెఁకో ॥ 135

క॥ సుర, గరుడోరగ, నర, ఖే; చర, కిన్నర, సిద్ధ, సాధ్య, సంఘంబులలో
పరికింప, నీకుసరిపోటరివిక్రముఁడొక్కఁడుగలఁడాజగములలోన్॥ 136

క॥ ఇచ్చకముగాదుసుమ్ము, వి; యచ్చరరాణ్ణందనమణి! యఖిలజగములం
దెచ్చటఁగన్నను, నీకెనవచ్చుఘనుం గన్న జూపవచ్చునొకనిన్॥ 137

క॥ నాకన్నవు; నక్కజంబలె; నీకనుఁగుఁదమ్ముఁగుఱ్ఱ నేను, నిరువురం
బేకము; పొందుజలుపుదము; నీకల్మియనాదుకల్మి నేనీ, లెంకన్॥ 138

క॥ పురుహూతతనయ! యిమ్మహినిరువురముం బాలునీరు నెట్లట్లపుడున్
దిరువురముకలసి; చూపరులిరుబొందుల కాని, చిత్త మేకంబనఁగన్॥ 139

చం॥ అనిపలుకంగ; వల్లెయని యైంద్రి, పులస్త్యకులాబ్ధిచంద్రుఁడో
డ్కొనిపురమేగి; తమ్మునకుఁ గొబ్బునరావణువార్తదెల్పి, కూ
ర్మినిదశకంఠు; దమ్మునికి మిక్కిలిగాఁగని, భూరిభూషలం
గనకపటమ్ములిచ్చె, రుచి గల్గిన విందొనరించి వేడ్కమై॥ 140

క॥ హరిపతి కెనయనదగు నాహరిపతికడ నొక్కమాస మటువుచ్చియు, నా
సురపతినిజపురికరిగెను సురపతిసుతుఁడనుపఁగా, నసురబలములతోన్॥ 141

సీ॥ కెరలివచ్చురిపుల శిక్షింపనేర్చుటకాదు; కేల్మోడ్చురిపుని రక్షింపనేర్తు
నాత్మశత్రులగర్వ మార్పనేర్చుటగాదు; తెలివినట్టిరిరహి దేర్పనేర్తు
శివదూషణుల నుభంజింపనేర్చుటకాదు; శివభూషణుల నురంజంపనేర్తు
దుష్టులవెతలలోఁ దూర్పనేర్చుటకాదు; శిష్టులహితులలోఁ జేర్పనేర్తు
పెద్దలను శ్రద్ధతోఁ గాంత్రు బెరిమనెంతు
ధీరులనుగూర్మి నలరింత్రు బేర్మిఁబెంతు
నాత్మబలములరహిఁగాంత్రు నరులనొంతు
పద్మసంభూతపౌత్రులు ప్రాభిమింతు॥ 142

క॥ ఈకరణి, నగవిదార, వి; భాకరనందనులు నసురఁ బంపి, సుగుణర
త్నాకరులు యశోవిజితసు; ధాకరులనిశూరులెన్నఁదనరిరివిభుతన్॥ 143

వ॥ ఇట్లు వాలి సుగ్రీవులు నీరక్షీరంబులభాతి గలసి సుఖంబుండునంత
మఱియు నొక్కనాఁడు 144

(నిశాముఖంబున వాలిపై దుందుభి దురమ్మునకేఁగుట.)

సీ॥ దుందుభినాముండు దున్నరక్కసుఁడొండు; మాయావి తమ్ముండు
మయుసుతుండు। శంకరోర్వీధర సంకాశ తేజుండు; మహితసహస్ర
సామజబలుండు। నెమ్మిమీరశివుండు నిల్పినవరముండు; నంతభ్రమ
త్తుండు నైయతండు। జోకమున్నీరుండు చోటికి నెక్కుండు; నదిగి
నాతొరండు ననికనుండు।
నవుడుసాగరుండు నక్కటాసీతండు; క్రొవ్విచివ్వనొండు రోఁగండు
మీరివచ్చెజుండు మేఁగనినిమనండు; నింకతడవ్వునుండు టెట్టులెండు॥ 145

క॥ లోలోననిట్టులనుకొని; శ్రీలోలాక్షీగురుండు చెచ్చెరచెంతం
దైత్యలోక్యవైరిదుందుభి; నాలోకనసేసిపల్కు సతఁడుప్పొంగన్॥ 146

క॥ ఏనెంతవాఁడనం, చని; కూనదనీతోడనీమహోగ్రార్భటిదో
ర్త్తోనెంతవానికళుకును; లోనెరయగజేయదే విలోకనసేయన్॥ 147

ఉ॥ కావున నేనునీకు సరి కాను, బలాఢ్యుఁడవీవు, కొండరా
తావునకేగు వేగము, యతండు భవానిగురుండు, నమ్మహా
దేవుననుంగుమామ యల ద్వీపవతీపరిసేవితుండు, నీ
లావున కామహామహుని లావున కీడుగదాతలంపఁగన్॥ 148

క॥ అనినచ్చబలికిపంపిన; బనివినిపలలాసి కాంచె బర్వతపతినిన్
మునిరాజపరివృతుని, గుణ; ఖని, మణిఖనియుతుని మేన కారమణిపతిన్॥ 149

క॥ కనితద్గండోపలముల, ఘనశృంగమ్ములవకావ కలుగాఁబగులం
గనుదాకితదాశ్రయులగు, మునులకతిత్రాస భవాఁడు మొగిగావించెన్॥ 150

మ॥ ఇటుగావింప, నుమాగురుండు దెలిమే నేపారఁగాఁ బచ్చి త
త్పటుగాత్రుంబొడగాంచి, దుందుభికృపాపాథోధివే; నీవు, నన్
జటిరాడాశ్రయశృంగభంగమొనరించం జెల్లునానావుడ
క్కుటిలుండాడటు లేనిజూపగదె, నాకుందీటుగానొక్కనిన్॥ 151

వ॥ అనిన హైమవతీగురుండతనికిట్లనియె. 152

క॥ ఋక్షవిరజాగ్రసూనుఁడు ఋక్షవిభుసమానయశుఁడు పృథుకిష్కింధా
ధ్యక్షుఁడతిబలుఁడు జితప్రతిపక్షుఁడహీనుఁడగువాలి పాలికరుగుమీ॥ 153

చ॥ ఒరిగినవాలి నీదయినఁ యాహవకాంక్షనుదీర్చు, వైరులం
దఱిగినవాఁడు, నింద్రుసరిఁ నాదగువాఁడన, జోయెనైంద్రినా
బరగినవాలిఁ జేర, జనిఁ వానిపురోపవనమ్మునందు, గొం
తరగినదాకనార్చి, మహితార్భటిఁ గూల్చెఁ గుజాళిగొమ్మలన్॥ 154

క॥ దుందుభిరక్కసుఁడలసుర; దుందుభివర్షాంబుదములఁ త్రోనెనగాఁ, దా
గ్రిందమగరవమటు సేయగ, నైంద్రిస్వదారయగు తారఁ నదికిమరునన్ 155

తే॥ గీ॥ ఉండిస్వాంతఃపురమ్మునఁ దోలితద్ర;వంబు చెవిబడనాలించివాలు
గంట్లు! త్రోడఁజను పెంచి ర కాసిఁ త్రోడఁబల్కు ; మహితవర్షాబ్దరవ
ము సమమ్మగాగ॥ 156

ఉ॥ క్రిందఁగఁగన్నుఁగానక సఁగర్వుడవై యిటులార్చెదేల, రో
దుందుభి! నిన్ను నేనెరుగుఁదుం; ధరణీస్థలిగొన్నినాళ్ళ నీ
వుందువయేని, యీయెడనుఁనుండక వేచను, మేడకేని, మే
నందున "ప్రాణమున్న బలుఁసాకును నేఱెతినంగరావొకో!" 157

ఉ॥ నావుడురక్కసుండు కపిఁనాయక! కాంతలమ్రోలదంభముల్
నీవిటు బిట్టుగొట్టదగుఁనే, మొనకాడవె నీవిసీ! కడు
న్లాపుగలాడవేని, నిశిఁనాకిపుడే చను దెమ్ము చివ్వ, కీ
వావిధిగాదయేని, నళిఁనాథులగూడుము ప్రేగునంతకున్॥ 158

వ॥ అదియునుంగాక నింకొక్కటివినుము. 159

ఉ॥ ఇమ్మున కేగు, మర్థతతిఁ కిమ్మనభీష్టము, లాంద్రమంచి డెం
దమ్మున గౌఁగిలింపుము, ముఁదమ్మున నందఱజూచికొమ్ము, రా
జ్యమ్మున నీసమానుని రఁయమ్ముననిల్పుము, రమ్ము వెన్క యు
ద్ధమ్మునకీవు, నీదగు మఁదమ్మునడంచెదఁ జోర, వెండియున్॥ 16

ఆ॥ పానమత్తు, ఉత్తఁమానసత్తమ్ముడు; వాని, నిద్రమత్తుఁ వాని, మించ
బోండ్లకేళిఁగాలఁ ముంబుచ్చువానిని; గూడిదుర మొనర్పఁ గూడదెపుడు 16

క॥ మఱియు, నఁనాత్తాయుధు, నుక్కఱి, వెన్నిచ్చినవిభీరుఁ నంగవిహీనున్
శరణన్నవానిఁ దాకిన బరగంగా, భ్రూణహత్యఁ ప్రాపించెంద్రీ! 16

ఉ॥ నావుడు మందహాసవదఁనమ్మున నైంద్రిస్వదారఁ దార, ద

జీవనజాతనేత్రలు వఁసించెడు తావునకంపి, గండుమై
దైవతశత్రుగాంచి, సమఁదమ్మున బల్కెదవోరిరమ్ము నా
లావునునీవుగన్గొనఁగఁలాడవయేని దురమ్ముసేయగన్॥ 163

క॥ అనిమున్ను జనకుఁడిచ్చిన; కనకంపువరాల పేరు గఁళమున నిడి, పో
రునకువడిగవిసె; మాంసా,శనకులపుంబాడబాగ్నిఁ సముదుందుభితోన్॥

మ॥ పటుఘీంకారము సేయు మత్తకరిపైఁ బాహాబలంబార ది
క్తటులల్లాడఁగ నుప్పొంగెడు మృగేంద్రంబుం దరంబెంచితా
నిటులా దుందుభి దాకి, శృంగములనెంఁ దేపట్టి వాపోవఁదోః
పటుతంద్రిప్రస్రవించె ముక్కునుదరీ భాగంబునన్ రక్తమున్॥ 165

వ॥ అంతట సప్పట్టువప్పించకొని, పొట్టక్రొవ్వునఁదుండ రక్కసుం,
డిలాతలంబునకుఁ గప్పించి దుముకుటయు, నింద్రుపట్టి, ధట్టించి నెట్టి
పట్టి, మోకాళ్ళల, మోచేతుల, బాదంబులం ద్రోచి తాచిన, వెన్నిక
వాఁడు మగుడ నెదుర్చి పోరుటయు 166

క॥ ఇతరేతరజయకాంక్షుల మతకరులనవారు ఘోరఁమాత్సర్యమునం
దితిజుబలమడగె, నిర్జర పతిసుతుబలమొసగెఁ నుదయభాస్కరుపగిదిన్ 167

ఉ॥ హీనబలుండువాఁడగు, దఁహీనబలుండగు వాలికాంచి, దో
ర్దోనవిషాణయుగ్మమునుఁ దుల్చి, స్వముష్టిబలంపుఁదాకునం
దానపుబిల్కమార్చిజతఁనమ్మగ గాళులువట్టిత్రిప్పి బీ
రాన నొకామడావలనఁ వ్రాలగవైచె; లసద్బలమ్మునన్॥ 168

(మతంగముని వాలికి శాపంబిచ్చుట)

సీ॥ వైచిన, నదిసమీఁపమ్మునగలఋశ్యఁమూకాద్రిని మతంగమునితపోవ
నమ్మున వ్రాలి వృక్షమ్ముల జంఘ్మాలిఁ లమ్ముగూర్చినలాగుఁ వమ్ముసేసె
తద్రక్తమాభూమిఁ దడుపఁగా, నష్మాని; కోపించి యెవ్వాడొఁ కుమతియగుచు
నీలాగు సేసెనాఁ పాలసుడిది మొద; లీపర్వతము ద్రొక్కఁ వానిశీర్ష
మట్టుబడినూరుఖండంబులఁ గుచుజచ్చు! నదియ కాకుండ; నాతనిఁ యాప్తు
లెవ్వారఁ చోటుజొచ్చిన నారీతిఁ నగుదురనియె! నదియెఱిగి వాలియచ్చోటిఁ
కరుగడయ్యె॥ 169

వ॥ అనినవిని వారలటమీఁద నెబ్భంగి బ్రవర్తించి రెటెంగింపుమని దుర్గ, భర్గు నెచ్చరించునట్లు, లవ్వోట్టిచెవులతపసి జెట్టిం, జన్నిగట్టులొక్కఁజె ట్టున నిటలపట్టిక గేలుదోయిమెట్టి మ్రొక్కియడుగుటయు 170

ఆశ్వాసాంతము.

వృత్తకందద్విపదగర్భితసీసము.

సుజనసంస్తుత్య! వి◆శుద్ధసత్వగుణా!వర్షాబ్దాభదానాఢ◆కా శ్రితాప్త!
సుజనసన్మాన్య! య◆శోనిశారమణా!స్వజ్ఞానాప్యాభ భోగాకరా!◆దయాబ్ధి!
భువనజాక్షీమణి◆ముత్యమూరమణా!శుభ;భద్వైభవప్రాభవా!◆కృతిహిత!
భువనజాక్షీస్మర!భూసురాదరణా!శ;శ్వద్రాజమాంబోద్భవా!◆ఘనమతి!
కమ్మకులవార్ధిచంద్రమ! కమ్మనిగోన
పు, రతనాల◆కల్మిగలాఁడ!◆పురుషవర్య!
నెమ్మిగలవాఁడ! సత్కవి◆సమ్మదకర!
స్తోత్రజనక◆ సత్కులజాంక!◆గోగ్బలాఢ్య! 171

శైలబంధము.

క॥ పరకీర్తనీయ!రమణీ;స్మర!న్యాయార్జితధనాఢ్య!◆మాన్యాఖ్యధరా!
వరకవిరచితకృతిప్రియ! ఖరకరనందనవితీర్ణ! ఘనసద్వర్ణా! 172

మాలిని॥ కవిపికసహకారా! కాంచనోర్వీధ్రధీరా!
సవినయగుణహారా! శౌర్యధైర్యప్రచారా!
ప్రవిమలమతిసారా! రాజమాంబాకుమారా!
కవిభరణవిచారా! కల్పవృక్షావతారా! 173

శ్రీమత్సుగ్రీవపట్టాభిషేకము.

చతుర్థాశ్వాసము.

క॥ శ్రీమద్వైష్ణవభక్త స్తోమసుధాధామ! కావ్య◆తోయజనేత్రీ
కామ! దయాగుణజిత లక్ష్మీమహిళాకామ! శ్రీప◆కీరయనామా! 1

క॥ అటమీఁది తెలుఁగువినుఁడు;త్కటకరుణాజిద్రధరుఁడు◆కాళికిక్షితిభృ
త్కటకమునను డువ్వవమున; నటసూతుఁడు సెప్పెమునుల◆కవలికతావిన౯

(మాయావి కిష్కింధాపురీ ద్వారములో జేరి గర్జిలుట)

ఉ॥ శ్రీపులువీరు బావనిఁగడిందిమగంటిమిఁగూడివాలి సు
గ్రీవులు నెప్పటట్ల దమ◆గేములనుండ; నొకప్డు నా, లస
ద్భావులు రాత్రియైమెమఁజూచి◆పండిన వేళ, మయాత్మజుండు మా
యావి, లసద్బలుండు మహి◆తార్భటి ద్వారమునాగి గర్జిలె౯॥ 3

శా॥ ఆగర్జారవమాలకించి ఘనరో◆షావేశ మేపారగా
వేగంబానుపుఁడిగ్గి, వాసిపయి◆దోర్వీర్యంబునందూకబో
గాఁ, గంజాక్షియుఁ దమ్ముఁడీయెడలఁబోఁగాఁజెల్లదంచెన్నఁ, దా
నాగండాతఁడు; శూరపుంగవునక◆ల్లాడంగ ధర్మంబొకో॥ 4

ఉ॥ దుందుభిపూర్వజుం డొడరి◆దోర్బలమారగ దాకినట్టి సం
క్రందనసూతికూఁతగవి◆కర్తనసూతియడంగెఁ గాంజరీ
నందనుబట్టణంబున జ◆నంబులఁగావఁగఁ బెట్టిసుందరీ
బృందముసద్దడంచి వినికృత్తవిరోధిసరూధియుక్కిఁ దా౯॥ 5

(వాలి సుగ్రీవులు మాయావిం దాకుట)

ఉ॥ అట్టులు వ్రేయిబెబ్బులుల◆ యట్టులు దాకిరి వాసి నాజగా
జెట్టులు, తాకగాభయముజెందక వాఁడును హుమ్మటంచు దాఁ
జెట్టులుబిట్టుపీకిదన◆చేదిటవారఁగ వారిఁ వేయ, బె
గ్గట్టులు బెల్లగించి భుజ◆గర్వమునందగ వారునూకిరా౯॥ 6

క॥ వారిరుపురదానొక్కఁడు। ధారిణిఁగూల్పవలెనంచుఁ ♦ దైత్యేంద్రుండున్ ।
వారిరుపురతనిఁగూల్పఁగ । బోరిరిసమబలిమిఁజాల ♦ ప్రోద్ధుజయేచ్ఛన్ 7

ఉ॥ అంతటవాఁడు కొంతవర ♦ కాత్మబలంబడఁగంగ, వారిన
ల్లంతట బాఱిదోలి మహి ♦ తార్భటిబాఱఁగ, వాలియున్ రుమా
కాంతుఁడు దోనవెన్నడిరి, ♦ కల్వలరాయనివెల్గుదోడ్వడన్
బంతమెలర్పవాఁడు నొక ♦ పర్వతరాడ్గుహఁజొచ్చెఁ బల్వడిన్ 8

తే॥ వల్లరీచ్ఛన్నదుర్గమ్మువరబిలమ్ముఁజొచ్చియిటుకన్మొఱంగినసోకునడప
వలయునంచెంచి, వెన్నంటివచ్చుముద్దుదమ్ముకుఱ్ఱకుశక్రనందనుఁడువలికె

చ॥ అనుజుఁడ! యీగుహాముఖము ♦ నందువసింపుమునీవు, నేనునీ
దనుజునడంచినచ్చెదము ♦ దమ్ముఁన, నేనిటబెద్దనుండ నీ
వనువుగఁజేయఁగావలయు ♦ నా! రణమంచనినాడ నాహవం
బున రణకోవిదుల్ బొగడ ♦ బోరఁగలేవను శంకఁగాదుసూ! 10

మ॥ అనివాక్రుచ్చిన భ్రాతపల్కువినియ ♦ య్యర్కాత్మజుండన్న! నీ
వనినట్లద్దినకేసురద్విషులమా ♦ యల్ పెక్కులొక్కండవై
వనికింబోవఁగఁజెల్లదేనునట సా ♦ హాయ్యంబుగావత్తు నీ
కనిసౌహార్దము భ్రాతృభావమునునే ♦ పారంగఁబల్కెండగన్ !1

(వాలి తమ్ముఁనిగుహాముఖమున నిడి లోపలికేగుట)

క॥ అనిపలికిన నవ్వాలియు ననుగుదండ్రిపదయుగము ♦ లానజుమీయం
చినజుఁగుహాముఖమునసిల్పి,నడచె,రాకాసిఁజేని ♦ వెన్నంటివడిన్ 12

చ॥ ఇలునిబిడాంధకారచయ ♦ మెల్లెడబర్వభయప్రదంబునై
పటుతరమాగుహాంతరము ♦ భంగురభంగిగమించి వానినో
కుటిలుడ! పోకుపోకుమని ♦ ఘోరతరంబుగ నార్చుచుందదా
ర్భటిగుహమారుమ్రోతలిఁడవాసవ ♦ సూనుఁడుగోసెరోసినన్ 13

వ॥ ఇట్లొక్కయేఁడుదాటినంత వానిగాంచితాకిన 14

తే॥ కరధృతప్రస్తరుండయి ♦ కర్బురేంద్రుఁ;
డుక్కనసువాలిరొమ్మున ♦ నొక్కపెట్టు
బెట్టవజ్రాభమౌవాని ♦ పేరుటురము;
నడచి పదినూరుఖండమ్ము ♦ లయ్యెనదియు 15

క॥ మెటరి రక్కసుబిడికిటి। పోటుననవ్వాలివోడువ ♦ భ్రూమధ్యమునన్
బోటుననగురిసె రక్తము,మాటికినాసావివరపు ♦ మార్గములవడిన్

వ॥ ఇట్లితరేతరజయకాంక్షులకయ్యిరువురుంబోరుచుండిరంతనిక్కడ 17

శా॥ భ్రాంతింజెంతమెగాలుగ్రో ♦ లవడిరా; రక్తప్రవాహంబులం
తంతన్ఫేనముతోడవచ్చె విమతా ♦ హంకారనాదంబుల
త్యంతబున్వినవచ్చె, మ్రోగగుహయుం; ♦ దద్వాలిరావంబు ర
వ్వంతైన న్వినరాకపోయె, రవిజుం ♦ డార్తిన్ వెసంబ్రుంగఁగాన్ 18

తే॥ అంతసుగ్రీవుఁడేడాది ♦ యైనగాని
యన్నరాడాయెబ్రతిపక్షు ♦ లార్భటిగుహ
మించె నిదియేమియక్కటా ♦ యంచెడంద
జింతచేఁదలపోసె నొ ♦ క్కింతసేపు 19

[సుగ్రీవుఁడన్న నిహతుఁడయ్యెనని పురంబు జేరుట]

ఉ॥ ఇటుదలపోసి వాలినసు ♦ రేంద్రుఁడడంచెనటంచునెంచి త
త్కుటిలుఁడు రాకయుండనొక ♦ కొండను తద్గుహవాత్రద్రోసి, త
త్పటుజవుఁడార్తినన్నకుయ ♦ థావిధివిడ్చితిలోదకాలు, న
ప్పటికనులైసలాగున స్వ ♦ భ్రాతృసతీమణినూరడించెఁదాన్ 20

క॥ ఈకరణిఁదిగుటచేత,ప్రభాకరతనయుండునుండ ♦ స్వసచివులెంతే
నీకరణిరాజులేక,ప్రభాకరతనయ!నిలువంగ ♦ వచ్చునెయంచున్ 21

క॥ పూజ్యంబగుతద్వానర రాజ్యంబునకర్కజుండ ♦ రాజసితత్సా
మ్రాజ్యంబునొసగిరర్మిలినోజ్యాధరతనయ!వార ♦ లొప్పుగనెంతే 22

ఉ॥ ఇక్కడ నర్కనందనుఁడు ♦ నీవహీనుండఁగఁ; దానవేంద్రుతో
నక్కడనబ్బలారిసుతు ♦ డవ్వహినస్త్ర సుశస్త్రపాళుల
య్యొక్కుడు ప్రస్తరోర్వీజము ♦ లెంతయునైకొని సక్రమంబుగా
నొక్కఁడుపూరిపోరియువి ♦ యొక్కఁడులేమిమహాగ్రహంబునన్ 23

శా॥ ముష్టాముష్టిని, నాముకేనుగుల పో ♦ ల్పుందీటి, పంచాస్యవి
స్పష్టాహంకృతిఁబోర, శక్రసుతుభా ♦ స్వన్ముష్టిఘాతమ్ములన్
భ్రష్టంబైసకలాంగకంబు లలస ♦ ద్రక్తంబులంగ్రక్కఁగాఁ
బిష్టంబుంబలెనయ్యె వానిమెయిదో ♦ ర్వీర్యంబడంగన్వెసన్ 24

ఉ॥ ఆపయి రాక్షసేంద్రు బల ♦ మంత యడంగు టెఱింగి పొంగి, తా
రాపతి వాలి, దైత్యుని స్వ ♦ రత్నసమానసువక్షమందు బెం
గోపము కోస్వముష్టినటు ♦ గ్రుమ్మఁగ, ముక్కులనోరవీనులం
బాపపుసోకు నల్లనొగి ♦ మాటికి గ్రక్కుచు వీడెఁ బ్రాణముల్ 25

తే॥ కులిశహతి నేలఁగూలిన ♦ కొండవోలె;
మఘవసుతుముష్టిఘాతంబు ♦ మయసుతు నెద
దాకి కూలినఁ గొండ బ్ర ♦ ద్దలయి ఘూర్ణి
లెను మృగమ్ములు భీతిచే ♦ తనుదొలంగ 26

ఉత్సాహము॥ అశరేంద్రుఁ డిట్లడంగ ♦ నతనిచుట్టలెల్ల తా
రేశుఁ జుట్టుముట్ట, నగ్ని ♦ నేచి చుట్టుమిడుతల
ట్లాకెలదరు మోత; వారి ♦ నట్టెయొక్కరొక్కరిం
గీశభర్త దుంతరాతు ♦ గీము జేర్చెనుక్కునన్ 27

ఉత్సాహము. రాక్షసేంద్రువాని బంధు ♦ రాజియుద్ధమందుఁ గీ
శక్షపాకరుండు నిట్లు ♦ జావమొత్తి వేడ్కమై
నాక్షణంబునందతఁడు ♦ హాముఖమ్ముఁ జేరహ
ర్యక్షవిక్రముండు నక్క ♦ బ్రక్క నిల్వఁ గుండియున్ 28

పంచచామరము. గుహాముఖంబునందు దొడ్డ ♦ కొండ ప్రక్కనట్లు త
న్మహాబలుండెఱింగివాని, ♦ మాటికర్కి! యర్కజా!
సహాయమేగు దెంచి నీవు ♦ చాల నిల్చియుండుమని
ర్వహిమ్మఱంగి తేలనయ్య ♦ పల్కకేను బిల్వఁగన్. 29

క॥ అనియఱచి యఱచి గుహావా। తను గ్రుక్కిన కొండగాళ్ళ ♦ దాచికినుక ద
మ్మునిదూరుచు, వాసవనం, దనుడరిగె పురీనగంబునకు శర్వాణీ ॥ 30

(వాలి మాయావిఖండించి పురంబు జేరుట)

వ. ఇట్లు పురంబు జేరి పట్టాభిషిక్తుండును, సింహాసనాసీనుండును, మంత్రిపురోహితాచార్య బంధుజన పరివృతుండునగు నర్కనందను జురచురంజూ ప్రళయసమయసముజ్జృంభితీదావపావకుండునుంబోలె, మండిపడుచు, ట తటములదరఁగ నీనికలనిప్పుకలుప్పతిల్లఁ గ్రోధాంధకార మగ్నమానసుండై, పలుగుఱాలం దిరగలింబోసి త్రిప్పిన చొప్పున బండ్లుగొఱుకుచున

జనంబుల నెట్టికొనిపోయి సమీపించి యిట్లనియె. 31

శా॥ ఓరీవృక్షచరాధమా! కపులు లే ♦ రో! వెంటరారో! మదా
జ్ఞారీతిం జరియింపరో! మదముననంజండాల! నీపోల్కి వా
రేరీ యిట్లొనరించిరే; యహహా ని ♦ న్నేమందురా! తమ్ముడం
చేరీతిం నినుబల్కరింపదగు ని ♦ స్సీ యెంతకేఁ జాలుఁదా ॥ 32

భుజంగప్రయాతము-కులద్రోహి! నన్నింతకుం ♦ దండ్రిముం చెం
ఖిలాత్ముండవంచెంచ ♦ కన్యావ్వరాజ్యం
పులక్ష్మిన్ భవద్బాహువుం జేర్చి; దుగ్ధం
బులం గ్రోల్ హరిక్ష్వేడ ♦ ముం గ్రక్కుకున్నే 33

క॥ ఉన్నాఁడవు ప్రమత్పురమున। మన్నాఁడవు నేను బెంప ♦ ముమువలెసుకముల్
గన్నాఁడవు నా ద్రవ్యముఁ దిన్నాఁడవు నిట్టిడవ్రుటఁ ♦ దెలియగనైతిన్ ॥ 34

చ॥ హరిహరి నిన్ను తమ్ముడవ ♦ టంచు గుహాముఖమందు నిల్పినే।
నరిగిననమ్మి యెంతపని ♦ యైన నొనర్చితి హాంతకారి! నే।
సరగున వత్తునంచు నొక ♦ శైలముతగ్గుహ వాతనాకితే।
పరమకిరాత! చూడుము భ ♦ వన్మదమార్పక యున్న వాలినే ॥ 35

వ. అని మహాగ్రహంబునం బౌరందరి పలుకుచున్న నంతకు మున్న నర్కజుండును 36

సీ॥ భక్తిమై యెదురుగాఁ ♦ బరతెంచి సాష్టాంగదండప్రణామంబు ♦ దగనొనర్చి
మాపుణ్యవశమున ♦ నాపుణ్యజను నిమాయావి ద్రుంగించితే ♦ యర్ఘ్య చేర్చి
దిక్కుమాలినకీశ ♦ దేశంబునకుమాకు; దిక్కయి వచ్చితే ♦ దిటజనొచ్చి
తెలిపట్టుగొడుగు భ ♦ క్తినిబట్టెదనుగొమ్ము; కడకమ్మ నీదుప్రక్కందలిర్చి
తే॥ మంత్రులే గొల్వ సిల్వ్యాము ♦ మహిమ జేర్చి।
అబలలం గేళిదేలుశ ♦ య్యకును దార్చి।
మఱియు నీతిని బల్కుమః ♦ మమ్ము గూర్చి।
ద్రుంచివచ్చితిగాదె ♦ శత్రువు నెదిర్చి ॥ 37

సీ॥ మాయన్న యీవన్నమా ♦ టచొప్పున నొక్క;
వత్సరంబుండితి ♦ పర్వతగుహ।
ముందానట్లుండఁగా ♦ బాలసుదిండుల కేక;

లంతంత జవివిన♦నయ్యో, నీదు ।
పలుకొక్కటియువిన♦బడక పోవుటకాక ।
నెత్తుటేరులుగుహనిండ జాల ।
పిమ్మటమదిజెంచి♦బెట్టి త్రిప్పినలాగు ।
నుండెనేమని పల్కుదుక్కటియవు ॥

తే॥ డసురవచ్చునటంచుగు♦హాముఖమున ।
గ్రుక్కిరొకకొండగ్రుడ్లని♦గ్రుక్కికొంచు ।
వచ్చుననుదేర్చువార్లేమి♦వచ్చుదుఃఖ ।
మప్పుడునరణ్యరోదనం♦బయ్యెజుమ్ము ॥ 38

వ. ఇవ్విధంబున 39

క॥ పనవిపనపి కిష్కింధకు । వనటమొగంబునననేను♦ వచ్చినరాజ్యం ।
బుననిల్పిరి, సచివాళి । కనుగొన్నను నట్టులుండ♦గావలెనన్నా ॥ 40

సీ॥ ఈవురాజవుగమ్ము♦నేయువరాజుగా; నెలమిమ్మైనిల్చెద♦నెప్పటట్ల ।
రాజలేకున్న న♦రాజకమౌనని; సామ్రాజ్యమునననున్ సచివులెలమి ।
నిల్పిరి; రాజ్యము♦నేగోరినదికాదు; క్షమియింపుమరలరా♦జ్యము గ్రహింపు
మీకనుజుండనై ♦నీపై ద్రోహమ్ము; సనేలదలతున♦నింద్యచరిత ।
గీ॥ నీపదములాన♦ మఱియుదండ్రిపదమాన !
నేను మ్రొక్కెద నన్నిఁక♦నీశ్యుముంగా,
పాలుముంగా, నుడీను ప్రా♦ప్తంబుకేను ।
చిత్తమెప్పునగాసియో♦జన్మతనయ ॥ 41

వ. అనిపాదపద్మంబులకు వ్రాలినసూర్యపుత్రునవల ద్రోచిపడదియదరిపడి లేచి

ఉ॥ అంతటమంత్రిసత్తముల♦నైన్యాధిగనుంగొని మంత్రులార ! నీ ।
హంతకుడొంతకైనదగు♦ నందఱెఱింగినదేకదా కృపా ।
వంతుడునేయునే యిటుల♦ భ్రాతను, కీకుటిలాత్మపిర్ధయన్ ।
మంత్రియుతంబుగానిపుడ♦ మత్పురము న్వెడలంగద్రొబ్బుడీ ॥ 43

(వాలి, మంత్రియుతముగాఁ దమ్ముని వెళ్ళఁదరుముట)

క॥ ఆ నిమంత్రియుతముగా, తమ్ముని బురి వెడలంగనూకి♦పోకంతటన ।

యయ్యనఘుజ తురబ్ధివలయిత ఘనభూమండలము ద్రిప్పి♦కనికరమరగాన్ ॥

ఉ॥ త్రిప్పినగ్రాంజనీసుతుడ♦ తిప్పమదమ్ముననిట్టు పల్కు, నే ।
జెప్పెద, లెస్సకుత్తుకవ♦జీరుడ! విన్మలబుఋశ్యమూకమున్ ।
దిప్పకువారి ప్రౌఢుతను♦ "దిట్టుటచేత,, "మతంగమౌని" నే ।
జెప్పెడిదేమి, దేవరయు♦ జిత్తమునందలపోయగాదగున్ 45

(సుగ్రీవుఁడు ఋశ్యమూకముఁ జేరుట).

క॥ అనిపల్కితిరిగిగ్రుచ్చున । వెనుకకుజని ఋశ్యమూక♦పృథ్వీధ్రంబుం ।
గనిమంత్రిజనముతోనట । బనుపడ సుగ్రీవుఁడుండె భయరహితుండై ॥

వ. అనినవిని వినయపూర్వకంబుగఁ గుండలికుండలునకు గొండ్రాచూలి
యిట్లనియె 47

క॥ నాధాహనుమంతుడటి । మేధానిధి,విక్రమమున♦మృగరాణ్ణిభుడున్
వేధాభుడాగమాళ్య । క్రోధాత్మజేకపాద♦రుద్రుండంచున్ । 48

శా॥ మీరేపల్కితిరొక్కనాడు సిరులీ♦ మిత్రాత్మజున్ వాలిబల్ ।
గాతింపందనలాప్ప్రజూపక, సమో♦ఘుడెంటి మైనుండెడు ।
భూరిబ్రాహ్మణశాపమేచఁ దనలా♦ పుందా నెరుంగండొవా ।
డీరీతింజనుభంగినుండగతమో♦ యీశా మెరింగింపవే ॥ 49

ఉ॥ నావుడు శంభుడిట్లనువి♦నాయకమాతకు దేవి! తల్లన ।
ద్భావుడు, నైంద్రినక్కనతి♦భక్తిసమానముగాఁగ గొల్చెమున్ ।
గావుననిర్వురందు నెఱి♦ గల్గినవాడవుటం గపీంద్రుపై ।
లావునుగల్గియుందనబ♦లంబునుజూపకయుండె నెంతయున్. 50

క॥ ఈలీలదమ్ముఁడుండగ । వాలిమతంగమునిశాపభయముననటువో ।
జాలకలాపటినిలిచె, బ । లాళియుబోకుండె; నిట్టులరిగెదినంబుల్ ॥51

వ. ఏతత్సమయంబున. 52

(పూర్వరామాయణ కథాసంగ్రహము.)

మ॥ సరయూతీరధరిత్రిభర్మవిధుపా♦షాణాభినిర్మాణ బం ।
ధురసౌధాంతరఖేలనాపర, వధూ♦ స్తోమామలాకార సు ।
దర సంవీక్షితలబ్ధ్రీసహిత కాంతారత్న సంతానభా ।
సురగీర్వాణ నికేతనంబగు ముదా♦ శోభిల్లు సాకేతమున్ । 53

క॥ అవ్వీడే రెను,సొబగుల। పువ్విలుతుఁడుసమదశత్రుఁ భుజబలహరణుం।
డవ్వనజాప్తకులీనుఁడు। నెవ్వడిగలదశరథుండు నెగడువిభూతిన్ ॥ 54

ఆ॥ సంతతమ్ముబంధుసంతానమునకుసం; తానభూజమట్లుతాదలర్చి।
ఇలను బెద్దకాలమేలిసంతానేచ్ఛ; శిష్టులాన నిష్టిసేయునపుడు ॥ 55

ఉ॥ వేలుపుఱేఁడులోనయిన వేలుపులెల్లను,లంకనేలుతో ।
ల్వేలుపుఱేఁడు, లోకములవేల్పుల బెట్టినబాధఁ దెల్పితో ॥
ల్వేలుపుఱేఁడ! మమ్మిపుడు బ్రోవనిమన్నపుమటన్న బల్కుడాల్ ।
వేలుపుఱేఁడటంబనిచి- వేల్పులవానినడంచు నిచ్ఛతోన్ । 56

వ. నేతదిష్టినగ్ని పురుషుండొసంగిన పాయసంబున లీనంబయిదాని దశరథుండంగనలకిడవారుగర్భంబులదాల్చి సుపుత్రులంగనిరి. వేలుపులవానరబలంబులుగా బుట్టనంతకుమున్న నేమించినాఁడుగావున. 57

సీ॥ సరయూతటమ్మునజరియింపగానెంచి విరజాతటమ్ముపై వేడ్కమాని।
సాకేతపురమునజోకనిల్వదలంచి వైకుంఠపురముపై బాళిమాని।
తోడబుట్టినటింపజూడగామదినెంచి శయ్యాయుధములదాల్పంగమాని
ఘన్మకన్యకాకేళిఁజాలదేలదలంచి జలధికన్యకతోడిచెలువుమాని॥
గీ॥ వనచరులగావనెంచిదేవతలపిడిమర్త్యతనుడింపనెంచియనుర్త్యతవిడి।
అరిదకేష్వాసనందకాద్యాయుధాభిరాముడయ్యెడదశరథరాముడయ్యె

చ॥ హిమగిరిరాజకన్యపఠియించెడుమంత్రము భారతీసతీ।
రమణునిగన్నవేల్పు వల రాపగవానెవతమ్మితేటి, వే।
దమయుఁడు, గన్మితోయ్యలిముదమ్మున నోచిననోముపంటయై।
త్యమదపిభేది కోసలసుతాప్రియపుత్రకుడై ప్రవర్ధిలెన్ ॥ 59

వ. ఇవ్విధమ్మున శ్రీమన్నారాయణ పరబ్రహ్మాంశంబున కౌసల్యాగర్భశుక్తిముక్తారత్నంబునాబుట్టి రాముండు తచ్ఛయ్యాయుధాంశంబులకైకేయీసుమిత్రలకు జన్మించిన భరత లక్ష్మణ శత్రుఘ్నులంగూడి, తల్లులకుం దండ్రికిం గరమ్ముముద్దుగొల్పుచు బాలకళానిధివడువునం బెరుగుచున్నంత. 60

క॥ కౌశికసహోదరుం,డల। కౌశికసంపూజితాంఘ్రికమలుండంహః।
కౌశికదివాకరుండగు। కౌశికమునివచ్చెనొక్క కాలంబందున్ ॥ 61

చ॥ భవనము జేరవచ్చు మునిఁబట్టి రఘుండుగౌఁదోడి తెచ్చిమా।
భవనము చెందె భావనత; వచ్చినకార్యముదెల్పుడన్న నా।
సవనముఁగావనీమహిత సంతతిబంపుమటన్న తేఁడు నా।
సననముగావబంపఁగ వెంసజని, రారఘురామలక్ష్మణుల్ ॥ 62

క॥ మునివెంటజనుచు రాముఁడు।
దనుమాడెందాటకాఖ్యతోయజనేత్రిన్।
దునిమెను బాహుసిపెంజియు।
వనధిలోమారీచువాసి భ్రాతనుగడిమిన్ ॥ 63

క॥ జన్మముమునికీచిన। జన్మముగనిగించెనాకటుంచునమరులుం।
జన్మమునుబాపిమాబా। జన్మముచేద్వేషినెనయునతివనరయుబో॥

చ॥ అసమునలాడనిపగిది సయ్యమివర్యునితోడ వారునా।
జనకునిపట్టణంబునకు సంభ్రమతం జనుచుండిమధ్యదీ।
రసితమి భాదకేఁణుపున రాతిసనాటఁగఁజేసెగౌతమాం।
గనమునిసల్పమ్రొక్కజలిగాంతుని జేగగనంపియాడర్తన్ ॥ 65

వ. ఇట్లువిశ్వామిత్రునితో రాములక్ష్మణులుజనకాగారంబునకుంజనిరంత.

సీ॥ ఆత్మసుహృద్ధర్మ మణగించమారాము
హృదయమొప్పెనయాంచు సర్వేరియన।
నెవరిధర్మముపార తెలగించనాదిదం
పతులొర్చితేరన రతియునసనగ।
మధ్యర్తశిపునివిల్ మడగించుచప్పుడి
ప్పుడువింపనంచు భూపుత్రియనగ।
నెజేనాకతండుబెం డ్లికొమారుడైన శ్రీ
జనకుబోలనయాచు జనకుడనగ।
తే.గీ॥ నీధనుద్ధళనం బేరె కెరుఁగఁజేసి।
పోరుపొసగింతునని చివ్వబున్వతపసి।
బయలబాతరలాడగా బంతి తేల్లి।
జేనితోలిచూలుశివునివిల్ విఱిచిచెలగ॥ 67

క॥ జనకుండంతట రాముని జనకునిరావించి సుస్థిర జనకంబుగ శ్రీ
జనకుం డు శంబరాంతక జనకునకయ్యిందిరావి శాలాక్షి నలెక్॥ 68

క॥ కమలాయతాక్షి సీతాం బమహావైభవముతో "సీమాం కన్యాం తు
భ్యమహం సంప్రదదే" యని క్రమతం దా ధారవోసె రాముని కెలమిన్

ఉ॥ ముద్దుకొమార్తె కర్మిలిని ముత్తెపుటుత్తుల, జీనిచేలలం
బుద్దులవెన్నొ చెప్పి యిడి భూపకుమారుడు రాముతోడ బల్
ముద్దులమూట గట్టు నొక పుత్తడి తేరున నెక్కజేసియా
ప్రొద్దుకొలంపు జందురుని బుచ్చెనుతన్మిథిలేశుడెంతయున్॥ 70

వ॥ ఇట్లు సబహుమానంబుగా జనకుడంపం జనిరంత. 71

క॥ శ్రీకరుడగు రఘురాముడు జోకర హింజనుచునడుమ శ్రుతిపారగురా
డ్భీకరుని జామదగ్ని గుణాకరు గర్వంబడంచి యరిగెం బురికిన్॥ 72

చం॥ పురమున కేగి పత్తిరథ భూరమణాజ్ఞ దలంధరించి సా
దరమున ముద్దుతమ్ముడును ధారుణినందన కూడ రాగస
త్వరమున రామచంద్రవసు ధారమణుండు వనమ్ము జేరెనా
పురమున నెల్లవారుగను వోక్కుచు వృద్ధమహీశు దూరగా॥ 73

వ॥ ఇట్లు జాయానుజోపేతుండై చనిచని 74

క॥ ముంగలగాంచెను రాముడ భంగతరంగానుషంగ వాక్తురగంబున్
రంగదపాంగంబుకజ సంగత భృంగన్మహాశ సంగంగంగన్॥ 75

వ॥ కని గుహుండను కిరాతపతి సహాయంబున నేతన్న దీలలా
మంబునుత్తరించి, చిత్రకూటంబు దాటి, దండకా
రణ్యముం బ్రవేశించి జాయానుజోపేతంబుగ నున్నంత॥ 76

క॥ నెరవాడి గోళ్ళ రక్కసి ఖరనాసా శ్రవణ యుగ్మ కముగోసి వెసన్
ఖరదూషణాద్యసుర సంహరణంబొనరించి రామ మహీపతినిలువన్ 77

తే॥ చాలు పేరింటి పూబోడి చక్కదనము
శూర్పణఖ వర్ణనము సేయ జొక్కి రాక్ష
సేంద్రుడును సుబాహువు నన్న స్వర్ణమృగ నె
నర్చి పంపి చెసీత సంతసపడంగ॥ 78

పంచచామరము. మృడానిభర్త కేలదాల్చు నేణపోతమెన్నన
క్కడాని లేడి దెమ్మటంచు గాంతవల్క నెందునే
స్గడాని లేడి జూడమంచ నంగదోడు విన్కన
ప్పుడాని లింపు లెన్న లేడి పొంత నేగె రాముడున్॥ 79

క॥ సారంగము నేలియునీ సారంగము నేయుటెట్టు చాలని శివుకై
సారంగము గుందగ దత్సారంగము గూల్చె రామచంద్రుడు గడిమిన్॥

చ॥ మృగమును ద్రుంచి వన్యమృగ బృందము దన్నని పాఱ రాముడా
జగములతల్లి సిన్విడచి చయ్యన వచ్చు సుమిత్ర సూతి జె
ట్లగములగాంచి కుందుచుని లాతనయామణి నోలి బాళి ద
న్నగములజెట్లనారసి మనమ్మున జింతిలుచిర్వురున్వెసన్॥ 81

క॥ గోయుచు సీతమవార్తజటాయు వెటింగింపగా నెడందన లరుచుం
డాగుక బంధునికరముల ప్రేయుచు నసిధారశబరి విందొగి గొంచున్

క॥ రంపులు రొంపులు లేకని లింపుల నది పెంపు నంజ లింపుచు దమ్ముల్
కంపులతుంపర లందగ పెంపులడంపున లపంప బ్రేముడి గసిరా॥ 83

క॥ కసితద్వ్యమలోదకముల గొసితడవకు దాని పెంపు గొనియాడుచు, ద
ద్వసితరుచయంపు నీడల జనితపథశ్రమ లడపుచు జరియించు నెడన్ 84

(సుగ్రీవుడు రామలక్ష్మణులంగాంచి భీతిల్లుట)

సీ॥ శ్రీకరరుచిమనోజ్ఞాకారములవారి గర్ణాంతదీర్ఘాంబకములవారి
జటులపోలిక జుట్టు జడలచుట్టలవారి గమనీయమైనవిక్రమమువారి
వీకమైమోకాలు దాకు చేతులవారి బలువిండ్లమూపుల బరగువారి
బొలుపారు రాచకే వుల జెలంగెడువారి గావిధట్టులబిట్టు గ్రాలువారి
గంబుసుందరమగు గళము వారి
డంబుమెరుగుల్కు విప్పారు రంబువారి
నద్యగణనీయ శుభలక్షణములవారి
రామలక్ష్మణులం గాంచి రవిజుడపుడు 85

మ॥ కనిభీతుండయి నల్లగుండె నలుత కల్గాగ నిప్రవ్వద్రొ
క్కినచందంబున దత్తరాన నొకచ క్కిం బాదమొక్కింతసే

పునుపంజాలక దేవకయ్యనఘులం ♦ ప్రోద్యద్ఘనాకారులం
గనుచున్మోమున విన్నవాటొదవజో ♦ కన్ లోనదర్కించుదార్ 86

మ॥ మునివేషంబులదాల్చినారు, విలున ♦ మ్ముల్ బూనినా, రుగ్రభం
గినిగాన్పింపుచునున్నవారు, ననుర ♦ క్తిందిర్వ్యచున్నారు,న
న్నని గెల్వంబురుహాతసూతిమునిరా ♦ డాకారముల్ త్రోడ,బం
పనిలేతెంచిరివీరు కాకశరచా ♦ పంబుల్ మునుల్ దాల్తురో! 87

మ॥ మొగముల్ జేవురిలంగనీకపులుసం ♦ క్షోభంబునన్నారెవ్వ
తుకదంబాబులఁదూర్ణచంక్రమణముల్ ♦ సాగింపుచున్నారుసా
కొకలాగున్నదినెమ్మనంబునిఁకనే ♦ నుండంగరాదిందటం
బోకంజేమోచననేగ, బావనియున ♦ చ్చోఁజొచ్చియందిట్లనున్ 88

ఉ॥ ఏటికివానరేంద్ర! మొగ ♦ మేదియొకాంతిదొఱంగియున్న,దీ
వేటికిభీతవృత్తినటి ♦ యించెడువానికిబోలెఁదోచె,దిం
దేటికిభీతిశక్రసుతుఁ ♦ డేనితదాశ్రితులేనిరారు,ని
చ్చోటికివేరొకంఘమను ♦ జుండరుదెంచిమనంగనేర్చునే 89

ఆ॥ అన్నవిన్నఁదనమునాన ♦ నమ్మునదోప
నర్కవల్కెనిట్టు ♦ లాంజనేయు
త్రోడ,గనుమువత్స! ♦ దోర్బలశాలురు
నీరుపురుసరసిదరి ♦ ఉరువుదురవె 90

ఉ॥ అందనవద్యులస్ఫురశ ♦ రాసనహస్తులవారిఁగన్ననా
కందినగాయమెంతయువ ♦ కావకనైచనెనేమిచెప్ప సం
క్రందననందనుండనుప ♦ గా మునివేషములూనివచ్చినా
రిందనకద్దికాదనిన ♦ నేటికివారికవిఘ్నసమ్ములున్ 91

ఉ॥ ఐననుభిక్షురూపమున సమ్మహనీయులచెంత కేగి,నీ
వైనవచశ్చమత్కృతిని ♦ నామహిమాఢ్యులరాకకుంగతం
బైననెఱింగిరమ్ముమన ♦ మావలకార్యముజూచికొందమ
బ్లైనమనంబులోనిదుడు ♦ కాగుననాకుఁగపీంద్ర! వెండియున్ 92

ఉ॥ అక్కడివాలివంపనిట ♦ కామహనీయులురారయేని,వా

రెక్కడినుండివచ్చిరొ,మ ♦ ఱక్కడికేగఁదలంచిరొక్కొ,ని
ట్లిక్కడిభూములారయగ ♦ నేలొకొనీవిదియెల్లవెల్సియే
ఇక్కడికట్టెరావలెన ♦ హీనజవమ్ముననంచుఁ బంపెఁదార్ 93

వ. ఇట్లు పుచ్చినంజవంబుననేగి

(హనుమంతుఁడు భిక్షురూపమున రామలక్ష్మణులం జేరఁబోవుట)

క॥ ఘనకపిరూపమునూడిచి, వినయముమీరంగభిక్షు ♦ వేషంబునన
య్యనఘులపాలికరిగిభ,క్తినమస్కారంబుజల్పి ♦ కేల్మోడ్చివెసన్

తే॥ మంజుసౌమ్యామలోక్తుల ♦ నాంజనేయుఁ
డిచ్ఛమచ్చికనచ్చుగ ♦ ముచ్చటించి
యామహాత్ములకిట్లను ♦ నాత్మమతము,
నర్కసూనునిమతమును ♦ నచ్చువడఁగ 95

సీ॥ శ్రీకరులార!సం ♦ భృతశరాసనులార! మీరెవ్వరిటకేమి ♦ కారణమున
చనుదెంచినారురా ♦ జర్షిదైవతతుల్యులరు,మునిరాడ్వేషు ♦ లరువ్రతులరు
క్రోధహీనులరుధీ ♦ రులరుపావృణ్ణీలమేఘభర్మాభవా ♦ మేనులరు, ప్ర
భాకరులరు,జగ ♦ దారాధ్యులరు,మనో ♦ జ్ఞాకారులరుసద్గు ♦ ణాకరులరు
సరసపంపామహత్సర ♦ స్తటమపాఱాద్రి
నురుతరాతురతవెదకు ♦ చున్నవారు
తమ్ముఁగనుగొనిపక్షిసం ♦ తతులువాఱ
దేహకాంతివృక్షమ్ములు ♦ దీప్తిమీర 96

ఆ॥ దివినిఁదిరిగితిరిగి ♦ దివిపిడిక్షితిబ్రీతి,సంచరణముగడక ♦ జల్పవలయు
నంచువచ్చినట్టి ♦ హరిణాంకమార్తాండు,లంచునెంచువాఁడ ♦ నాత్మలోన

ఉ॥ భూరిసువర్ణరత్నమయ ♦ భూషణబంధురతారహారవి
స్తారసువర్ణవస్త్రహారి ♦ చందనధారణయోగ్యభవ్యశా
రీరమునారచీరలధ ♦ రింపఁగనక్కటమీరలీసర
స్త్రీరపుఁజెట్లఁబెంబొదలఁ ♦ దిర్వెడరేలొకొనాకుఁబల్కరే? 98

క॥ పరమేశశరశరాసన,శరధులకెనయైనతీక్ష్ణ ♦ శరధనురిషుధుల్
కరములమూపులఁదాలిచి,వరమునివేషములదిరుగు ♦ వారెవ్వారో

సీ॥ ఏనెన్ని వితముల♦ నెచ్చరించిననీమ బల్కు-రాత్మచరిత్రఁ♦బల్కు-వాఁడ
వినుఁడయ్య! సుగ్రీవుఁ♦డనువనచరపతి భ్రాతృవంచన చేతఁ♦బడలి, నాఁడ
కడకనీ ఋశ్యమూ♦కమునకు మంత్రిసంయుక్తుడై వచ్చెనే♦ మొమ్ముక్రీడ
గూడ నిల్చి భవద♦కుంఠితస్నేహమ్ముఁ జేయనన్నిటకన్పఁ♦జేసె నాఁడ
నతని కర్మిలి బెగ్గడ♦నైనవాఁడ
వాయుపుత్రుండ నంగనే♦ వరలినాఁడ
కామరూపసంచారతఁ♦ గ్రాలినాఁడ
బరగ హనుమంతుఁడను పేర♦ బరగినాఁడ 100

తే॥ సూరపుత్రుని హితమునే♦గోరి భిక్షువేషమున వచ్చినాఁడనో♦ వీరవర్య
లారయని హనుమంతుండు♦నూరకున్న రాముఁడాత్మ నలరి సుమి♦త్రజునిక
(నియె) 101

క॥ వారిజబాంధవ♦తనయుని, కూరిమి పెగ్గడయ వీడ♦గుం, దమ్ముఁడ! యి
ట్లేరికయి మనము♦నివ్వసిఁ జేరితిమో వారెమనలఁ♦జేరిరికంటే 102

సీ॥ ఒప్పుగా మెప్పుగా♦నిప్పుడీకపిచంద్రు♦నకు నీవు బ్రతివచ♦నమ్ము నిమ్మ
చతురాగమమ్ములు♦చతురతఁ బఠియింపలేనివాఁ డిటువల్క♦లేదు నమ్మ
సర్వశాస్త్రమ్ములు♦సర్వమంత్రంబులు, సితం డెఱింగిన♦దే నిజమ్ము
ముల్లోకములఁగల్గు♦నెల్లవ్యాకరణముల్ తమ్ముఁడా! యీతని♦సొమ్ము సు
(మ్మ)
సంస్కృతమునఁ బీని♦ సాటి ముల్లోకమ్ము
లందొకండు లేఁడు♦ లక్షణమ్ము
నందుఁ గూడ మిన్న♦ యన్న నీ వేలాగు
నిత్తువితని కెన్న♦ నుత్తరమ్ము 103

క॥ కౌతుక విలంబితమంబూ, కృతము, నబద్ధమ్ము తోఁపు♦లెట లేక, విచా
రతనిడని మధ్యమస్వర యుతసంస్కృతవాగమృతము♦లోఁగిఁ జెవినిడఁడే
తే॥ తమ్ముఁడా! వీని వాగమృ♦తమ్ము జెవిని గ్రమ్మనే పాటిఘనపాప♦కర్ముఁడేని
తన్ను జంపంగఁ గత్తి నె♦త్తంగనిమ్ము; కృపను గావండె ఘనతర♦ ధృతిఁదనర్చి
క॥ ఈదృశసచివవరేణ్యుని; సాదరమునఁ జేరబట్టి♦ నట్టినృపతిపై

వాదమున కెట్టిమార్తురు రాదిపురరు వచ్చిరేని♦ శాలకచనరా
వ. మఱియు నిట్లనేక విధమ్ముల హనుమంతు రాముండు ప్రశంసించి
పలికిన. 107

(ఆత్మచరిత్ర లక్ష్మణుఁడాంజనేయుతో ముచ్చటించుట)

శా॥ ప్రాజ్ఞుండైన సుమిత్రసూతి వలుకుం;♦ బ్రాజ్ఞుం బ్రశంసార్హ కా
వ్యజ్ఞుం, బండితవర్యుఁ గౌంజరిసుతుం♦ గన్నారవీక్షించి, స
ర్వజ్ఞా! త్వత్ప్రభుశౌర్యధైర్యములను♦ ప్పన్వించు మేమాకబం
ధాజ్ఞారీతిని వచ్చినారము జుమీ♦ హర్షంబుదైవారగాఁ 108

క॥ మఱియు భవత్ప్రభు వాక్యము తెలుగున జెప్పెద మటన్న తెమ్మెర ముద్దుం
జోఁ ఋయునెదనలరియూఱట, స్నతితిగలా నిజయమెడడ♦నలరఁ దలఁచుచుఁ
క॥ జగములనేలంగాఁదగు, జగజెట్టులె ప్రొద్దుపట్టి♦ సఖ్యం బెదన
చ్చుగఁ గోరి వచ్చినారట; జగముకను కొమారు చేత♦ సాగకయున్నె
వ. అని తలంచి కేసరికిశోరంబు, సుమిత్రాత్మజుం గాంచి, దేవా! భవద
గ్రజుండు, మీరు, నీపంపాతటంబున నేల గ్రుమ్మర వలసి వచ్చెనని పలికి
న హనుమంతునకు లక్ష్మణుం డిట్లనియె. 111

సీ॥ ధృతిమంతుఁ డర్యము♦ద్యుతిమంతుఁ డ
క్షీణధారణావంతుండు♦ దశరథుండు
ధర్మవంతుండరి♦ ధర్మహంతుండు
స్వధర్మపారీణుండు♦ దశరథుండు
శౌర్యవంతుండు, బల♦ వీర్యవంతుండు,
సౌందార్యవంతుండు శ్రీ♦ దశరథుండు
భాగ్యవంతుండు, సౌ♦ భాగ్యవంతుం,
డసదృశబలాఢ్యుండు శ్రీ♦ దశరథుండు
నట్టిదశరథునకు నీతఁ♦ డగ్రసుతుండు
రామనాముండు వినుతప♦ రాక్రముండు
భూతసంతాపహారుండు♦ భూతహితుఁడు
జనకవాక్యపరుఁడు♦ జననుతుఁడతండు 112

క॥ ఈలక్షణవంతుసతిమహాలక్ష్మీతుల్యసీత ♦ మాంబయసుమిత్రా
నే,లక్ష్మణాఖ్యుఁడీ సుయశోలక్ష్మీవంత! సర్వ ♦ శుభగుణవంతా

వ, అనిమఱియు నిట్లనియె. 114

ఉ॥ కాశ్యపిఁగోలుపోయి యల ♦ కాశ్యపినందన, నేను, గూడరాఁ
గాశ్యపినాథుఁడీవిపిన ♦ కాశ్యపికిం జనుదెంచి, యిందు ద
త్కాశ్యపిజాత, నేఁగోలువఁ ♦ గారహినుండిన నొక్కనాఁడు, ద
త్కాశ్యపిజన్ హరించెనొక ♦ దైత్యుఁడు, నన్నయు నేను లేనిచోన్

ఉ॥ ఉర్వరనందనన్వెదకు ♦ చుండ నొకానొకచోట మాకుఁ గం
ధర్వుఁడొకండుశాపమున ♦ దానవరూపముదాల్చి పిల్చి, తె
ల్పుర్వరకన్యజాడనల ♦ యుగ్రకరాత్మజుఁడంచు బల్కి స్వః
పూర్వరమేగవచ్చితిమి ♦ ప్రొద్దుకొమారుఁడ, మాకు దిక్కగన్

ఉ॥ లోకశరణ్యుఁడుం, ద్రిదశ ♦ లోకశరణ్యుఁడు, సద్యశుండు, ద
ల్లోకదృగన్వవాయనృప ♦ లోకములందఱిలోన మేటి, య
ల్లోకము లేలువాఁడు, శ్రిత ♦ లోకవిచారుఁడు, రాఘవుండు, సీ
తాకమలాయతాక్షికయి ♦ ధామనిధిప్రియసూతిఁ జేరెదాన్ 117

క॥ ఎవణ్ణనీయువీక్షణ, మావంతజగమ్ములందు ♦ నలమఁగ జగముల్
దావర్ధిల్లునొ యతఁడి, చ్చోవచ్చిర విజుని శరణు ♦ జొచ్చెను జుమ్మా

క॥ శ్రీరమణీమణిముఖసరసీరుహమధుపానమునను ♦ జెందకఁ దృష్టిన్
క్షీరమునిహృత్కములమధు; వారంగొనుకప్పుదేటి ♦ యర్కజుఁ జేరెన్

చ॥ అనవిని వాయునందనుఁడు ♦ హంసకులాభరణమ్ముఁ గాంచి సం
తననను లక్ష్మణా! రవిజ ♦ నాయకసూతికుబుద్ధి, నంగనా
జనములసంపదల్ గొనివె ♦ సందరుమంగ భవత్సమీపముం
గొనకొని చెరెనర్కజుఁడు ♦ కుంఠతప్రేమలఁ గాంచి రే రహిన్ 120

(హనుమంతుఁడు రామలక్ష్మణుల నర్కజునొద్దఁ జేర్చుట)

క॥ అని రామచంద్రునకు మ్రొక్కి, నిల విశ్రీరామచంద్ర ♦ కీశపతిని జే
ర్మినిఁ గనజను దెండీయన, విని లక్ష్మణుఁడనియె రామ ♦ విభునకు భక్తిన్

శా॥ అన్నా! విన్నపమాలకింపు, మితఁడ ♦ త్యాసక్తిఁ భాషింపుచో

నన్నుం దానవముందు, నెమ్మది బ్రస ♦ న్నత్వం బెకాన్పించు, నెం
దెన్న నోమ్మసముద్రోపదింత, యటులా ♦ టేగంగ నా, వీనితో
నన్న న్వల్లెయటంచు రాఘవుఁడు నె ♦ య్యం బారఁగాఁ బల్కినన్

క॥ ఆపయిఁ బావని భిక్షుక, రూపమును డిచ్చి కపిరాజ ♦ రూపము నెంతే
జూపట్టనెరసి వారిని, మూపులపైఁ దాల్చి రవిజు ♦ ముంగలఁ బెట్టెన్

ఉ॥ పెట్టి కరమ్ము బట్టియను ♦ ప్రేముడి, నో రవిపట్టి! యీజగా
జెట్టి యుబాంతి తేగ్లుగల ♦ జెట్టికి దొల్తుటి పట్టి, రాము, డి
ప్పట్టున డాయవచ్చెనిను ♦ భ్రాతసుమిత్రజుతోడ, నీపునుం
బెట్టుగఁ బూజసల్పు రఘు ♦ వీరున కీయనఘుండు గండుమై 124

చ॥ జనకునియానసజ్జనక ♦ జాతయుఁ దమ్ముఁడుఁ గూడ రాగ, ని
ష్వనమును జేరి రావణుఁడు ♦ వారిజలోచన సీతముచ్చిలిం
చినవన మెల్లనారయుచుఁ ♦ జేరిరి నిన్ శరణమ్ము, నీతఁడ
వ్వనజహితాన్వయాబ్ధిహిమ ♦ భానుడు జుమ్మదినేశనందనా!

క॥ రాముఁడు, నిర్జితభార్గవ, రాముఁడు, మండితగుణాభి ♦ రాముఁడు సీతా
రాముఁడు, దారుణపాపవి, రాముఁడు వైతేయమదవి ♦ రాముఁడు సుమిత్రా

వ. అనిన వినిరవిసుతుండు, హనుమత్సందేశంబున రామలక్ష్మణులవల
ని భయంబు, దిగనాడి, హనుమద్రచిత తాళపత్రచిత్రాసనంబున, వా
రినిర్వుర సభక్తి పూర్వకంబుగఁ గూర్చుండబెట్టి, పూజించి మ్రొ
క్కి ప్రక్కనిల్చి యిట్లనియె. 127

క॥ క్షీరులరని తతలోకా, ధారులరని విబుధగేయ ♦ ధర్మగుణముసా
దారులరని వైత్యమదవి, దారులరని పలికె హనుమ ♦ తగియుండెనటుల్

క॥ ఎక్కడిది దశరథరాముం, డెక్కడి రవిజుండు స్నేహ ♦ మెనయుఁ దనకుం దా
నిక్కడికి వచ్చెనట తమి, యెక్కడిదో! నాదు భాగ్య ♦ మేమనవచ్చున్

క॥ కాకుత్స్థతిలక! నాతో, నీకుం జెలిమియొనరింప ♦ నెఱిగలదేనిం
నాకయి బెట్టుమనీకయి, నాకయిని దెచాచినాడ ♦ నగనుతచరితా!

[రామసుగ్రీవులగ్నిసాక్షిగాఁ జెలిమి చేయుట]

క॥ శ్రీకరుఁడు రాముఁడాపలు, కాకర్ణించి తనకేలు ♦ ఖరకరసుతుకై

జోకనిడె బ్రశంసింపుచు, బ్రాకటముగ నర్కిమైత్రి ♦ బరిరంభించెన్

వ. అప్పట్టున నాంజనేయుండు శుష్కంబులం దెచ్చి వహ్ని రగిల్చిన, దశరథాదిత్యనందనులు, నిరువంకల నిల్చి, విధ్యుక్తక్రమంబున, నగ్నిహోత్రంబు పూజించి మ్రొక్కి, నేస్తం బగ్నిసాక్షిగా జలిపి, యొకరొకరి వాచినట్లు, గడవుగొన్నట్లు, మేనం బులకాంకురంబులు జాదుకొ నిండుమతింగాంచుచుండ, సుగ్రీవుండు, రాముంగాంచి, దేవా! నేస్తంబు నీయట్టి జగత్ప్రభువు నర్మిలింగలిసి సల్పితి, నింక మనయిరువుర సుఖదుఃఖంబులు నైక్యంబు జెందె, మనంబట్లకదా! కార్యంబులట్ల నెరవేర్ప వలయుం గదా! యని, యిట్టి యభావిఫలసూచకంబనినట్లు, లొక్కఫల పుష్పదళ సమాకీర్ణంబయిన శాఖిశాఖం బెరికి వయిచి రామునందు గూర్చుండబెట్టి తదాజ్ఞ, దానునమ్మహీజాని నొరసికూర్చున్న హనుమంతుండు నట్లొనర్చి లక్ష్మణుం గూర్చుండంబెట్టి తానుగూర్చున్నంత సూరపుత్రుండు, దశరథపుత్రున కిట్లనియె.

చ॥ నరవరనందనా! త్రిదశ ♦ నాయకనందనుఁడంగనం, గపీ
శ్వరవరరాజ్యలక్ష్మిని, న ♦ వారితబల్మిహరించినన్ను ద
త్పురవరమందు నిల్వకయ ♦ బొమ్మనివే వెడలంగనూక నీ
ధరవరమందు నిల్చితిఁగ ♦ దావగదాయగఁదాపరింపఁగన్ 133

తే॥ ప్రెగ్గడలు నేను నుసురులు ♦ బిగియబట్టి
వాలిదర్పంబు నెన్నంటు ♦ వచ్చియిందు
నుంటిమిభవత్కృపామృతం ♦ బొడలజల్కి
భక్తవత్సల! కావవే ♦ పగఱిందోలి 134

వ. అంత రాముఁడిట్లనియె. 135

మ॥ భయముం జెందకుమర్కనందనభవ ♦ ధ్వాభ్రాతగ్ ధరంగూల్చి వి
స్మయముం జెందఁగపీంద్రులెల్ల రుస్వరా ♦ జ్యంబుదనిన్నిల్పెదన్
జయముం జెందుదు వేటికీ వడలసి ♦ జాయామణింగూడెదీ
నయముం జెందుము నీవు మాచెదవుగా ♦ నాకైన దోఃపాండితిన్ 136

తే॥ ఇట్లు సేయని నాఁడుమ ♦ మ్మొలమిఁగన్న

తండ్రిపాదాబ్జములకేను ♦ దప్పువాఁడ
జుమ్మునే నేల లక్ష్మణుఁ ♦ డిమ్ములఁగొని
కేలిమైదునుమఁగలేఁడొ ♦ వాలిఁగీలి 137

వ. అయ్యెడ 138

ఆ॥ వనజకనకవహ్ని ♦ భాసురములగు సీతావనాటరాజ ♦ దైత్యరాజ
వామనేత్రములుజ ♦ వంబునన దెదధ, రాధరేంద్రపుత్రి ♦ రమ్యగాత్రి 139

వ. అనినవిని 140

సీ॥ మన్ననఁబల్కన ♦ మ్మార్తాండపుత్రుండు
రాముతో జగడభి ♦ రాముతోడ
మన్మంత్రిమణిహాను ♦ మంతుండెఱింగించె
ననఘుమీరటువచ్చి ♦ నట్టిజాడఁ
తమ్ముండు నీవువ ♦ నమ్మునఁదిరుగాడ
సీతతో సుగుణాస ♦ మేతతోడ
మాయాబలమ్మున ♦ మాసమైరావణుం
డవనిజఁగొంపోవ ♦ నామెజాడ
తెలియకెల్లెడరోయుఁచో ♦ దిటవుపేడ
వెలయనంతఁగబంధుండు ♦ దెలుపుజాడ
నాదుపుణ్యావశతమీరు ♦ నన్నుగూడ
నరుగుదెంచితిరడలకు ♦ డరయువాఁడ 141

క॥ ఉండినస్వర్గపురంబున, నుండిన బాతాళమున మహా ♦ ద్వీపస్థలిపై
నుండినఁదెత్తు వసిజ కాకుండినరవిపాదమాన ♦ యురుగుణధామా ॥

ఉ॥ వేల్పులు ప్రాతవేల్పులొక ♦ పెట్టున రావణుదిక్కు రాఁ తోల్
వేల్పుల తేఁడు సీతనల ♦ వేల్పులఁబోనపుటింటఁడాపనీ
కోల్పులులందు బెట్టసియ ♦ కుంఠితవహ్నినిడంగనీమహా
నల్పులమంత్రులంబను ప ♦ నాజెలి దేనముదగ్ధి సేదనా 143

[సుగ్రీవుఁడు రామునకు సీతజాడ నెఱింగించి]
తదాభరణాదు లొసంగుట

చ॥ పలుపురుమంత్రు లేను నొక • నాఁడిటనుండఁగ నాకసమ్మునం
బలువడిఁ బోవు రావణుని • స్వర్ణసుపుష్పకమందు నొక్కతొ
చెలువలమిన్న రామగుణ • సీమ నతావనఁ లక్ష్మణా వెతం
బిలువఁగఁ బల్కు చేలయని • బిట్టుగ నేడ్వఁగఁ గంటి మెంత యేన్ 144

ఉ॥ ఇప్పుడె జెంగి శ్రీదశర • థేశ్వరనందన! యామె సీతగా
నప్పుడె సీతమమ్ముఁ గని • యాభరణమ్ములఁ జీరచెంగునం
జప్పున ముడ్చి మాకడవె • సంబడవైచినఁ డాచినాడనీ
యొప్పులకుప్పవే మొకను • మోపికఁ గోడుతఁ దెత్తు నావుడున్ 145

తే॥ గుడ్లనీర్ గ్రుక్కి కొంచు రా • కొమరుఁడర్క
యేలకాలవిలంబన • మిందువదన
భూప లేవనఁ దెప్పించి • పూపజుండు
నివెకనుమటంచు ముందుంచ • నెసగు వెతను 146

ఉ॥ వానిని గాంచి రాఘవుఁడు • వారణయానఁ దలంచి యట్టిహా
మానినియం చదుఃఖమున • మాటికినాటపాటనూర్చెన
వ్వానిని జొమ్ము చెక్కుఁగవ • పైనిడి పుట్టల నాగుబాములెం
తేనిని టూర్పునూర్చుకర • ణిం దరిదమ్ముఁడు సక్కుకుందఁగన్ 147

వ. అంత నాహారన్నగలతెగల ముగ్ధతమ్మునకుం జూపిన రామ! నిత్యం
బు నా మహాదేవి పదపద్మమ్ముల కంజలిజల్ప నేగి కాంచువాఁడ నేను నె
ఱుంగనే హారన్నందియలు మొదలగున వానినని కొంతవడి దుఃఖించి
యున్న నూరార్పనంత రాముండు సుగ్రీవా రావణుం డెందుండెనో తెల్పు
మాయఘుమతి ఖండించి దేవిం దోడ్తెత్తునన రాము నెట్ట కేలకు ప్రొద్దు
పట్టియూరార్చి యిట్లనియె. 148

[సుగ్రీవుఁడు సీతఁ దెచ్చుట పొంకు ప్రతిజ్ఞఁ దీయుట]

ఉ॥ దేవ! మహానుభావ! భవ • దీయసతీతిలకాపహారిదా
చేవయు శక్తియుం గొలము • జెన్న గుపీడు నెఱుంగనైననా
లావరిఁ బుత్రమిత్రయుతు • లాఘవమార నశింపఁ జేయుచున్
నీవరవర్ణినీమణిని • నీదరిఁ జేర్చినినాఁడు పీఁడుసు

గ్రీవుఁడ! పద్మినీధవుని • కిం బ్రియపుత్రుఁడ నీకు మిత్రుఁడా 149

ఉ॥ నీవును దమ్ముఁగుఱ్ఱఁడు వ • నింజరియించె నుపట్టునన్ రమా
దేవికి నీడువచ్చెడు న • తీమణి ప్రముచ్చిలినట్టియాదశ
గ్రీవునిఁ గూల్పనీకనిన • రీతి నటింపని నాఁడు పీఁడుసు
గ్రీవుఁడ పద్మినీధవుని • కిం బ్రియపుత్రుఁడ! నీకు మిత్రుఁడా 150

ఉ॥ నావిమతుం దురంబునన • ణంచి సతింగొని రాజ్యమేలుచున్
నీవిమతున్ ధరాస్థలిన • నింబడ మొత్తి పడంతి జేగబల్
కీవిని నీకుఁ దోడుగను • డీకొనకుండిన నాఁడు పీఁడుసు
గ్రీవుఁడ పద్మినీధవుని • కిం బ్రియపుత్రుఁడ నీకు మిత్రుఁడా? 151

ఉ॥ చేవదొఱంగ నేలమది • చేడియకై దురపిల్ల నేలయీ
పావనిఁ బంపి నీదు ప్రియ • భామిని యుండినచోటెఱింగి ని
న్నావనితాశిరోమణిర • యంబునఁ గూర్పని నాఁడు పీఁడు సు
గ్రీవుఁడ పద్మినీధవుని • కిం బ్రియపుత్రుఁడ నీకు మిత్రుఁడా 152

ఉ॥ నేవనితం దొఱంగ నెవ • నింజరియింప నెపీఁడు వీడనే
లావరి పీవు నాపురన • లాతులు మాన్పెడు వారె చూడు నా
లావవనీసుతం గొనక • లంతిగ వచ్చిన నాఁడు పీఁడు సు
గ్రీవుఁడ పద్మినీధవునికిం • బ్రియపుత్రుఁడ నీకు మిత్రుఁడా 153

వ. ఇట్లు పలికిన నాలించి సూతునకు శౌనకాదు లిట్లనిరి 154

క॥ సూతా సుజ్ఞానకళా • పేతా రవిజుండు తనదు • పెంపెన్నడు నే
లా తారాపతిదాడికి నాతజిలావలిచనండె • యది యేమన్నన్ 155

వ. అనిన సూతుండిట్లనియె 156

చ॥ ఇటులడుగంగ గౌరికి • మహేశ్వరుఁడన్నటు లేను బల్కెదన్
జటివరులార విన్దగుని • జమ్ముగ వాలినిభానుజుండుము
న్నటు లెదురింపజాలక య • యాగగ లేదు స్వకీయుఁడంచు దా
గుటిలత బూనకుండె సతి • గోల్పడి పూనె విరోధమన్న పైన్ 157

ఉ॥ కూరిమి నేస్తి తద్విధిని • గొమ్మనురోయగ బంపుదంచు ద
న్పేరిమి దేర్ప రాఘవుఁడ • నెందప నాత్మజవిన్మనింక నే

నోరిమికల్మినిల్తుదఱిమొక్కఁడు • గాంచిరిపుఁ హరించినా
కూరిమిపెండ్లముంగలయఁ • గూర్పుము తేర్పుమునన్మదబ్ధిలోఁ

క॥ ఈకరణి రాఘవుండు, వి భాకరతనయుండుఁగూడ • భాషణముల, సీ
తాకరభోరుకొఱకును, సు మాకరభోరుకొఱకు రహిఁ • మాటాడిరొగిన్

వ॥ అంత నమ్మార్తాండ సంతానంబు మార్తాండకులాభరణంబున
కిట్లనియె. 160

సుజనమైత్రి ప్రధానము.

నిరోష్ఠ్య శ్రీదశరథరాజ • శేఖరనందనా!
సీసము. నిర్జరనేతకే • నిరసనగఁ
జాలనట్టిడనైతి; • స్థైర్యశాలిసీహీన
శక్తిశాలిని నన్ను • సంగనెనసి
రహినిగ్రహాధికా • రతనైనఁదండెద
నన్ను నారాజ్యశ్రీ • నెన్నునేల
నీయట్టిజ్యాతల • నేతనెచ్చెలియైన
నందలేనట్టిదే • దైనఁగలదె
తే॥ నెఱిజెయి నెడంద జేర్చిగే • నిద్రజెంది
తేని "యెద" గల్గదింకఁ యుం • తేనినర్క
సంతసిల్లి జగ్గహాంచారి • సంతసిల్లి
క్షితిఁగలిగినన్ని నాళ్ళు • సిరిదగంగ॥ 161

క॥ ప్రాణులకన్నిటికన్నం బ్రాణమ్ములె ప్రియవస్తు • వగదాధరలో
ప్రాణస్నేహితుఁడన్నను బ్రాణసమానుఁడుసుహృత్త్వ•నరుఁడెన్నంగన్

క॥ తనధనమువెచ్చపడినను దనపుణ్యంబువ్యయమైనఁ• దనువవునడగినం
దనసుఖముజరగకుండిన దననెచ్చెలికార్యమునన • తగువర్తింపన్॥

క॥ నిఱుపేదయొ నెఱదాతయొ
నెఱసరియో హీనమతియొ • నిజవంశయో యం
దఱదోషియొ నిర్దోషియొ

నెఱిగలచెలి పరమగతిగ • నెంచంగరామా! 164
సీ॥ గూఢంపువర్తన • కు నమోమయపుబేటి
మేలకీళ్ళెరిగించు • మేటిచేటి
షోలుపారంగాఁబ్రొద్దు • బుచ్చు విప్రవినోది
వైరివారణముగూల్చ • గజభేవి
గొప్పకార్యముసమ • కూర్పపరుసవేది
పాయనిలేమిముల్ • దీయసూది
సౌఖ్యదుఃఖములదూ • చగలట్టితక్కెడ
యాపదలణగింప • నౌషధపడ
తే॥ ఆత్మపోషణకుం బెట్ట • నట్టికోట
శంకలందీర్చి నడపింపఁ • జాలుబాట
యైజనావళికుపకారి • యైనసుజన
మైత్రిమించినదొకటేది • ధాత్రితలమున॥ 165
ఆ॥ అక్కపల్కులెల్ల • నాలించి శ్రీరాముఁ
డంజనీసుతుండు • ననుగుదమ్ముఁ
డైనలక్ష్మణుండు • నాలింపవానివే
భంగులొక్కమొగిని • బ్రస్తుతించె॥ 166

(సుగ్రీవుఁ డన్నకుఁ దనకుఁగల్గిన విరోధకారణము దశరథుల
కెఱిగించుట.)

తే॥ మఱియు రామునకర్క సం • భవుఁడువలికె
వీసువెడలంగఁగొట్టె నా • వెలదిబట్టెఁ
దరుమసాగెనువాలి, గో • త్రమునఁబడితి
నార్తనాథుని రామ న • న్నరయుమిట్టొ॥ 167
సీ॥ రాజువాలిగయువ • రాజును నేనుగా
నుంటిమికొన్నాళ్ళు • నంటినతమి
నంతటసన్నెన్నో • యనరానిమాటల
నొక్కమ్మశిగనాకి • యొక్కనాఁడు

ప్రాణానకెనయైన • ప్రాణేశ్వరినిగొని
చెఱసాలనావారి • నఱవఁద్రోచి
పదపడినాతల • ప్రాణమ్ము త్రోకకు
వచ్చులాగేడ్పింప • జొచ్చెనన్ను
తే॥ విడక నాపైనిజంపంగ • వేసఁగన్ను
చక్కనెన్నేయుపాయముల్ • సంతరించెఁ
బన్నె నెన్నేనియుక్తుల • జెన్నటిమదిఁ
జెప్పవశమటె యింపాపి • సేయుకీడు ॥ 168
ఆ॥ పంపబంపనాడు • పైకిసేనలవారి
జంపజంపనరిగె • జాలకాల
మందుచేత నీర • లరుదేరమేమెల్ల
నలుకవలసె భీరు • డళుకఁడొక్కొ ॥ 169
క॥ వనచరవరేణ్యుఁడగు నీ,
హనుమంతుండుమొదలైన • యాత్మసచివు లి
వ్వనమున జతగాదిరుగఁగ
మనుచుంటిని రామచంద్ర! • మలయిలుగాగన్ ॥ 170
క॥ నిలిచిన నిలుతురు వెలలిన,
వెలలుదురమ్మంత్రివరులు • వెంటనె జతగాఁ
బలుపాట్లుపడిరి నాకయి,
కలుసను నాప్రాణమిపుడు • గాచిరిసుమ్మీ ॥ 171
ఉ॥ హాళిని నెన్నికష్టముల • నందితినో తెలుపంగఁజాల వె
సాలిని టేను నీకిపుడు • సంగ్రహశక్తిని బల్కినాడ న
వ్వాలిని వానిసేన నిల • పైబడఁగూల్చినగాక నాదు కాం
తాళిసికూడి కూర్కెదనె • హాయినిరామ! యదేటిమాటలే॥ 172
క॥ బిట్టలమినకష్టమ్ముల, నిట్టలసటఁబలుకనలసె • నెంతయునీకే
పట్టునసుఖియోదుఃఖియొ, నెట్టనస్నేహితుఁడదిక్కు • స్నేహితునకటన్

కవిరాజ వినివిని శ్రీరఘు • వీరుఁడునర్కజు • వేసటమాటల • వేమరునా
విరా॥ తనికనుసూర్యసుతా! మునునీకుశ • తక్రతుసూతికి • తంబునసుం
డిననెఱుఁగగలెగ • డిండివిరోధము • డీకొనబల్కుపు • డే తెలియన్
మనమునశోకము • మానుముధీరుఁడు • మాటికిగుందుట • మంచిదొకో
కవిరా మొగిసిబలాబల • ముల్ మదినారసి • మోసలకార్యము • శోణిమిగా
జవిరా॥ దగినటుజూతము • తావకరీశక • ధర్ విసనాకు నె • దంగినుకెం
తగనోజెలంగెను • దామరసీకుఁ • నామణిచంచల • తంగనెనీ
పగతుడనాగ • వాడనినమ్మము • వాసరనాయక • భావములో
క॥ ఎన్నఁగవిలుమోపెట్టక, మున్నపచింపైంద్రివైర • మునకుఁగతంబుం
బన్నగరాణ్ణిభశరమా, సన్నంబైనరిపునడచి • శరధింజొరుఁజూ ॥
వ॥ అనిన నమ్మాటలకు మార్తాండనందనుండలరి యిట్లనియె. 177
సీ॥ బ్రహ్మకుమారుండు • బ్రథమవృక్షచరుండు
నగుబుక్షవిరజుసీ • కమరనాథు
నంశంబునసవాలి • యర్కాంశమునెనేను
గలిగి తండ్రికిముగ్ధు • గొలుపుచుండ
మజ్జనకుఁడుతపో • మార్గంబునములంగ
దలచిపెద్దకొమారు • దనగుగద్దె
పిలిపి పిన్నకొమారు • నెలమినన్యపరాజ
గానిల్పి చనెమాన్ను • గట్టుకడకు
గీ॥ నేనుభక్తినిగొలువగా • నియతినేలె
వృక్షచరరాజ్యమెంతేని • నినలవాలి
యపలమాదురదుష్టద • శవలనసల
మంగునిసూనుఁడు మాయావి • మదముకేగి ॥ 178
చ॥ ఒకయొలనాగకయ్యు పగ • నూని మహీయపురంబువాకటం
బ్రకటముగాగ నార్వవిని • వాలిఁతారి తదీయహృత్యుపై
నొకఁడురుకంగ నేనరిగి • తోయ్యనగూడ సురాభియాతి య
గ్లోకగిరికందరాన జొర • నోడకనన్నటనిల్పి వాలియున్ । 179

చ॥ వెరుచ నెనంత నేను కనిపెట్టి ♦ యొకబ్దముటుండవచ్చె స
త్పెనుగుహావాత నెత్తురు స ♦ ఫేనముగా నటదానవార్భటుల్
వినఁబడెవాలిపల్కాకఁ ♦ డు విన్బడకుండె నెటాలకించినం
బనవుచు నేను నవ్వెనుక ♦ వాలినశించెనటంచు నెంచుచున్ ॥ 180

మ॥ పురముం జేరి తిలోదకాలొసగి నే ♦ భూరివ్యథన్మగ్గ ద
ద్వరమంత్రుల్ కపిరాజ్యమందుననుని ♦ ల్పన్వచ్చెమాయన్న స
త్వరతం దద్రిపుబుత్రమిత్రయుతు జి ♦ వ్వంగూల్చి రాయన్న! ని
ర్జరవైరిం మనుమాడివచ్చితె యిదే ♦ రాజ్యంబునేల్కొమ్మనన్॥

క॥ "ఒడ్డువిరిగి యొక్కమ్మడి, బడ్డపగిది" నాదుపైన ♦ బడితిట్టినను
జడ్డనవెళ్ళదరమె నే, "గడ్డముబట్టిబతిమాలఁ ♦ గా" వినడయ్యెన్॥

క॥ కొట్టెను తిట్టెను బురికడ, నెట్టెనునావారినిజెఱ ♦ నెట్టెనుదిప్పల్
బెట్టెను నాభార్యను జే, పట్టెను నిర్దయతనింద్రు ♦ పట్టిక్షితీశా! ॥

క॥ నన్నింతకష్టపెట్టిన, జన్నుఁబ్రుగాపరి! యెమర్ప ♦ జాలకగాదే
నన్నకదాయని దురమున. కున్నడువకయుంటినంచు ♦ గోడెత్తంగన్

క॥ వినిరాఘవుండు సవినం, దనునకుబల్కెర్కనంద ♦ నా! నీవెతలె
ల్లను నావెతలేటికడల, నినుఁగాచెదనన్ననర్క ♦ నెఱిఁజేనికనున్ ॥

క॥ శ్రీరామచంద్ర! వజ్రిసు, మారాగ్రణి బలపరాక్ర ♦ మమ్ములువిని మీ
రారూఢిసేయదగినటు, నేరుపుమైసేయవచ్చు ♦ నియతిననియనున్ ॥

క॥ కొండలగై కొనియచ్చన, గండ్లుంగానాతఁడాను ♦ ఘనబలుడసితన్
గొండాడనెల్లవారలొ, కంసుభయుంబన్ననవ్వు ♦ గదభీలేమిన్ ॥

వ॥ మఱియును 188

ఉ॥ సూరుపుసంద్రమందుఁ గోల ♦ దూలగస్నానమొనర్చి వార్ధి యా
పై రహిదక్షిణాబ్ధికి జ ♦ వంబున నేగి కడంకగ్రుంకి త
ద్వారిధి దాటి పాశ్చిదిగ ♦ పాంపతిముస్గి యుదీచివార్ధికిం
గోరిక నేగి గ్రుంకులిడి ♦ గొబ్బునవచ్చును మన్కికూర్పకున్ ॥ 189

క॥ దినదినమిటుసూర్యోదయ, మునకుంబూర్వంబువోయి ♦ మొగిగష్టము
నా। కనఘా వచ్చును గైదండవఁఱకుఁబలిమెమకపడవ ♦ నక్షితిజమున్ ॥

న॥ వెండియు, 191

సీ॥ తొలివేల్పుసాన్నార ♦ తొలుచూలునకుమున్న
తద్భ్రాతసైరిభ ♦ తనువుదాల్చి
దొడ్డకేకనువేసి ♦ దురమునకుంజీర
మాయన్న రేనాకఁ ♦ దాయఁదాకి
కొండలదరువుల ♦ గొంతసేపటువ్రారి
దానిశృంగమ్ముల ♦ బూనికేల
నేలగొట్టియడంచి ♦ నిగిడియోజనదూల
మువిసరివేయగా ♦ మునిమతంగు
గీ॥ నాశ్రమోర్విజములు ♦ నడగంగబడిదాన
నెల్లజాలుకొల్పె ♦ నల్లవాక
దానిగాంచిమౌని ♦ తత్కారణంబెంచి
వాలియిందుఁరాగ ♦ గూలుననియె 192

క॥ ఏతత్కారణమునఁగపి, నేతయిటకురాడుగాన ♦ నేనిల్చితినో
సీతాపతి! యీతావున, నాతారేశునకునోడి ♦ హాళిగదురగాన్ ॥

క॥ దానవుకళేబరంబిదె, ప్రమానోకొండో యనంగఁ ♦ గ్రాలుంగను మా
పైన సతతాడులంగను, వానినిగ్గైవంచిపంప్లు ♦ వాలిభుజించున్ ॥

ఆ॥ పూసగ్రుచ్చినట్టు ♦ వాసవనందనుబలపరాక్రమములఁ ♦ బల్కనాడ
నీకువానినెట్లు ♦ నిర్జింపగూడునో బల్కనాకు రామ! ♦ బ్రధనభీమ॥

క॥ నావుడులచ్చననగి సుగ్రీవుఁడ! యితడేమిసేయఁ ♦ గీశవరేణ్యా
లావుమెయిదున్మఁగలఁడని, నీవు మదిన్నమ్ముదన్న ♦ నెఱినాతఁడనున్

మ॥ ఒకహస్తమ్మున దాళసప్తకము నే ♦ ర్పొప్పారగావంచి, కొం
డొకహస్తమ్మున పండ్లుమల్చితినునో ♦ హాహానాగగవ్వార ల
ట్లొకబాణమ్మున సప్తతాళముల నే ♦ ర్పొప్పారదున్మాడి గొం
కకఁ బాదమ్మునదైత్యదుందుభి మహా ♦ కాయమ్మునెుక్కాకునన్

క॥ ఇరునూరువిండ్లదూరము, నిరుపమగతిమీటె నేని ♦ నేనమ్మదునం
చురుగుణుఁడునర్కవలుకుచు, గరుణాసిధిరాముగాంచికపులొంగియనున్

క॥ వాలివినిర్జితదానవపాలి, విధూతరిపుసైన్య • పాళివితతదో
శ్శాలి వికాసితవిక్రమ, శ్శాలివిభుతకోడియుంటి • శైలంబాదున్ ॥

క॥ అని కన్నీరున్నించిన, గని రాముఁడు ప్రొద్దుకూనఁ • గరుణదొలుక వే
డ్కనిలవుమర్కజ! నీరిపు, దునిమిత్వదీప్సితముదీరు • తున్నే ననియెన్

[రాముఁడు దుందుభికళేబరముఁ బొటవ్రేలఁజిమ్మి
తాళసప్తకం బొకమ్మునంగూల్చుట.]

మ॥ ఇటులూరార్చిదివాకరాత్మజునిరా • జేంద్రుండుతత్కాయముం
బొటవ్రేలన్వడియోజనంపుదశకం • బుంబొఱగామీఁటెద
త్పటుసత్త్వల్ కపికుంజరుల్ వొగడఁగాఁ • దాఁదూలికంబోలెను
త్కటసత్త్వుండగునర్కదానిగనిజో • కన్ రామున్తోనిట్లనున్ 201

ఉ॥ రామతదీయకాయమును • రప్రభుసూనుఁడుజిమ్మెనాఁడు ప్రో
ద్దామతరంపుమాంసమునఁ • ద్వక్కనరక్తమునంబ్రపూరితం
బైమఱియుండెవాలియు • దదాహవమందునడస్సియుండెని
ష్టామఱినట్టిశుష్కముగ • దాయిదికావుననమ్మనిన్నికన్ 202

క॥ అప్పాడుమాంసోపేతం, బిప్పాడుమాంసరహితంబు • నీరిరువురలో
జెప్పఁడులావరియెవ్వరొ, ఇప్పుడునే నెరుగ నేర • కిట్లంటినృపా 203

క॥ ఈకార్ముకమునచిల్కడి, యాకర్ణాంతముగదిగిచి • యగములొకే
నీకంబుడమింగూల్చిన, చోఁగాశికీశిప్యయీవె • పోయెక్కువికన్

ఉ॥ అనవినితాటకాంతకుడ • హస్కరసూనుఁడునమ్మనట్లుగన్
ఘనతరకార్ముకంబొకఁడు • గైకొనికాంచనపుంఖమార్గణం
బునుఁదొడిబిట్టులాగినగ • ముల్ గురిజూపివడిన్వెడెంగుణ
స్వనమున నెల్లదిక్తటులు • బ్రస్ఫుటరీతినిమారుమ్రోగఁగన్ 20

శా॥ ఆతండమ్మువిడంగనిట్లడియుఁదా • శ్ఛైరొండునంతంతభూ
పాతంబై చనజేసియంతటవడిం • బాతాళగంగందగం
జేతంబుబ్బగస్నానముంజలిపియా • శ్రీరామునమ్ముల్ పొదిం
నీతంబారఁగఁజేరెఁజూపఱులునెం • తే వేడ్కఁగొండాడఁగన్ 20

క॥ ఈగతినగముల్ గురినిడి, వేగమనేయఁగఁదాళ • వృక్షముఁలేదుం

దూఁగిపడగాంచిరవిజుఁడు, భోగిశయానుండొయంచుఁ బుద్ధిందలఁచెన్

వ. ఇట్లతండు 208

ఉత్సాహ పాణియుగముమోడ్చిచక్ర • పాణిసముఁడవయ్యయం
చాణిముత్తెపున్సరులుగల • ట్టిరుపేటురమిలం
బోణిమిగనుసోకమ్రొక్కి • భూమిజామనోహరా!
వాణిమెఱయగెల్తుపీవె • వాలిగీలిలెక్కయే 209

క॥ అనిపలువితములరఘురా, మునిదోర్విక్రమమువొగడి • భూమీశననుం
గనికరమునగనిగావవె, వినిహతుగావించివాలి • వేగమయంచున్ 210

క॥ భూతేశసదృశబలునిను, సీతేశాపడసినాడ • స్నేహితుగానా
భూతేశుఁజెత్తియిటరా, నీతేలెదనన్న వాలి • నేలాతలపన్ 211

క॥ అనిప్రస్తుతించిరాఘవు, డనివాలివధించగల్గు • ననినెమ్మదిలో
ననమ్మినిల్చెననిప, ల్కినవ్వాలికతనుదెలుప • గెరలించుటయున్

ఆశ్వాసాంతము గోమూత్రికాబంధము

క॥ తారధరాధరధీరా! శారదనారదవిభాళి • సమవిమలయశా
ధీరవరాదర!పేరా! సారఘనాంబుదశుభాఙ్గ • సమవిపులదశా 213

చతుర్విధకంద గర్భితమణిగణ నికరము

ధగధరపదరత • దయగనువరధీ వరకవిజననుత • వరగుణశరధీ
స్వరుధరవిభవసు • జనహితధరధీతరళనయనస్మర • ధనదవితరణా 214

మాలిని శరకవిజనరక్షా • వైరిసంఘోహశిక్షా పరమకృతిపరీక్షా • భక్తసంచారదీక్షా
హరకములదళాక్షా • ర్చాచ్ఛ మాల్యధ్వజాక్షా • ధరణిదివిజపక్షా • దైవపాదాబ్జకాంక్షా

ఇతి శ్రీమదచ్చాంద్ర శిరోరత్న నిర్గద్య నృగచరిత్రముకృతిరచనాచాతురీధురంధర సద్య
శోబంధుర కౌండిన్యగోత్ర కలితాపస్తంబసూత్ర చతుర్విధకవితా మతల్లికాబ్జరాజాస్వ
యపయఃపారావారరాకా హిరణ్యవిత్ర నృసింహామాత్యపౌత్ర వంగాంబాశేషా
చలామాత్యపుత్ర సుధీజనవిధేయ హనుమంత రాయనామధేయ ప్రణీతం
బైన శ్రీమత్సుగ్రీవపట్టాభిషేకంబను మహాకావ్యంబునందు
చతుర్థాశ్వాసము.

• శ్రీసుగ్రీవపట్టాభిషేకము •

పంచమాశ్వాసము

క॥ శ్రీముత్యాం బామణిముఖ, తామరసాసితమదాళి • తలజరాజాం
బామణిగర్భజసద్గుణ, ధాముపకీరయసనామ • తపనసుధామా

క॥ అటమీఁది తెలుఁగువిను, దుత్కటకరుణాంజంద్రధరుఁడు • గాళికిక్షితిభృ
త్కటకమునను డువ్రవమున్న, నటసూతుఁడువలికెమునుల • కవలికతవినఁ

[సుగ్రీవుఁడన్నం గెడిపితన్ను గావరఘురాము వేఁడుకొనుట]

ఉ॥ అంజలిఁజల్పిరామునకు • నర్కజుఁడప్పుడు రామచంద్రనా
నెంజలివాపి నాకునయి • నిర్జరనాయకసూతిఁద్వచ్ఛరా
గ్నిం జవికుర్విగూల్చికృప • నింపఁగ దేయని వేడినన్మదిఁ
రంజిలి రాముడిట్లనుగ • రమ్ములగ్రుచ్చికవుంగిలించితాఁ 3

క॥ ఖేదముడుగుకిష్కింధకుఁ, బోదముపదబిల్వమింద్ర • పుత్రునిఁద్వరగా
వాదమునకుజలుపుముహరి, నాదముఁదద్వారసీమ • నభమఁగలంగఁ

[రామసుగ్రీవాదులుకిష్కింధపయినెత్తి వెడలుట]

సీ॥ మిత్రాత్మజుండును • మిత్రాత్మజుండును
మున్మున్నుగామార్గమ్ము • మొగినిజూప
నలనీలపవమాన • నందనతారులు
బ్రక్కలభటకోటి పగిదిదోప
స్వర్ణభూషితశాఖా • సనము
లర్కాభబాణమ్ములుర్విశచి • హ్నములుజూప
బత్రపుష్పఫలప్ర • భాసమానోర్విజ
నగనదుల్ కనుపండు • వుగనుదోప
దేవతాస్త్రీజనోపేత • దేవఘూతముల
కుసుమమంజరీకుంజ • పుంజవాత
చళితపుష్పదళాంతర • స్తానచకిత
భృంగఘూతకుసుమగంధ • బృందవిభుత 5

క॥ దరచక్రమత్స్యరేఖల, సరసోర్మికకంకణములఁ • జానగుపద్మా

కరములఁ బోలినపద్మా, కరములనుత్తుంగశృంగ • కలితాగములన్

చ॥ మదజలధారలన్మఘుప • మండలితృప్తివహించి వాదముల్
పదపడి సేయఁగర్ణములఁ • బాఱఁగఁదోలుచుఁ బాదఘట్టనన్
బెదరిమృగాళివాఱఖగ • బృందము మింటనుద్రేఁగ్రవాఱఁగా
మదగజబృందముల్ సరసి • మండలితీరములం జరింపఁగన్ 7

ఉ॥ తొండములంజలంబులన • థోగతిబీల్చిసమీపనాగముల్
గండములందుగుంభములఁ • గ్రక్కనజిమ్మచుదన్మృణాళపుం
గాండములం బెకల్చితమ • కైమెడలంగయిసేయుచున్ భుజా
దండములం స్వవంశజుల • దాకుచు వారివిహారమర్మిలిన్ 8

క॥ హాత్తిపదుపుజరుపఁగమద,
మొత్తిపదుపులగుచుఁగూడి • యేదులుగుమ్మల్
మొత్తిపడద్రొబ్బరాల్చిన
ముత్తైపురాసులనుఱేఁడు • బోరిగనుచవలన్ 9

[రామునకుసుగ్రీవుఁడు గదళీవన ప్రభావంబు దెల్పుట.]

క॥ కదళీతరుషండంబుల
బోదలెసువన మొకడుగాంచి • భూమిపుడక్కన్
ముదమునగసిపల్కెన్నె
మ్మదికవ్వసిముదముఁగొల్ప • మటిపటిఁ వేడ్కన్ 10

సుగంధ సూర్యరశ్మిజొచ్చనీక • శోకనిర్లగమ్మనో
సూర్యపుత్రకాకడంక • జుక్కలంటుగొమ్మలన్
దైర్యమారనేరు వొచ్చి • నన్మదమ్మనిచ్చనీ
యార్యవాసయోగ్యమైన • యంటితోటమేదిదో 11

తరల అనగనర్కజుడిట్లువల్కఁబ్ర • యాణమర్మిలిజల్పుచుం
జనకజావరమున్ను • నన్మనిసప్తకంబనిలాశనం
బునజలాంతరమందునిల్చిప్ర • మోదమూరమహావ్రతం
బునొగిసల్పిదివంబుజేరి • భూరితేజములందగన్ 12

చ॥ సురవరులేనినిర్జరని • ఘూదనులేనిబ్రభీతినివ్వనిన్

జోరరరుదారనేఖగము ♦ నున్మృగముంజోరదేగనేరమిం
మఱియుసుగీతవాద్యరవ ♦ మర్దళరావమువిన్గనౌబోరిం
బోరివలిగాలిపీచునిట ♦ బొల్చునువహ్నులుమూఁడునెప్పుడున్ 13

క॥ గగనమునసలమితధూ
మగణముజలముగ్గణంబు ♦ మాద్రిగనెపుడున్
జగదీడ్యమగుచుమెఱయున్
భగణంబులనంటికప్పి ♦ భాభీప్రదమై 14

చ॥ అనఘచరిత్రసీవనుజు ♦ డమ్మునిరాజులకిప్డుమ్రొక్కుఁడ
ట్లొనరుఁపగానరోగతను ♦ నుంనురటన్ననుసానుజుండునై
జనకసుతాధిపుండురహిం ♦ జాగిలిమ్రొక్కి-హుటాహుటింవెసన్
వనచరరాజపట్టణవనమ్ములఁ ♦ జొచ్చిరియందఱాదటన్ 15

(సుగ్రీవుఁడన్నంజివ్వకుంబిల్చుట)

ఉ॥ అప్పుడుమంజుకుంజనిచ ♦ యావృతమైనవనాంతరంబునం
జప్పుడుగాకయుండక్షితి ♦ జానియుదమ్ముఁడునుండసర్గజుం
డప్పువిధారిసూత్రిబళి ♦ యాంబుదరావముసీడవుచ్చుబల్
గొప్పరవంబునంబిలిచెఁ ♦ గోటనుముంగలనిల్చిచివ్వకున్ 16

చ॥ అదివినివజ్రిపుత్రుఁడుద ♦ యాద్రినిఁదోచుదినేశుభాతినె
మ్మదిగినుకంనురంబునను ♦ మదుచురాదుములంపుఁగయ్యమొం
చఁదగినపాలిమ్వరను ♦ సానవధంబునసౌమ్యభాముల
ట్లదరఁగఁజేయుదిక్తటులు ♦ నాత్మమహాహవసింహనాదముల్ 17

క॥ కరికరగిరగిరహరిహర, బోరిబోరిదాకినటుదాకి ♦ పోరిరివారల్
మఱిమఱిరవరులిరుపురు, సరిసరియనిపొగడముష్టి♦సంఘాతములన్

వ॥ ఇట్లుపోరుచున్నంత 19

ఉ॥ లానరిరాఘవుండుకర ♦ లాఘవమారఁగఁగార్ముకమ్ముఁగై
జేసదలిర్పఁరాల్చిరహిం ♦ జేయుసజ్యమువారలశ్వేసీ
దేవతలట్లురూపమున ♦ దేజునదుల్యతఁగ్రాలఁవీఁడుసు
గ్రీవుఁడువీఁడువాలియని ♦ కీసయునెంచఁగలేకభేదమున్ 20

(సుగ్రీవుఁడాహవంబునకోడిమరలఋశ్యమూకముంజేరుట)

ఉ॥ అంతటబాణమున్విడువ ♦ డయ్యెమహారమణుండునర్కజుం
డింతటిలోసురేంద్రసుతు ♦ నేటులకోర్చిప్రాభిరాముడ
ల్లంతటనుండఁగన్గొనక ♦ నార్తినిబాహాహాలిదోలఁగా
నెంతటివానిజేరిన”నఁ ♦ దృష్టవిహీనకబ్బనేసిరుల్ 21

ఉ॥ ఈగతిఋశ్యమూకమున ♦ కేగినవెన్కడివాసవాత్మజుం
డాగతినేరకందుజోర ♦ నీర్వ్యతవానికిఁబల్కినిట్లుని
స్సీగతిలేకభీతినిట ♦ జేరితివేయనివానరాధమా
మాగతిబోరెదేమడగి ♦ మంటివిహామ్మనిపోయెనింటికిన్ 22

సీ॥ రామలక్ష్మణులప్డు ♦ రహిఁగొంజరిఁజు
దొట్టికోతులరానిజో ♦ గులనుమించి
ఋశ్యమూకాద్రికి ♦ నేతెంచిరవిపట్టి
మోరిలనిల్వనతండు ♦ మోమువాంచి
ప్రీడతోశ్రీరఘు ♦ వీరునితోఁబల్కె
నగచరపతిదాక ♦ నన్నుబంచి
వైరిచేఁజంపింప ♦ వచ్చినలాభంబొ
కింతలేదీరికి ♦ నిటుపచించి
నదియొకండునొనర్చిన ♦ యదియొకండు
నైననావంటివాఁడె ♦ ద్దియైనయొండు
సేయనెర్చునె,“కంచెయో ♦ చేనుమేయ
కాపికేమియొనర్చు,,నో ♦ కౌసలేయ 23

[సుగ్రీవుఁడన్నందునుమికి రాముందూరుట]

ఉ॥ ఎత్తికుదించివంచిపడ ♦ నేసితిగోడనుమంటిసుద్దలా
గిత్తఱిరామనిన్ననగ ♦ నేటికినాదురదృష్టమేర్చఁగా
నత్తఱివాలిగెల్వగల ♦ మాయనితేలగబల్కనయ్యయో
ఇత్తఱివాలినేబిలుతు ♦ నేబలహీనుఁడుగెల్వుగోరునే 24

తే॥ మూలిగెడినక్కపైతాడి ♦ బొండ్లమువడి

నట్లువాలికినోడిసే ♦ నద్రిచిల్వ
లేనిపోని బెడదనిడి ♦ తేనికేమ
టందునో రామ! సరసగు ♦ ణాభిరామ!

(రాముఁడు వాలింజంపమికిఁగారణము నడుగుట)

క॥ వేడినిటూరుపునూర్చుచి, కాడినిలువఁగాంచి రాముఁడనునన్నా నే
నోడినిలువ లేదాగ్రహ. మూడిచివినుకారణమిషు ♦ వాఁగివిడువమికిన్

క॥ ప్రాయమ్మునరూపమ్మునఁ, గాయమ్మున వేషమునన ♦ కంఠరవమునన్
నాయమ్ముగ నొకడీరట, నాయమ్ముగడంకగనక ♦ నాయమ యేయన్

క॥ సరిసరియంగకములమీ రిరుపురుగ్రాలంగనందు ♦ నింద్రతనయునే
నెఱుగంగఁజాలకీగతి, మెఱుగుంజిల్కువిడకుంటి ♦ మీయన్న పయిన్

ఉ॥ మాటలతోడఁబోదుగద ♦ మత్కరముక్తశరమ్ము నేరి నేన్
దాటులు సేయకందనుప ♦ దూపును నేవిడువంగ నిర్వురం
దూటులు సేయునోఘనుని ♦ నుంబడ మొత్తునెయంచుగొంకులోఁ
గాటిలవేయకుంటి రిపు ♦ పై శర మోర్చుము మిత్రరత్నమా! 29

ఆ॥ ప్రొద్దుపట్టినేస్తు ♦ రూపుమాపినపాప, పుంజమార్ప లేదు ♦ పొందుపాయ
మనిర్ప్రాజ్ఞలిట్టు ♦ లాలోచనము సేయ, కేజలుపఁగనవ్వ ♦ రేజనమ్ము

క॥ ఏనును సీతయుఁదమ్ముఁడు, మానుగనికేలుఁదమ్మి ♦ మాటుననిలువం
గానెంచివచ్చినారము, కానెమ్మదినెంచుమీవు ♦ ఖరకరతనయా! 31

క॥ నమ్ముము నావచనమ్మురఁ, యమ్మనుజనిమరలబిల్వ ♦ మగ్రజునికిన్
నెమ్మనిగురుతుగనిడుకం, ఠమ్మనగుసుమంపుటెత్తి ♦ ణంతునువానిన్

క॥ అనిసౌమిత్రినిగని ల, చ్చనయు దెగజపుష్పలతిక ♦ చక్కఁగబూచెం
గొని తెచ్చిదానిసుగ్రీ, వునికంఠమలంకరింపు ♦ పో గుర్తుగనాన్ 33

